PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 113 | విజయవాడ, సోమవారం 24 నవంబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 24 November 2025 | Rs

తెలుగువారి వెలుగు జాడ

- మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసాలు

నేటి 'అక్షరం' పేజీలో

నేటి నుంచి ఇంటర్ విద్యార్థులకు 'సంకల్పం'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఇంటర్మీడియట్ విద్య 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించనుంది. 50 రోజులపాటు ఈ కార్యక్రమం చేపట్టాలని ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ పి రంజిత్ బాషా ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు. నవంబరు 24 (సోమవారం) నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం అమలు చేయాలని తెలిపారు. కళాశాలలను 5 గంటల వరకు నిర్వహించాలని వెల్లడించారు. బ్రాంచ్‌ల ఆధారంగా నిర్వహించాల్సిన టైమ్ టేబుల్‌ను కూడా విడుదల చేశారు. ఉదయం 9:10 నుంచి మధ్యాహ్నం 12:40 గంటల వరకు సిలబస్ పూర్తి చేయాలని, మధ్యాహ్నం 1:20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిలబస్ రివిజన్, ట్యూటోరియల్ వర్క్, స్లిప్ టెస్టులు మాత్రమే నిర్వహించాలని పేర్కొన్నారు. డిసెంబరు 15 నుంచి 20వ తేదీ వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు ఉంటాయని వెల్లడించారు. స్టడీ అవర్స్ జరుగుతున్న సమయంలో జిల్లా అధికారులు వారానికి మూడు కళాశాలలను, ప్రాంతీయ అధికారులు రెండు కళాశాలలను సందర్శించాలన్నారు.

కేంద్ర పాలిత ప్రాంతంగా చండీగఢ్!

చండీగఢ్‌లోని ప్రఖ్యాత 'ఓపెన్ హ్యాండ్' స్మారకం

బిల్లుపై ప్రతిపక్షాల ఆగ్రహం

తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్ర హోం శాఖ

న్యూఢిల్లీ : పంజాబ్, హర్యానా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చే రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిననాటి నుంచి సమాఖ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చిన బిజెపి ప్రభుత్వం వివిధ రూపాల్లో రాష్ట్రాల హక్కులను, అధికారాలను గుంజేసుకొని తన గుప్పిట్లో పెట్టుకుంటోంది. అదే క్రమంలో జమ్ముకాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా ముక్కలు చేసి..రాష్ట్ర హోదా హామీ నెరవేర్చకుండా మీనమేషాలంటూ దాటవేస్తోంది. అదే తరహా కుటిల వ్యూహాన్ని ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న పంజాబ్‌లోనూ అమల్జేసేందుకు మోడీ సర్కార్ పూనుకుంటోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సర్వత్రా ఆగ్రహావేశాలు పెల్లుబికిన నేపథ్యంలో.. ఆ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోలేదని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం లేదని ఆదివారం కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది. కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. త్వరలో జరగనున్న శీతాకాల సమావేశాల్లోనే ఈ అంశంపై బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు శనివారం ప్రకటించింది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమణ్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి. ఈ అధికారణం పరిధిలోకి చండీగఢ్‌ను తీసుకువచ్చే బిల్లు ఆమోదం పొందితే రాష్ట్రపతికి చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం ఉంటుంది. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని పంజాబ్ ముఖ్యమంత్రి, ఆప్ నాయకులు భగవంత్ మాన్ విమర్శించారు. చండీగఢ్ గతంలోనూ, ప్రస్తుతం, భవిష్యత్తులోనూ పంజాబ్‌తో విడదీయరాని భాగమేనని పేర్కొన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని విమర్శించారు. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని, దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ పేర్కొన్నారు. అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు. మొదట ప్రకటించడం, ఆ తరువాత ఆలోచిస్తున్నామనడం కేంద్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్‌ఛార్జి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించి ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశం కేంద్రానికి లేదని కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన కేంద్రప్రభుత్వ చట్టం రూపొందించే ప్రక్రియను సరళీకరించాలన్న ప్రతిపాదన ఇంకా పరిశీలనలో ఉందని పేర్కొంది. 1966లో పంజాబ్ నుంచి హర్యానా విడిపోయిన తర్వాత చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించారు. పంజాబ్, హర్యానాకు అప్పటి నుంచి చండీగఢ్ ఉమ్మడి రాజధానిగా కొనసాగుతోంది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా పాలన నిర్వహిస్తున్నారు. చండీగఢ్ పంజాబ్‌దేనని పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. హర్యానాకు ప్రత్యేక రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి.

నేడు సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : జస్టిస్ సూర్యకాంత్ సోమవారం భారతదేశ 53వ ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ ఆదివారం సాయంత్రం పదవీవిరమణ చేయనున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 30న తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించిన సంగతి తెలిసిందే. సుమారు 15 నెలల పాటు ఆయన పదవిలో ఉండనున్నారు. 2027 ఫిబ్రవరి 9న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేస్తారు. హర్యానాలోని హిసార్ జిల్లాలో 1962, ఫిబ్రవరి 10న మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 2011లో కురుక్షేత్ర యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్రం మాస్టర్స్ డిగ్రీలో ప్రథమ స్థానంలో నిలిచారు. పంజాబ్, హర్యానా హైకోర్టులో అనేక ముఖ్యమైన తీర్పులను రాసిన జస్టిస్ సూర్యకాంత్, 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పనిచేసిన ఆయన పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులకు సంబంధించి రాష్ట్రపతి, గవర్నర్లకు ఉన్న అధికారాలు, బీహార్‌లో ఎస్ఐఆర్ చేపట్టి 65 లక్షల ఓట్ల తొలగింపు తదితర అంశాలపై తీర్పులిచ్చిన బెంచ్‌లలో ఆయన భాగస్వామిగా ఉన్నారు.

నాసిన్‌లో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

సంపద సృష్టి..పంపిణీ

- రెండూ ముఖ్యమేనన్న ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్
- మంత్రి లోకేష్‌తో కలిసి నాసన్ సందర్శన

ప్రజశక్తి-గోరంట్ల టౌన్

దేశ పురోభివృద్ధిలో సంపద సృష్టి, సంపద పంపిణీ రెండూ సమానంగా ముందుకు వెళ్లాలని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న నేషనల్ కస్టమ్స్ అకాడమీ (నాసిన్)ని ఆదివారం ఆయన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి సందర్శించారు. అక్కడ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలనుద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో పౌర సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పన్ను ఎగవేతదారులను అరికట్టి, చట్టాలను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సంపద సృష్టి, జాతీయ పురోగతికి బలమైన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పన్ను ఎగవేతదారులను అరికట్టి, అలాంటి వారిని చట్టప్రకారం శిక్షించాలని దిశానిర్దేశం చేశారు. ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి సమయంలో అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. మెరుగైన పారదర్శకత, పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవాలన్నారు. 2024లో పాలసముద్రంలో నిర్మించిన నాసిన్ ప్రాంగణం భారతదేశ కస్టమ్స్, జిఎస్‌టి, పరిపాలన, సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా అవతరించిందని పేర్కొన్నారు. 2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సేవలు ఎంతో గర్వించదగినవన్నారు. పౌర సేవల నియామకంలో 'యోగ్యత, సమగ్రత, న్యాయానికి సంరక్షకుడు'గా ఉండాలని, సమ్మిళిత అభివృద్ధి అవసరాన్ని గుర్తించుకోవాలని సూచించారు. దేశాభివృద్ధి ప్రయాణం సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉంటుందన్నారు. సంస్థలు, దేశాలు సమిష్టి కృషి ద్వారానే నిర్మితం అవుతాయన్న విషయాన్ని గుర్తించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

ఇందులో భాగంగా వ్యక్తిగత శ్రేష్టత కంటే జట్టు శ్రేష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రొబేషనర్లకు సూచించారు. దేశంలో దాదాపు 12 లక్షల మంది యుపిఎస్‌సి అభ్యర్థుల్లో ఏటా వెయ్యి మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారంటే, వారంతా ఎంత తెలివైనవారన్న విషయం తెలుస్తోందన్నారు. సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి అరుదైన అవకాశాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. గొప్ప శక్తితో గొప్ప బాధ్యత వస్తుందన్న విషయాన్ని మదిలో ఉంచుకుని అవకాశాన్ని దేశ సేవలో ఉపయోగించుకోవాలని ప్రొబేషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఐసిసి అంధ మహిళల తొలి టి20 కప్‌తో సంబరాలు చేసుకుంటున్న భారత జట్టు

అమ్మాయిల జైత్రయాత్ర

- అంధ మహిళల క్రికెట్‌లో విశ్వ విజేతగా టీం ఇండియా
- ఐసిసి తొలి టి20 కప్ కైవసం

8

'గూగుల్' కోసం బెదిరింపులు!

- భూములు ఇవ్వకపోయినా ప్రభుత్వం తీసుకుంటుందంటూ ప్రచారం
- తర్లువాడలో డ్రోన్ సర్వే, సాయిల్ టెస్టింగ్ పనులు, పోలీసు పహారా
- 49 మందికిగాను 32 మంది భూములిచ్చేందుకు ససేమిరా

తర్లువాడ దళితుల సాగులో ఉన్న డి పట్టా భూమి

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ కోసం భూములివ్వని సాగుదారులపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు దిగుతోంది. భూములు ఇవ్వకపోయినా ఎలాగైనా లాక్కుంటామని ప్రచారం చేస్తూ అధికారులు సాగుదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారు. పోలీసు పహారా ఏర్పాటు చేయడమే కాకుండా డ్రోన్ సర్వే, సాయిల్ టెస్టింగ్ పనులు సైతం ఈ ప్రాంతంలో చేపడుతోంది. 15 బిలియన్ డాలర్ల వ్యయంతో తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కానుందని, దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాక ఇంత పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం ఇదే మొదటిసారని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్థానిక ఎంఎల్ఎ గంటా శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా డేటా సెంటర్‌పై ముందుకు వెళ్లేందుకు అధికార యంత్రాంగాన్ని తరుముతున్నారు. తర్లువాడలో సాగుదారులపై ఒత్తిడి తెచ్చేలా చేస్తున్నారు. ఇటీవల 'ప్రజాశక్తి' ప్రతిపాదిత గూగుల్ డేటా సెంటర్ ప్రదేశాన్ని, తర్లువాడను సందర్శించింది. ఇప్పటికీ స్థానిక ప్రజానీకం, ముఖ్యంగా డి-పట్టాలు కలిగిన తర్లువాడ దళితులు, మహిళలు భూములు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. 'పంటలు పండే మా భూములు లాక్కొని, ఊరు వల్లకాడు చేసి గూగుల్ తెస్తారా?' అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం ఏం జరుగుతోంది?

తర్లువాడ గ్రామానికి ఆనుకుని చుక్కకొండ, ఆ కొండకు దగ్గరగా 200 మీటర్లలో 150 దళిత కుటుంబాలు జీవిస్తున్నాయి. ఒక కిలోమీటరు దూరంలో ఇతర తరగతుల వారూ జీవిస్తున్నారు. డి-పట్టా భూముల్లో బంతి, కనకాంబరాలు, బెండ, ఉలవలు, బొప్పాయి, మామిడి, ప్రకృతి సేద్యం చేస్తూ 40 ఏళ్లుగా జీవనం సాగిస్తున్నారు. ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో తమకు డి పట్టాలు మిగతా 7లో

ప్రముఖ రచయిత్రి సుధాదేవి కన్నుమూత

ప్రజాశక్తి - కల్చరల్ (హైదరాబాద్ బ్యూరో)

ప్రముఖ రచయిత్రి, వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి డాక్టర్ తెన్నేటి సుధాదేవి (73) ఆదివారం హైదరాబాద్ నల్లకుంటలోని స్వగృహంలో కన్నుమూశారు. అంత్యక్రియలను సోమవారం ఉదయం అంబర్ పేటలోని శ్మశాన వాటికలో నిర్వహించనున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. తెన్నేటి సుధాదేవి.. తెలుగు అకాడమీ ఉప సంచాలకులుగా 32 ఏళ్ల సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం కూడా రచనా వ్యాసంగం వదలకుండా తెలుగు సామెతలు, నాటికలు ఉదయకాంతి అమ్మ కవితా సంపుటి, వ్యాస కదంబం.. ఇలా పలు సాహిత్య ప్రక్రియల్లో ఇరవైకి పైగా పుస్తకాలు వెలువరించారు. పలు అవార్డులు అందుకున్నారు. సుశీల నారాయణరెడ్డి అవార్డు కూడా పొందారు. పది రోజుల క్రితం సుధాదేవి కథల సంపుటిని ప్రచురణకు ఇచ్చారు. ఆమెకు ఇద్దరు కుమారులు వంశీధర్, వంశీ కృష్ణ ఉన్నారు.

జల విషాదాలు

- వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి, ఆరుగురు గల్లంతు

2

బయోడీజిల్ నిల్వ కేంద్రంలో అగ్ని ప్రమాదం

- యువకుడు సజీవ దహనం

ఎస్ఐఆర్ ప్రజలను అణచివేసే కుట్ర

బిఎల్‌ఒల మృతిపై కాంగ్రెస్ ఆగ్రహం

న్యూఢిల్లీ : వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ఒక సంస్కరణ కాదని, అణచివేతకు, ప్రజలను వేధించడానికి, ఓట్ల చోరీకి అధికారికంగా అనుమతించే కుట్ర అని కాంగ్రెస్ విమర్శించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న పలువురు బిఎల్‌ఒలు నిర్ణీత కాలంలో దరఖాస్తులు పూర్తి చేయలేక ఒత్తిడికి గురై మరణించడం, కొందరు ఆత్మహత్య చేసుకోవడంపై కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఎక్స్‌లో వేర్వేరుగా ఆదివారం పోస్టు చేశారు.

ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా గందరగోళం సృష్టిస్తున్నారని రాహుల్‌గాంధీ విమర్శించారు. 19 రోజుల్లో 16 మంది బిఎల్‌ఓలు ఒత్తిడితో అకస్మికంగా అనారోగ్యానికి గురవడం వల్ల, ఆత్మహత్య చేసుకోవడం వల్ల మరణించినట్లు హిందీలో వచ్చిన వార్తను ఆయన తన పోస్టుకు జత చేశారు. ఎస్ఐఆర్ ప్రకారం 22 ఏళ్ల క్రితం నాటి ఓటర్ల జాబితాల్లోని వేలాది పేజీలను పరిశీలించి ప్రస్తుత పేర్లను కనుక్కోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఉద్దేశం మంచిగా ఉంటే ఎస్ఐఆర్ ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేయడానికి బదులుగా పారదర్శకత, జవాబుదారీతనంపై దృష్టి పెట్టడానికి ఇసి మరింత సమయాన్ని తీసుకుని ఉండేదని రాహుల్ పేర్కొన్నారు. 'ఎస్ఐఆర్ ఉద్దేశపూర్వకంగా పన్నిన ఒక కుట్ర. దీని ద్వారా పౌరులు వేధింపులకు గురవుతున్నారు. అనవసరమైన ఒత్తిడి కారణంగా బిఎల్‌ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది వైఫల్యం కాదు, కుట్ర. బిజెపి తన అధికారాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది' అని రాహుల్ విమర్శించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పెద్ద నోట్ల రద్దు, కరోనా సమయంలో ఆకస్మికంగా విధించిన లాక్‌డౌన్‌తో మల్లికార్జున ఖర్గే పోల్చారు. ఈ చోరీ వల్ల లభించిన ఫలాలను బిజెపి ఆరగిస్తుందని, ఎన్నికల సంఘం 'మూగ ప్రేక్షకుడి'గా నిల్చుందని ఆయన విమర్శించారు. ఎస్ఐఆర్ ఒత్తిడి కారణంగా మీడియాలో వస్తున్న వార్తల కంటే ఎక్కువమంది బిఎల్‌ఒలు ఆత్మహత్య చేసుకున్నారని క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందుతోందని, ఆ కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారని ఖర్గే ప్రశ్నించారు. బిజెపి అధికార దాహం, అధికార దుర్వినియోగం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా మేల్కొనకపోతే ప్రజాస్వామ్యం యొక్క చివరి స్తంభాలు కూడా కూలిపోతాయని అన్నారు. ఓటు చోరీ చేసిన వారే అమాయకులైన బిఎల్‌ఒల మరణానికి కారణమని, ఈ అంశంపై గళం వినిపించాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు.

రక్తమోడిన రోడ్లు

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలో ఆదివారం జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. దీంతో, రోడ్లు రక్తమోడాయి. పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు సమీపంలో జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా దూసుకొచ్చిన తుఫాను వాహనం ఢీకొట్టడంతో నలుగురు యాత్రికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు. పూరీ జగన్నాథుని దర్శించుకుని శ్రీశైలం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుల్లో విజయ్ సింగ్ తోమర్ (65), భూరే సింగ్ పవర్ (60), ఖుషియాల్ సింగ్ (65), సంతోష్ బాయి (60) ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్‌పి కెవి.మహేశ్వరరెడ్డి, టెక్కలి ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి సందర్శించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కోటబొమ్మాళి సిహెచ్‌సికి పోలీసులు తరలించారు.

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం ఎత్తురాళ్లపాడు సమీపంలో జరిగిన ప్రమాద దృశ్యం

ప్రకాశం జిల్లా జరుగుపల్లి మండలం బిట్రగుంట వద్ద జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న మోటార్ బైకును లారీ ఢీకొట్టింది. దీంతో, బైక్‌పై వెళ్తున్న శాంతి (30) అనే మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆమె ఒంగోలులో ఓ ప్రైవేట్ వైద్యశాలలో పని చేస్తున్నారు.

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం బూదవాడ సమీపంలో 565 జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందారు. ఆయన సుమారు 38 సంవత్సరాలు ఉంటుందని, నీలం రంగు చొక్కా ధరించి ఉన్నారని, కుడి చేతి మీద నలుపు రంగు టాటూ ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

సివిల్స్‌కు ఉచిత శిక్షణ

- డైరెక్టరు ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి, ఎస్‌టి నిరుద్యోగ యువతకు సివిల్స్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టరు వి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 340 మంది నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి యువతకు సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్స్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 4 నెలల శిక్షణ వచ్చే నెల 10వ తేదీ నుంచి ప్రారంభమై 2026లో ఏప్రిల్ 10వ తేదీ వరకూ కొనసాగుతుందన్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈ నెల 26 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు
పంపవచ్చు.

రాష్ట్రస్థాయి బాలికల ఖోఖో పోటీలు ప్రారంభం

- బోణీ కొట్టిన విజయనగరం జట్టు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్ 17 విభాగంలో బాలికల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు ఆదివారం విజయనగరంలోని విజ్జీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు పావురాలు ఎగురవేసి, రిబ్బన్ కట్‌చేసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖోఖో అంటే విజయనగరం జిల్లాకు ప్రసిద్ధి అని, అటువంటి ఈ జిల్లాలో రాష్ట్ర పోటీలు జరగడం ఆనందంగా ఉందన్నారు. మొదట విజయనగరం, గుంటూరు జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌కు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ జట్లలో గుంటూరుపై విజయనగరం జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష ఎపిసి రామారావు, డిఎస్‌డిఒ ఎస్ వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు గోపాల్, విజయలక్ష్మి, మండల విద్యా శాఖ అధికారి సత్యవతి, 13 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన 156 మంది క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది

- శాంతిని పెంపొందించడం అందరి బాధ్యత
- సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్

సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన సభలో ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ఏపి, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి లోకేష్ తదితరులు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

'ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. సేవ మానవత్వాన్ని కలుపుతుంది' అని ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ పేర్కొన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవం ఆదివారం పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా జరిగింది. ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, ఎ.రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు తదితరులు హాజరయ్యారు. సత్యసాయి బాబా మహాసమాధిని వారు దర్శించుకున్న అనంతరం ఉత్సవాలు జరుగుతున్న హిల్‌వ్యూ స్టేడియంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జీవిత చరిత్రను తెలియజేస్తూ డిజిటల్ స్క్రీన్‌లపై చిత్రాలు ప్రదర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు స్టేడియంలో హోరెత్తాయి. అనంతరం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ మాట్లాడుతూ ప్రపంచం నేడు సంఘర్షణల ఒత్తిడితో ఉందన్నారు. ఇటువంటి తరుణంలో సత్యసాయిబాబా సూచించిన సేవ, ప్రేమతత్వం... శాంతి స్థాపనకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఆయన సర్వమత సమ్మేళనం గురించి తెలియజేశారని గుర్తు చేశారు. సేవ ద్వారా మానవత్వాన్ని కలుపవచ్చని, ద్వేషాన్ని జయించవచ్చని సూచించారు. ఇదే తత్వాన్ని సత్యసాయిబాబా తమ ప్రవచనల ద్వారా బోధించారని గుర్తు చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ సత్యసాయిబాబా సూచించిన సేవామార్గం ఒక దేశానికే పరిమితం కాలేదని, ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉందని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తున్న వారిలో చిన్నపనిచేసే వారి నుంచి సిఇఒల వరకు ఉన్నారని తెలిపారు. రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతానికి తాగునీటిని అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భారతీయుల మూలం వసుధైక కుటుంబం అన్న దాన్ని ఆచరణలో నిలుపుకునేందుకు అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సత్యసాయి ఎక్కడో మారుమూల ప్రాంతమైన పుట్టపర్తిలో పుట్టి తన ఆలోచనలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేసారని కొనియాడారు. 'అందరినీ ప్రేమించు - అందరికీ సేవ చేయి' అన్న నినాదంతో సేవా మార్గం వైపు నడిపించారని గుర్తు చేశారు. అనంతపురం, చెన్నై తదితర ప్రాంతాలకు తాగునీటిని అందించి దాహార్తి తీర్చారని వివరించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయిబాబా సేవలు తెలంగాణలోనూ విస్తరించి ఉన్నాయని, ఆయన పాలమూరు జిల్లాలో దాహార్తిని తీర్చారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించి తెలంగాణలోనూ శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్టు వివరించారు. రాబోయే రోజుల్లోనూ సత్యసాయి ట్రస్టు ద్వారా చేపట్టే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు మనీష్ పాండే, ట్రస్టు సభ్యులు నాగానంద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలోనూ పిపిపి విధానం

- పట్టణాభివృద్ధి శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణాభివృద్ధిలోనూ ప్రైవేటు పబ్లిక్ పార్టనర్‌షిప్ విధానాన్ని తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పిపిపి విధానం అమలు చేయనున్నట్లు పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది. స్మార్ట్ వాటర్ సిస్టమ్స్, ఆధునిక రవాణా నెట్‌వర్కులు, గృహ నిర్మాణం వంటి 12 రంగాల్లో 2029 నాటికి రూ.66,523 కోట్ల పెట్టుబడి పెట్టాల్సి ఉందని (రాజధాని అమరావతి మినహా) పట్టణాభివృద్ధిశాఖ అంచనా వేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.2 వేలకోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) నిధులు కేటాయించినట్లు పేర్కొంది. ఈ కార్యక్రమం వల్ల నిర్మాణ, సాంకేతిక, సేవా రంగాల్లో 2.30 లక్షల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచానా వేసినట్లు వెల్లడించింది. ఇంటిగ్రేటెడ్ ఐటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేసేందుకు 5 స్మార్ట్ సిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, 2,500 కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్‌ను ఆధునీకరించడం, 15 పట్టణాల్లో కొత్త రవాణా వ్యవస్థల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపింది. ప్రతిపాదిక ఎనిమిది కొత్త ఎకనామిక్ జోన్‌లలో రూ.35 వేలకోట్ల విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. పిపిపి ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయడానికి ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుందని పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది.

బయోడీజిల్ నిల్వ కేంద్రంలో అగ్ని ప్రమాదం

- యువకుడు సజీవ దహనం

ఎగసిపడుతున్న అగ్నికీలలు

మృతి చెందిన రషీద్(ఫైల్)

ప్రజాశక్తి - రెంటచింతల

పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాలువాయి జంక్షన్ సమీపంలోని బయోడీజిల్ నిల్వ కేంద్రంలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఓ యువకుడు సజీవ దహనమైయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గురజాలకు చెందిన షేక్ షరీఫ్ 14 నెలల కిందట పాలువాయి జంక్షన్ సమీపంలో షెడ్డును ఏర్పాటు చేసుకుని తనకున్న ఐదు లారీలకు బయోడీజిల్ వినియోగిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున బయోడీజిల్ ట్యాంకర్ రావడంతో షరీఫ్ మేనల్లుడు రషీద్ (30) బంకులోని స్టీల్ క్యాన్లను నింపుతున్నారు. 6.20 గంటల సమయంలో బంకులో ఇన్వర్టర్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వ్యాపించాయి. బంకులో నుంచి బయటకురాలేక రషీద్ సజీవ దహనమయ్యారు. దగ్గర్లో ఉన్న రషీద్ స్నేహితుడు భాగ్యారావుకు మంటలు అంటుకున్నాయి. బయోడీజిల్ ట్యాంకర్ డ్రైవర్, క్లీనర్ అతన్ని కాపాడారు. క్షతగాత్రుణ్ణి తొలుత మాచర్ల ప్రభుత్వాస్పత్రికి, అనంతరం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. మాచర్ల అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని గంటపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. ప్రమాద స్థలిని గురజాల డిఎస్‌పి బి జగదీష్, కారంపూడి సిఐ టివి శ్రీనివాసరావు, రెంటచింతల ఎస్ఐ సిహెచ్ నాగార్జున, గురజాల ఆర్‌డిఒ మురళీకృష్ణ, రెంటచింతల తహశీల్దార్ మేరీ కనకం పరిశీలించారు. ప్రమాదానికి కారణాలు, బయోడీజిల్ నిల్వకు అనుమ తులు తదితర అంశాలపై షెడ్డు యజమాని షరీఫ్‌ను వివరాలు అడిగారు. మృతునికి తల్లి, భార్య, ఐదు నెలల కుమారుడు ఉన్నారు. తండ్రి కొంతకాలం కిందట మరణించారు. పాలువాయి విఆర్ఒ పల్లా రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కెజిబివి టీచర్లకు ఎంటిఎస్ అమలు చేయాలి

- ఉత్తరాంధ్ర సదస్సులో విజయ గౌరి

సదస్సులో మాట్లాడుతున్న విజయగౌరి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ వెంటనే మినిమం టైం స్కేలు (ఎంటిఎస్) అమలు చేయాలని ఎపి కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు కె విజయ గౌరి డిమాండ్ చేశారు. విశాఖ సిఐటియు కార్యాలయంలో ఆదివారం కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పి తేజేశ్వర అధ్యక్షతన ఉత్తరాంధ్ర టీచర్ల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 3500 మంది ఉపాధ్యాయినులు పనిచేస్తున్నారన్నారు. 2005లో ప్రారంభమైన ఈ పాఠశాలలు పేదరికం, డ్రాపౌట్, ఒంటరి మహిళా కుటుంబాల ఆడపిల్లలను చదివించి వేలాది మంది విద్యార్థినులను ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఇలా రాష్ట్ర విద్యా రంగంలో ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించిన కెజిబివిల అభివృద్ధికి కారణమైన ఈ ఉపాధ్యాయినుల సేవలకు తగిన గుర్తింపు దక్కడం లేదని, హక్కులు, వేతనాలు లేకుండా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని వివరించారు. తక్కువ జీతాలకు వెట్టిచాకిరీ చేస్తున్నారని తెలిపారు. 2017 నుంచి పిఎబి ప్రకారం పెరగాల్సిన వేతనాలను నేటికీ పెంచకపోవడం బాధాకరమన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జెఎసి రాష్ట్ర చైర్మన్ బి కాంతారావు మాట్లాడుతూ ఎంటిఎస్ అమలు కాకపోవడం, డిఎ, హెచ్‌ఆర్ఎ వంటి కనీస సౌకర్యాలు అందకపోవడం, చైల్డ్ కేర్ లీవ్‌లు ఇవ్వకపోవడం వంటి సమస్యలతో కెజిబివి టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్య ప్రాజెక్టు అనే పేరుతో ప్రభుత్వం సమస్యలను వాయిదా వేస్తూ రావడంతో టీచర్లకు ఉద్యోగ భద్రత కరువైందని తెలిపారు. కార్యక్రమంలో దేవి, రమాదేవి, రోహిణి, హేమ, సుభాషిణి, పరమేశ్వరి, విజయ పాల్గొన్నారు. కస్తూరిబా పాఠశాలలను నిలబెట్టిన ఉపాధ్యాయినుల న్యాయమైన హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, సమస్యలను పరిష్కరించాలని ఈ సదస్సు తీర్మానించింది.

జల విషాదాలు

- వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి, ఆరుగురు గల్లంతు

గోవింద్ (ఫైల్)

ప్రతాప్ (ఫైల్)

శరత్ (ఫైల్)

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలో ఆదివారం జల విషాదాలు చోటు చేసుకున్నాయి. వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. ఆరుగురు గల్లంతయ్యారు. ఒకరు సురక్షితంగా బయటపడ్డారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అక్రమంగా కలప రవాణా జరుగుతున్నట్లు సమాచారంతో ఫారెస్ట్ ప్రొటెక్షన్ వాచర్‌గా నెల రోజుల క్రితం నియమితుడైన గాలి అప్పలరాజు ఒక యువకుడిని వెంటబెట్టుకొని రైవాడ జలాశయంలో పడవపై సంబంధిత ప్రదేశానికి వెళ్లారు. అక్కడ కలపను స్వాధీనం చేసుకొని దేవరాపల్లి అటవీ శాఖ కార్యాలయానికి తీసుకెళ్లి అధికారులకు అప్పగించారు. తిరుగు ప్రయాణంలో మళ్లీ రైవాడ జలాశయంలో పడవపై ఇంకో ఇద్దరు యువకులతో రైవాడ గేటు నుంచి అనంతగిరి మండలం జీనబాడు రేవు వైపు వెళ్తున్నారు. తీరానికి సుమారు 150 మీటర్ల దూరంలో ఆ పడవలోకి నీరు చేరడంతో ఒక్కసారిగా బోల్తా పడింది. ఆ పడవలోని నలుగురూ మునిగిపోయారు. వారిలో జాలాడ ప్రసాద్ పెద్దగా కేకలు వేయడంతో ఒడ్డున పశువులు మేపుతున్న ఆయన తండ్రి, బంధువులు రక్షించారు. మిగతా ముగ్గురు గల్లంతయ్యారు. వారిలో జి.జీవన్ (28) మృతదేహాన్ని ఇప్పటి వరకూ వెలికితీశారు. అప్పలరాజు, అతనితో ఉన్న దబురి రమేష్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అల్లూరి జిల్లా అనంతగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విహార యాత్రలో భాగంగా అల్లూరి జిల్లా చింతూరు మండలంలోని మారేడుమిల్లికి విజయవాడ నుండి 13 మంది స్నేహితులు వచ్చారు. అందులో జిమ్ ట్రైనర్‌గా పని చేస్తున్న కె.సందీప్ (30) సమీపంలోని సోకిలేరు వాగులో ఇవతల ఒడ్డు నుంచి అవతల ఒడ్డుకు వెళ్తుండగా మధ్యలో మునిగిపోయారు. కొన ఊపిరితో ఉన్న ఆయనను స్నేహితులు చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం శివిని గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు రాయగడ శరత్‌కుమార్ (17), అరసాడ ప్రతాప్ (29), అధికార గోవిందనాయుడు (35) జంఝావతి రబ్బరు డ్యామ్‌లో నదీ స్నానానికి దిగారు. ఈ ప్రాంతంలో లోతు ఎక్కువగా ఉండడంతో ముగ్గురూ గల్లంతయ్యారు.

ఏలూరులోని కొత్తపేటకు చెందిన నలుగురు యువకులు పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. నదిలో స్నానం చేస్తుండగా మునగాల మోహన్‌సాయి గణేష్ (19) గల్లంతయ్యారు. ఆ యువకుడు విజయవాడ సమీపంలోని ఉషారామం ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వి.లక్ష్మణరెడ్డి

మెడికల్ కాలేజీల పిపిపిని విరమించండి

- లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం
- రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణ కమిటీ హెచ్చరిక

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కో కన్వీనర్ వి లక్ష్మణరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర బృందం ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం దగ్గులూరులోని మెడికల్ కళాశాలను సందర్శించింది. అనంతరం పాలకొల్లు డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ భవనంలో జరిగిన సదస్సులో లక్ష్మణరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించి వైద్యాన్ని పూర్తిగా ప్రయివేటుపరం చేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. యోగాంధ్ర, వివిధ రకాల కార్యక్రమాల పేరిట రూ.కోట్లు ఖర్చుపెట్టే ప్రభుత్వం... మెడికల్ కళాశాలలకు కేవలం రూ.ఐదు వేల కోట్లు ఖర్చు పెట్టలేదా అని ప్రశ్నించారు. పాలకొల్లులో మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్మించి నడపాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి బలరాం మాట్లాడుతూ పిపిపిలోనే ప్రజలకు సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుతాయని మంత్రి లోకేష్ ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రయివేటు ఆస్పత్రులు చేతులెత్తేస్తే, ప్రజలను కాపాడింది ప్రభుత్వ ఆస్పత్రులు మాత్రమేనని గుర్తుచేశారు. జై భీమ్‌రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పిపిపిలో ప్రభుత్వ నియంత్రణ ఉంటుందని ముఖ్యమంత్రి చెబుతున్నారని, ఈ రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ సంస్థలు నడిపే ఆస్పత్రులు, స్కూల్స్‌పై ప్రభుత్వ నియంత్రణ ఉందా అని ప్రశ్నించారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పరిశ్రమల శాఖ పూర్వ అడిషనల్ డైరెక్టర్ ఎవి పటేల్ మాట్లాడుతూ ప్రజాసంఘాలు చేపట్టే ఉద్యమంలో తాము కూడా భాగస్వాములవుతామన్నారు. రాష్ట్ర కో కన్వీనర్ కొరివి వినయ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం 107, 108 జిఒలతో మెడికల్ సీట్లను అమ్మకానికి పెడితే, నేడు కాలేజీలను అమ్మేసే పద్ధతిని ఈ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్, మాజీ ఎమ్మెల్యే ఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ గతంలో ఏ సమస్య వచ్చినా రోడ్డెక్కిన స్థానిక ఎమ్మెల్యే, మంత్రి రామానాయుడు ఇప్పుడు తన సొంత ఇలాకాలో మెడికల్ కాలేజీని అమ్మేస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సదస్సులో సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఒబిసి రాష్ట్ర మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడగా, దగ్గులూరు సర్పంచి విశ్వనాథం పేరయ్య, వివిధ ప్రజాసంఘాల నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న వైఎస్ జగన్

వివాహ వేడుకలకు హాజరైన జగన్

ప్రజాశక్తి-అనంతపురం

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతపురం జిల్లా రాప్తాడు జాతీయ రహదారి సమీపంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు మోక్షిత విష్ణుప్రియా రెడ్డి, తేజేష్ రెడ్డిలను ఆయన ఆశీర్వదించారు. పెద్ద సంఖ్యలో వైసిపి అభిమానులు రాప్తాడుకు చేరుకుని 'జై జగన్' అంటూ నినాదాలు చేశారు.

పంటల ధరలు పతనమైనా పట్టని ప్రభుత్వం

- వైసిపి అధినేత జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రికార్డు స్థాయిలో పంటల ధరలు దారుణంగా పతనమైనా ప్రభుత్వం రైతుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని వైసిపి అధినేత వైఎస్ జగన్ తెలిపారు. కూటమి పాలన కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక, ప్రభుత్వం నుంచి ఆసరా లేక రైతులు వేసిన పంటలను ట్రాక్టర్లతో దున్నేసే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. రైతుల సమస్యలపై చర్చ జరగకుండా డైవర్షన్ చేయడానికి చేపట్టిన పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా... మీకోసం' కార్యక్రమం అని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంటల ధరలు పతనమై దీన స్థితిలో ధరల స్థిరీకరణకు వెంటనే నిధులు మంజూరు చేసి రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వానికి పట్టనట్లే వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ 18 నెలల కాలంలో 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సిబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. రైతులను పరామర్శించడానికి వెళితే అన్యాయంగా కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారన్నారు. తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షలాది మంది రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాలన్నారు. అలాగే రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలను ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. పిఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ రెండేళ్లలో రూ.40 వేలకు రైతులకు ఇచ్చింది రూ.10 వేలు మాత్రమేనని చెప్పారు. ఆర్‌బికెలు, ఇ-క్రాప్, సిఎం యాప్, పొలం వద్దే పంట కొనుగోలు ఇలా అన్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. చివరకు ఎరువులను రైతులు బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితికి తీసుకొచ్చారని జగన్ విమర్శించారు.

వందకుపైగా కేంద్రాల్లో 'శ్రామిక్ ఉత్సవ్'

- సిఐటియు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వచ్చే నెలలో ప్రారంభం కానున్న సిఐటియు అఖిల భారత మహాసభలు నేపథ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు శ్రామిక్ ఉత్సవ్ పేరిట నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తెలిపారు. డిసెంబరు రెండో వారం నుంచి రాష్ట్రంలోని వందకుపైగా కేంద్రాల్లో శ్రామిక ఉత్సవ్‌ను కార్మిక సంఘాల నుంచి ఎంపిక చేసిన పలువురు కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, లేబర్ కోడ్స్, ప్రైవేటీకరణ, మతోన్మాదం, స్కీమ్ వర్కర్లు తదితర అంశాలపై 30కు పైగా పాటలను కవులు రచించారని వెల్లడించారు. శని, ఆదివారాల్లో రాష్ట్రంలోని విజయవాడ, తాడేపల్లి, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాల్లో 120 మందికిపైగా కార్మికుల నుంచి ఎంపిక చేసిన కళాకారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని పాటలు, కోలాటం, స్కిట్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే నెల 6, 7వ తేదీల్లో కర్నూలులో నిర్వహించనున్న వర్కుషాప్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 200 నుంచి 300 మంది కళాకారులు శిక్షణ ఇస్తారన్నారు. రాష్ట్రంలో వందకుపైగా కేంద్రాల్లో శ్రామిక ఉత్సవ్‌తో సిఐటియు అఖిల భారత మహాసభల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కళారూపాలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. డిసెంబరు 27 నుంచి జనవరి 2 వరకూ విశాఖలో వారం రోజులపాటు శ్రామిక ఉత్సవ్ ఘనంగా జరగనుందన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభల జయప్రదానికి సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయానికి ప్రజా నాట్యమండలితోపాటు పలు సంఘాలు, వ్యక్తులు సహకారం అందిస్తున్నారని తెలిపారు.

డాక్టర్ సుధాదేవి మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ రచయిత్రి, తెలుగు అకాడమీ పూర్వ ఉప సంచాలకులు డాక్టర్ సుధాదేవి మృతి పట్ల సాహితీ సంఘాల ప్రతినిధులు, సాహితీవేత్తలు సంతాపం తెలిపారు. తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ప్రఖ్యాత సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, నిర్మాత రామ సత్యనారాయణ, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ, డాక్టర్ సినారె కుమార్తె గంగ, త్యాగరాజ గానసభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి, చెన్నై నుంచి సినీ గీత రచయిత భువన చంద్ర తదితరులు సంతాపం తెలిపారు. సుధాదేవి ఎన్నో రచనలు చేయటమే కాక సాహిత్య కార్యక్రమాల సారథిగా వ్యవహరించారని సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెంగార మోహన్, కె సత్యరంజన్ తమ సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మికుల భద్రతకు కట్టుబడి ఉన్నాం

- మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్ కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తాయని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తాడేపల్లిలోని ఓ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. సామాజిక భద్రత రంగంలో 9 చట్టాలను ఏకీకరించి కొత్త లేబర్ కోడ్ తెచ్చారన్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ఇతర రకాల వర్కర్లకు సామాజిక భద్రత ప్రయోజనాలు అందుతాయని వెల్లడించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐసి ప్రయోజనాలను అన్ని రంగాలకూ విస్తరించామన్నారు. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్తామామలకు ఇఎస్ఐసి వైద్య సేవలు పొందేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగినా ఇఎస్ఐసి పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయని, మహిళలకు 26 వారాల మాతృత్వ సెలవు, అవసరమైతే ఇంటి నుంచి పని (వర్క్ ఫ్రం హోమ్) చేసే సౌకర్యం కల్పించామని తెలిపారు. 51 శాతం సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కు చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు శాశ్వత ఉద్యోగుల వలే అన్ని ప్రయోజనాలూ వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ స్కిల్లింగ్ ఫండ్ నుంచి 15 రోజుల వేతనం అందిస్తామన్నారు. 300 మందికిపైగా ఉద్యోగులున్న సంస్థల్లో తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తప్పనిసరన్నారు. కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని, ఓవర్ టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి చేసినట్లు చెప్పారు. పురుషులు, మహిళలకు సమాన వేతనం ఇవ్వాలన్నారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికీ వార్షిక హెల్త్ చెకప్, అపాయింటెమెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరన్నారు. వలస కార్మికులకు జర్నీ అలవెన్స్, పిడిఎస్ పోర్టబిలిటీ అందుబాటులో ఉందని తెలిపారు. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధిలోకి వస్తారని చెప్పారు. మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటి వరకూ భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై ఉందని పేర్కొన్నారు.

26 జిల్లాల్లో గనుల కార్యాలయాలు నిర్మిస్తాం

- గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గనుల శాఖ కార్యాలయాలను నిర్మిస్తామని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డు వద్ద రూ .2.14 కోట్లతో నిర్మించనున్న కొత్త గనుల శాఖ కార్యాలయానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామితో కలసి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిగా ప్రకాశం జిల్లా ఒంగోలులో గనులశాఖ కార్యాలయాన్ని మోడల్ కార్యాలయంగా 20 సెంట్లు భూమిలో నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఇసుక కొరత లేకుండా ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే ఉక్కు పరిరక్షణ

- ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ తులసి చందు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రంలోని రాజకీయ పక్షాలన్నీ ఐక్యంగా ఉద్యమించడం ద్వారా, సంప్రదింపుల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తేనే విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సాధ్యమని ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ తులసి చందు అన్నారు. తమిళనాడు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రభుత్వ రంగంలోని ఉక్కు కర్మాగారాలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం సిద్ధపడగా, ఆయా రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోరాడాయని, ఫలితంగా అక్కడ ప్రైవేటీకరణ ఆగిందని గుర్తు చేశారు. ఆ పరిస్థితి ఎపిలోనూ రావాలని ఆకాంక్షించారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా శిబిరానికి ఆదివారం తులసి చందు విచ్చేసి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను రాష్ట్రంలోని ఏ ప్రధాన రాజకీయ పార్టీ అనుచరురాలిని కాదని, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను పాలక, ప్రతిపక్ష పార్టీలకు తెలియజెప్పాలన్నదే తన ప్రధాన ఆశయమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే యువతకు ఉపాధి కల్పించడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా ఉండాలని తెలిపారు. అటువంటి అవకాశం ఉంటుందని ఆనాటి ప్రజలు నమ్మి విశాఖలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కోసం 32 మంది ప్రాణత్యాగం చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ త్యాగాల నిదర్శనమే విశాఖ ఉక్కు ఆవిర్భావమని వివరించారు. దీనిని నేటి కేంద్ర ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించని పక్షంలో సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా రా మెటీరియల్ లభ్యత మెరుగుపడుతుందని, సెయిల్ విస్తరణకు అవసరమైన భూమి లభిస్తుందని వివరించారు. తద్వారా దేశ ప్రజానీకానికి తక్కువ ధరకే ఉక్కు ఉత్పత్తులు లభ్యమవుతాయన్నారు. అప్పుడు నిర్మాణ రంగం మరింత పురోభివృద్ధి జరిగి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్, విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎన్.కనకారావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను రక్షిస్తామని నమ్మబలికి ఎన్నికల్లో గెలిచిన టిడిపి కూటమి ఆ తర్వాత కేంద్ర ప్రైవేటీకరణ విధానానికి అన్ని విధాల సాయపడుతూ కార్మికులకు ద్రోహం చేస్తోందన్నారు. ఐక్య పోరాటాలతో ప్లాంట్‌ను కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు యు.రామస్వామి, రమణమూర్తి, జె.రామకృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎన్.మాధవి, వై.సత్యవతి, జిఎస్‌జె.అచ్యుతరావు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మహిళలు, అధిక సంఖ్యలో ఉక్కు కార్మికులు పాల్గొన్నారు.

ఉక్కు పరిరక్షణ దీక్షకు మద్దతు తెలుపుతూ మాట్లాడుతున్న తులసి చందు

మాట్లాడుతున్న శ్రీదేవి...

విద్యతోనే మహిళలకు సామాజిక భద్రత

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు శ్రీదేవి

ప్రజాశక్తి-బాపట్ల

విద్య ద్వారానే మహిళలకు సామాజిక భద్రత లభిస్తుందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీదేవి అన్నారు. 'హింస వ్యతిరేక దినం' సందర్భంగా ఆదివారం బాపట్లలోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన సెమినార్‌లో ఆమె ప్రసంగించారు. మహిళలు, విద్యార్థినులపై రోజురోజుకీ హింస పెరిగిపోతున్నా వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో బాలికా విద్యకు ప్రోత్సాహం తక్కువగా ఉందని తెలిపారు. చదువు ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందన్నారు. దేశంలోనే మహిళా అక్షరాస్యతలో అగ్రగామిగా ఉన్న కేరళను ఆదర్శంగా తీసుకొని మిగిలిన రాష్ట్రాలు కూడా బాలికా విద్యను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఆదాయం కోసం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తోందన్నారు. దీని వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎయిడెడ్‌కు 'మెగా పిటిఎం' నిధులు

- కేటాయించాలని టీచర్స్ గిల్డ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 5న నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం)కు ఎయిడెడ్ పాఠశాలలకు నిధులు విడుదల చేయాలని టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. ఎయిడెడ్ పాఠశాలల్లోనూ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్‌కె చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ గ్రాంట్ విడుదల చేశారని, అందులో 20 శాతం నిధులు పిటిఎంకు ఉపయోగించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎయిడెడ్ పాఠశాలలకు ఎటువంటి గ్రాంటును సర్వశిక్ష అభియాన్ విడుదల చేయలేదని తెలిపారు. ఎయిడెడ్ పాఠశాలలకూ ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు.

14న ఇంధన పరిరక్షణ అవార్డులు

- బిఇఇ డిజి ధీరజ్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం డిసెంబరు 14న జరగనుంది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ పరిధిలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ) ఈ సందర్భంగా 35వ జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను ప్రదానం చేయనుంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదగా ఈ అవార్డులను అందించనున్నట్లు బిఇఇ జనరల్ డైరెక్టర్ ధీరజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా రాష్ట్రాలు ఇంధన సామర్ధ్యంలో అనుసరిస్తున్న విధానాలను గుర్తించి అవార్డులు ప్రదానం చేసేందుకు సమగ్ర సన్నాహాలను ప్రారంభించిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంధన సమర్థవంతమైన సాంకేతికలు, ఉత్తమ పద్ధతులను ప్రోత్సహించడానికి బిఇఇ కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రం నియమించబడిన ఏజెన్సీలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వాటాదారులతో సన్నిహిత సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అవార్డుల ఎంపిక కోసం అక్టోబరు 15 నుంచి దరఖాస్తులు ఆహ్వానించామని తెలిపారు. దేశస్థాయిలో కేరళ, ఎపి వంటి అనుకూల రాష్ట్రాలు ఇంధన సామర్ధ్యాన్ని పెంచడంలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డుల్లో మొదటి బహుమతిని అనేకసార్లు ఈ రాష్ట్రాలు గెలుచుకున్నాయని వెల్లడించారు.

డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం

- డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డ్రగ్స్‌కు వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ భారిన పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై యుద్ధభేరి మోగించిందని, డ్రగ్స్ ఉత్పత్తిని పూర్తిగా కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన 'ఫిట్ ఇండియా-సండే ఆన్ సైకిల్ ర్యాలీ'లో భాగంగా 'డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కుబ్రో' అనే నినాదంతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన అనంతరం డిజిపి మాట్లాడుతూ.. డ్రగ్స్ వల్ల జాతీయ సంపదకు నష్టమని, యువత భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు.

ఎవరికైనా డ్రగ్స్ సంబంధిత సమాచారం తెలిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబరు 1972కు తెలపాలన్నారు. ఈగల్ ఐజిపి రవికృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈగల్‌ను ఏర్పాటుచేసి డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 869 హాట్‌స్పాట్‌లు గుర్తించి, అక్కడ నిఘా పెంచినట్లు పేర్కొన్నారు. గంజాయి-డ్రగ్స్‌కు పూర్తి వ్యతిరేకంగా యువత నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామన్నారు. డ్రోన్ సర్వేలైన్స్, శాటిలైట్ అడ్మిషన్, కార్డన్ అండ్ సెర్చ్ అవగాహన కార్యక్రమాల ద్వారా ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈగల్ కైనెన్ డాగ్ స్క్వాడ్ ద్వారా ముఖ్య ఆపరేషన్లు చేపడుతున్నట్లు చెప్పారు. విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ.. డిజిపి మార్గదర్శకత్వంలో ఎఎస్ఆర్ జిల్లాలో డ్రోన్లు, శాటిలైట్ మ్యాపుల సహాయంతో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించారని వివరించారు. ఎన్‌టిఆర్ జిల్లాలో పిఐటి ఎన్‌డిపిఎస్ అమలు చేసి 27 మందిని జైలుకు పంపామన్నారు. జిల్లాలో 43 డ్రోన్లు, 10 వేల సిసి కెమెరాలు ఏర్పాటుచేసి నేరస్తులపై నిఘా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరు జి లక్ష్మీశా మాట్లాడుతూ.. ఈగల్ విభాగం నేతృత్వంలో ఎన్‌టిఆర్ జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న సైకిల్ ర్యాలీ ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. డ్రగ్స్ అనేది సమాజానికి అంటుకునే మహమ్మారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డిసిపి సరిత, ఎపిఎస్‌పి, ఎస్‌పిఎఫ్ పోలీసులతో పాటు రోటరీ క్లబ్, సైకిల్ క్లబ్, కళాశాల, స్కూల్స్ విద్యార్థులు, సీమస్ డి-అడిక్షన్ సెంటర్, పార్కర్ యూత్ ఎంపవరింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీ ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

Economics Basic Concepts

All Competitive Exams

Dr. M. Reddi Ramu
Professor, Dept. of MBA,
Viswam Engineering College, Autonomous,
Madanapalli, Annamaiah Distict.
Cell: 8897892659

Economics for every one is a great way for students to test their knowledge of key Economic concepts and their applications. These questions follow the competitive syllabus and cover important levels like Development, Sectors of the Indian Economy, Money and Credit, Globalization and the Indian Economy, and Consumer Rights. Practicing these questions helps students build a strong foundation in economics, boost confidence, and prepare effectively for all competitive exams.

1.Which of the following is NOT a feature of development?
A.Increase in per capita income
B.Equal distribution of wealth
C.Decline in life expectancy
D.Improvement in health and education

2. What does HDI stand for?
A.Human Development Index
B.Human Distribution Index
C.High Development Indicator
D.Health and Development Index

3. Which of these is NOT included in HDI calculations?
A.Literacy rate
B.Life expectancy at birth
C.Per capita income
D.Gross Domestic Product (GDP)

4.Why is per capita income considered better than total income for comparisons?
A.It helps in comparing living standards across countries
B.It focuses only on rural areas
C.It ignores economic growth
D.It includes only rich people's income

5.What does environmental sustainability mean?
A.Using only fossil fuels for energy
B.Exploiting natural resources for industrialization
C.Preserving resources for future generations
D.Continuous economic growth

6. Which of these is an example of sustainable development?
A.Overusing groundwater without recharging
B.Cutting down forests for industries
C.Excessive mining without regulations
D.Using renewable energy like solar and wind power

7. Which organization publishes the Human Development Report?
A) United Nations Development Programme (UNDP)
B) World Health Organization (WHO)
C) International Monetary Fund (IMF)
D) World Bank

8. How does the government contribute to National Development?
A) By reducing public facilities
B) By ignoring social welfare
C) By creating policies for employment and education
D) By increasing population

9. Why are public facilities important for development?
A) They increase the wealth of rich people
B) They help private businesses grow
C) They are only meant for urban areas
D) They ensure basic services are accessible to everyone

10. Why is clean drinking water considered a public facility?
A) It is a private service
B) It is a basic necessity for good health
C) It is only required in urban areas
D) It benefits only industrialists

11 What does GDP stand for?
A) Gross Domestic Product
B) General Development Plan
C) Gross Demand and Production
D) Global Development Process

12. What is the primary sector of the economy?
A) Activities related to information technology
B) Activities providing services
C) Activities related to manufacturing
D) Activities that exploit natural resources

13. Which sector does banking belong to?
A) Tertiary B) Quaternary C) Secondary D) Primary

14. Why is the tertiary sector growing in India?
A) Government policies
B) Increasing demand for services
C) Development of industries
D) All of the mentioned

15. What is the main problem with the unorganized sector?
A) Government regulations
B) High job stability
C) Low wages and job insecurity
D) High salaries

16Q. What is the main objective of MGNREGA?
A) Reduce urban employment
B) Support private industries
C) Offer free education to children
D) Provide 100 days of guaranteed wage employment

17Q. Which type of unemployment is mostly found in rural India?
A) Structural unemployment
B) Open unemployment
C) Disguised unemployment
D) Technological unemployment

18. Which sector is responsible for services like healthcare and education in India?
A) Industrial sector
B) Private sector only

C) Public sector only
D) Both public and private sectors

19. What does the term "economic development" refer to?
A) Increase in national income and improvement in living standards
B) Growth of industries only
C) Increase in exports only
D) Expansion of agriculture

20. What is the key difference between the public and private sectors?
A) The private sector is controlled by the government
B) The public sector focuses on profit-making
C) The private sector is owned by individuals
D) The public sector only operates in rural areas

21. What is the primary function of money?
A) Unit of account B) Store of value
C) Medium of exchange D) All of the mentioned

22. Who issues currency notes in India?
A) Ministry of Finance B) Commercial Banks
C) Reserve Bank of India D) State Bank of India

23. Why is money called a medium of exchange?
A) It increases the population
B) It eliminates the need for double coincidence of wants
C) It helps in growing crops
D) It facilitates barter transactions

24. What is the purpose of Self-Help Groups (SHGs)?
A) To promote international trade
B) To provide employment to the rich
C) To encourage informal lending
D) To help the poor access loans collectively

25. How does credit help businesses grow?
A) It helps finance production and expansion
B) It increases taxation
C) It eliminates the need for investment
D) It reduces employment

26. Why do small farmers often struggle with credit repayment?
A) Too much reliance on technology
B) Government restrictions on farming
C) High interest rates and unpredictable crop yields
D) Lack of work ethic

27. What is financial inclusion?
A) Ensuring everyone can access financial services
B) Giving loans only to rich people
C) Providing business loans only in cities
D) Limiting banking services to private banks

28. Why is money considered a better medium of exchange than the barter system?
A) It increases farming production
B) It requires no effort
C) It is based on supply and demand
D) It is accepted everywhere

29. Which of the following is NOT an advantage of digital transactions?
A) They are quick and convenient
B) You don't need to carry cash
C) There is no risk of fraud or hacking
D) They help keep a record of transactions

30. Why are demand deposits considered money?
A) They can be withdrawn anytime
B) They have a fixed maturity period
C) They are used only for big purchases
D) They are issued by the government

31. Why does everyone prefer to receive payments in money?
A) Because it has its own value
B) Because it can be used to buy anything
C) Because it can't be stolen
D) Because it is backed by gold

32. What is the main goal of liberalisation?
A) To limit foreign trade
B) To promote traditional industries
C) To increase import taxes
D) To reduce government control over businesses

33. What role do MNCs play in globalisation?
A) They stop international trade
B) They only support local products
C) They expand businesses across many countries
D) They reduce foreign investments

34. What is foreign investment?
A) When local companies invest in their own country
B) When MNCs invest in another country
C) When businesses invest only in stocks
D) When investments do not involve businesses

35. What does the World Trade Organization (WTO) do?
A) Controls trade within one country
B) Stops international trade
C) Helps countries trade freely and fairly
D) Supports only rich nations

36. Why do MNCs invest in developing countries?
A) Because labor is cheap and there are large markets
B) Because trade rules are very strict
C) Because they discourage foreign investments
D) Because production costs are high

Q37. What is outsourcing?
A) Banning foreign investments
B) Stopping foreign trade
C) Increasing trade barriers
D) Hiring other companies to provide services

38. How has globalisation affected Indian workers?
A) Increased unemployment everywhere
B) More demand for skilled workers in IT and services
C) Decreased wages in all jobs
D) Shut down all local industries

39. What is the main advantage of interlinking production across countries?
A) Higher production costs
B) Less international trade
C) More efficiency and profit
D) Fewer product choices

40. How do international supply chains affect production?
A) They allow different parts to be made in different countries
B) They slow down manufacturing
C) They reduce product variety
D) They encourage only local production

41. What is the primary objective of consumer rights?
A) Promoting monopolies B) Increasing product prices
C) Protecting businesses from losses
D) Ensuring fair treatment and protection for consumers

42. Which of the following is NOT a consumer right?
A) Right to monopoly B) Right to safety
C) Right to be informed D) Right to choose

Q43. Which of these is an unfair trade practice?
A) Giving customers choices
B) Providing correct product details
C) Selling goods at a discount
D) Misleading advertisements

44. Which of these is a consumer grievance?
A) Purchasing a product at a discounted price
B) Getting free after-sale service
C) Receiving a damaged product
D) Getting a product of choice

45. What is the main purpose of the Consumer Protection Act?
A) To provide relief and protection to consumers from exploitation
B) To restrict consumer rights
C) To regulate government policies
D) To help consumers pay higher prices

KEY SHEET

1.C	2.A	3.D	4.A	5.C	6.D	7.A	8.C	9.D
10.B	11.A	12.D	13.A	14.D	15.C	16.D	17.C	18.D
19.B	20.C	21.D	22.C	23.B	24.D	25.A	26.C	27.A
28.D	29.C	30.A	31.B	32.D	33.C	34.B	35.C	36.A
37.D	38.B	39.C	40.A	41.D	42.A	43.D	44.C	45.A

"రచయితకు స్పష్టమైన ప్రాపంచిక దృక్పథం లేనప్పుడు మానవ వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా, స్వేచ్ఛగా వ్యక్తం చేయడం సాధ్యం కాదు. రచయిత దృక్పథమే రచనకు కళాత్మక ఐక్యతనిస్తుంది."

– రాల్ఫ్ ఫాక్స్

ప్రఖ్యాత ఆంగ్ల నవలా రచయిత

నిర్వా..చితులు!

అరవై నాలుగు గళ్ల చదరంగ వ్యూహంతో
యుద్ధరంగంలో మోహరించిన గళ్లాపెట్టె సొరుగులో
ఆనవాళ్లు మాయమైన అరవై నాలుగు ఊళ్లు!
నిరాహార ధ్యేయాలుగా మొదలై
నివురు గాయాలుగానైనా నిలవని
ముప్పై రెండు యవ్వనోద్రేకాలు!
నులివెచ్చని కోడె గుండెల్ని
నిలువెల్లా చీల్చేసిన ఇనుప గుండ్లనుండీ
ఓ నిలువెత్తు ఇనుప కర్మాగారం విత్తుకొస్తుందని
అప్పుడే విచ్చుకొంటున్న పుస్తకాలు కన్న కలను
ఒకే ఒక్క కలం పోటుతో
పొట్టన బెట్టుకొన్నవాడి వెనుక
నూరు పుట్ట నాగుల కుట్రలు...
వివక్ష నిండిన ఒక్క భిక్షాపాత్ర
భక్షించేసిన లక్షలాది బక్క కమతాలు
ఖండాంతర విహంగాలు
విడిది దిగే మడ అడవుల దొరువులు
ఖండిత కళేబరాలు
బంతులై దొర్లాడే బలిశాలలిప్పుడు!

ఇంతకు మునుపు
రష్యన్లో భాష్యాలు చెప్పిన ఉప్పుటి కెరటాలు
ఇప్పుడు గుజరాతీ గురువుల్ని ఆశ్రయిస్తున్నాయి
ఎన్నడో ఇంగ్లిష్ నేర్చుకున్న ఇసుక
బీచిలో ఎంగిలి బొచ్చెలు కడుక్కొంటోంది
తెలుగు మాత్రమే తెలిసిన నాటు తెడ్లు
కొయ్య తెప్పలతో పొయ్యి రాజేసుకోలేక
రొయ్యల బిర్యానీ మప్పిస్తున్నాయి
కూడలి గట్టు కుంచమాంబ
వొడి గంటు బియ్యం కోసం
తప్పిపోయిన గుడిని అప్పడుగుతోంది
మర్రిమాను మరిడి మాంబ వేపాకుల తోరణాలతో
తీర్థపు గరిడీల తెరులో గుడ్లనీరు కక్కుతోంది!
కాలవొడ్డు నూకాలమ్మ
నూకలంబలి కుండ కాడ
మొకాలడ్డు పెడుతున్న
మెకాలకేసి మిర్రిమిర్రిజూస్తోంది!
కరక చెట్టు పోలమాంబ
పోకాకులతో కలిపి
కాకుల పిండాన్ని నమల్లేక
నిమ్మపండులోంచి ఎర్రగా ఊస్తోంది

ఉదారంగా భూమి ఇచ్చేసిన రైతుకి
బిచ్చమే అచ్చమైన రాజ భరణం!
నౌఖరి నిరాకరించిన ఆకలి జీవాలకు
ముఖమ్మీద ఉమ్మేసిన ఆఖరి చరణం
పున్నమి ఆకాశం కూలిపోతోంది
ఒక్కగానొక్కడి వికాసం కోసం భస్మ విలాపమై...
అప్పికొండ సోమేశ్వరుడు కూడా
అప్పుకూడుకై అలలు కుదువ పెట్టేస్తున్నాడు
మట్టితో పచ్చి కొట్టేసి నింగితో నేస్తం కడదామని
ఆశయోద్రేక తరంగమై తడబడుతున్న
ఉట్టి తాడు కూడా ఉరి తాడుగా బుస
కొడుతోందిప్పుడు..!
ఊదా రంగు ధూళిలోంచి ఉబ్బసాల ఉదయం
ఎర్రకళ్ళతో దగ్గుతోంది ప్రేత కళై..!

(ఉక్కు నిర్వాసితుల కోసం)

– డా.సుదేరా,
97013 47080

వాయిదా మళ్ళీ నీ వంతే!

పాడె మోస్తున్నాడన్న మాటే గానీ,
పోయినవాడి భయమింకా
ఒక్కపట్టున వదిల్నట్టే లేదు
కాళ్ళు నిలబడటంలే
చేతులు ఉండబెట్టడంలే
ఒళ్ళూ ఎక్కడో దగ్గర
అంటిపెట్టుకోనివ్వడంలే
ఎటొచ్చీ, పాడెను
తడిమి తడిమి చూసుకున్నా
లేని వాడి ముఖమే మళ్ళీ మళ్ళీ
కళ్ళ ముందు మెదలాడుతుంది!

ఆకలి కళ్ళల్లోకి
కళ్ళు పెట్టి చూడలేని
ఎన్ని నిఘా నేత్రాలుంటేనేమి!
గుండె మంటల్లోకి
చేయి పెట్టి తాకలేని
ఎన్ని పాడెలెత్తితేనేమి!
ప్రశ్న ఇప్పుడు,
అడవిది కాకపోయినా
భూమి కోసం, భుక్తి కోసం
జనం రోడ్డెక్కి, నిలదీస్తుంటే
ఈ ధిక్కార గొంతులకు
ఏం పేరు పెట్టుకుంటావ్?

పేరేది పెట్టుకున్నా...
ఒక ప్రకటనైతే నీవైపు నుండే
మరింత గడువు తీసుకొని
వాయిదా వేయడమే నీ వంతు
ఎందుకంటే, పాడెగట్టాల్సింది–
అడవిని కాదు, ఆకలిని!

– వినోద్ కుత్తుం,
96343 14502

తీరంలో చేపలు

వాటి శరీరాలు
ఇంకా ఉజ్వలంగా
స్పష్టంగా ఉన్నాయి
వాటి ముద్దైన కళ్ళు
ఇంకా విప్పే ఉన్నాయి
వాటి కళ్ళల్లో
నీరసించిన కోరికలు ఎన్నున్నాయో!

తెరిచిన కళ్ళతో
దుఃఖపూరిత జీవులు
ఆకుపచ్చ నీటిపాచిని తలుచుకుంటూ
నిర్జీవంగా
సముద్రం వైపే చూస్తుంటే
వాటినలా భూమిమీదే చూస్తూ
ఆశగా అమ్ముకునే కళ్ళు
వందుకునే కళ్ళు ...

– ముకుంద రామారావు
990 834 7273

గురజాడ తెలుగు వారి వెలుగు జాడ

నూటా పదేళ్ల క్రితం జీవించిన మహాకవి గురజాడ అప్పారావు తెలుగు సాహిత్య సాంస్కృతిక సామాజిక వికాసానికి అడుగుజాడ. ఆయన ఆలోచనలను, రచనలూ ఇప్పటికీ మనకు గొప్ప స్ఫూర్తిని కలిగిస్తాయి. మార్గదర్శనం చేస్తాయి.

దేశమంటే మట్టికాదోయ్/ దేశమంటే మనుషులోయ్ అన్నది మహాకవి గురజాడ 'దేశభక్తి' గేయంలో మకుటాయమానమైన వాక్యం. అప్పటివరకూ దేశమంటే రాజులూ, నదులూ, పర్వతాల గురించే చెబుతున్నారు. అందుకు భిన్నంగా మనుషుల గురించి ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చాడు. తిండి కలిగితే కండకలదోయ్/ కండ కలవాడేను మనిషోయ్ అని మనిషికీ నిర్వచనమిచ్చాడు. అందరికీ తిండి లేదని చెప్పడం తప్ప ఇది మరొకటి కాదు. కర్మ సిద్ధాంతాన్ని నమ్మిన ఈ దేశంలో మనుషులు తమ చేతుల్లో ఏమీ లేదని స్తబ్ధంగా బతికేస్తున్నారు. గతం గొప్పతనాన్ని పురాణ కాలక్షేపాల్లో విని ఆచార వ్యవహారాలను పాటించలేక అల్లాడిపోతున్నారు. వాటన్నింటికీ ఆయన కన్యాశుల్కంలో చీల్చి పారేశారు. అందుకే ఈ గీతంలో మరింత సూటిగా తన భావం వ్యక్తం చేశారు. ధనం పంటలు పండెవలెనోయ్/ శ్రమ పట్ల చమట పట్ల గౌరవం లేని దేశంలో ఈ మాటలు కొత్త బాటలే. దాంతోపాటే ఒక నూతన పెట్టుబడిదారీ విధానం పెరగాలంటే ఉత్పత్తి పెరగాలన్న సందేశం కూడా వుంది. ధనమూలం మిదం జగత్ అన్న దాన్ని మరింత సూటిగా చెప్పాడు గురజాడ.

పూర్ణమ్మ : 'ముత్యాల సరాలు'లోని కవితలన్నిటిలోకి ప్రఖ్యాతిగాంచిందీ రసార్ద్రమైందీ పుత్తడిబొమ్మ పూర్ణమ్మ. కన్యాశుల్కంలో వందల పేజీల్లో చెప్పిన ఇతివృత్తాన్ని ఇక్కడ చిన్న గేయకథలో క్లుప్తంగానూ, హృద్యంగానూ చెప్పాడు. కన్యాశుల్కంలో హాస్యం, వ్యంగ్యం ప్రధానమైతే– పూర్ణమ్మలో మానవీయత, ఆర్ద్రతతకు పెద్దపీట వేశాడు. పూజారింటను పుట్టిన చిన్నది పుత్తడిబొమ్మ పూర్ణమ్మ.. అన్న చరణంతో మొదలై దుర్గను చేరెను పూర్ణమ్మ వరకూ నడిచే ఖండికలో ఒక వ్యర్థమైన అక్షరం లేకుండా గుండెలను పిండే భావం పొదిగాడు. కాసుకు లోనై తల్లీదండ్రీ తనను ఒక ముదుసలి మొగుడికి ముడివేసినప్పుడు పూర్ణమ్మ ప్రవర్తన ఒక బాలికను గాక బాధిత భారాన్ని చూపించాడు. అందరూ ఏడుస్తున్నారు గానీ 'కానుకు లోనై అల్లుని తలుచుకు ఆనందించెను అయ్యొకడే' అంటూ అగ్నిహోత్రావధానిని సాక్షాత్కరింపచేశారు. పెద్దలు దీవించినపుడు ఫక్కున నవ్వుతుంది. ఇది కుటుంబ వ్యవస్థపై ధిక్కారమే!

'నలుగురు కూచుని నవ్వేవేళ/ నా పేరొకతరి తలవండి,
మీ మీ కన్నబిడ్డల నొకతెకు/ ప్రేమను నా పేరివ్వండి' అని చెబుతుంది. ఇంత పెద్ద మాటలు ఎందుకు చెబుతున్నదో పతాక సన్నివేశంలో కానీ మనకు తెలియదు.

'ఏ ఏ వేళల పూచే పువ్వుల/ ఆయా వేళల అందించి
బంగరు దుర్గను భక్తితో కొలచిన' పూర్ణమ్మ ఆమెనే చేరింది!

ఆమె నడకలు హంసను, మేనిఛాయ మేలిమిని చేరాయంటూ గొప్పగా ఇచ్చిన ముగింపు ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. నాటకంలో పాతకాలపు సమాజంపై ధిక్కారం ప్రకటిస్తే ఇక్కడ ఏకంగా అమ్మవారికే ఎక్కుపెట్టాడు. మేలిమి బంగరు మెలతల్లారా/ కలువల కన్నుల కన్నెల్లారా/ తల్లుల గన్నా పిల్లల్లారా/ విన్నారమ్మ ఈ కథను అంటూ మొదలుపెట్టి తెలుగుదనం నిండారేట్టు రాసిన పూర్ణమ్మ ఒక శాశ్వత ప్రశస్తి. 'ఈ గేయంలో ప్రతి పదమూ భావ నిర్భరమే. ప్రతి భావమూ కరుణార్ద్రమే' అన్నారు అద్దేపల్లి రామమోహనరావు.

కన్యక : కన్యకా పరమేశ్వరిగా పూజలందుకునే కథను కన్యకగా రాయడంలోనూ మహిళా ధిక్కారమే కనిపిస్తుంది. కామాంధుడైన రాజుకు లొంగకుండా ఆత్మాహుతి చేసుకున్న కన్యక స్థైర్యం ఇందులో ఇతివృత్తం. 'పట్టమేలే రాజు' అన్న మాట ఈ కవితలో అర డజను సార్లు వస్తుంటుంది. రాజులైనా తప్పు చేస్తే గొప్పకాదని అన్నిసార్లు చెప్పించడం రాజభక్తుడుగా పేరొందిన గురజాడ విషయంలో ప్రత్యేకంగా చెప్పుకోవలసిందే కన్యక అగ్నిలో దూకిన తర్వాత–

పట్టమేలే రాజ గర్వం / మట్టిగలిసెను, కోట పేటలు /
కూలి నక్కల కాటపట్టై / అమరె అని అది కూలిపోవడాన్ని కీర్తించాడు. మళ్లీ అదే చరణం పునరావృతం చేసి–
పట్టమేలే రాజు గర్వం/ మట్టిగలిసెను, కోట పేటలు /
పదం పద్యం పట్టి నిలిచెను/ కీర్తులపకీర్తుల్ అని ముగించాడు. ఇది కవిత్వంపై ఆయన ప్రేమను చెబుతుంది.

కథలూ, ఇతర రచనలూ : గురజాడ అప్పారావు అయిదు కథలే రాశారు గాని అవి ఆణిముత్యాలుగా పేరు తెచ్చుకున్నాయి. ప్రక్రియా పరంగానూ కొత్త వరవడికి శ్రీకారం చుట్టాయి. 1910లో ఆయన రాసిన 'దిద్దుబాటు'నే తొలి కథగా చాలాకాలం పాటు పరిగణించేవారు. అయితే పరిశోధనలు సాగి, ఆకరాలు పెరిగిన కొద్ది చర్చ జరిగిన కొద్ది ఆ అభిప్రాయం మారింది. కథల్లోనూ గురజాడ ప్రధానంగా మహిళా చైతన్యం, వేశ్యా సమస్య, స్త్రీ విద్య, మూఢ నమ్మకాలు, మత సామరస్యం వంటి అంశాలు తీసుకున్నాడు. కాకపోతే వాటిని తీసుకున్న కోణంలోనూ, చూపించిన పరిష్కారంలోనూ తేడా వుంటుంది. 'దిద్దుబాటు' మొదటి కథ. కన్యాశుల్కంలోనూ, కొండుభట్టీయంలోనూ వేశ్యల సమస్య తీసుకున్న గురజాడ ఈ కథలో వేశ్యాలోలుడైన భర్తను, భార్య మార్చుకోవడం ఇతివృత్తంగా తీసుకున్నారు. మరో కథ 'మెటిల్డా'. ఆమె భర్త ముసలి పులి అని మాత్రమే చెబుతాడు కథకుడు. అతని అనుమానం, పర్యవసానాలు ఈ కథ సారాంశం.

మూడవ కథ ఇంగ్లీషు మూలం దొరకని 'సంస్కర్త హృదయం'. ప్రొఫెసర్ రంగనాథయ్యరు వేశ్యా సంస్కరణ గురించి తాపత్రయపడుతుంటాడు. అతని ప్రభావంతో ఒక శిష్యుడు సరళ అనే వేశ్యకు సన్నిహితం కావడంపై కాలేజీలో దుమారం రేగుతుంది. ఆమెను కలుసుకుని మంచి మార్గంలోకి మరల్చాలనుకుంటాడు. సంస్కరించుకోవడమంటే పెళ్లి కోసం ఎవరో ఒకరిని కట్టుకుని బానిసనై పడి వుండాలా? మీరు చేసుకుంటారా? చెప్పండి' అని అడిగిన ఆమె ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోగా, తనే ఆకర్షితుడవుతాడు. ఈ దశలో అందరి అపహాస్యానికి గురై అర్ధరాత్రి రాజీనామా చేసి, ఊరు వదలిపోతాడు. సంస్కర్తల పరిమితులు చెప్పే ఈ కథలోనూ రంగనాథయ్యరు కన్యాశుల్కంలోని సౌజన్యారావునే తలపిస్తాడు.

పెద్ద మసీదు కథ చాలా చిన్నదే. మనుషులు మనుగడ కోసమే ఏ అవతారమైనా ఎత్తుతారని చెబుతుంది. 'మీ పేరేమిటి' (దేవుడు చేసిన మనుషుల్లారా మనుషులు చేసిన దేవుళ్ళారా మీ పేరేమిటి అని పూర్తిపేరు) కథ హిందూ మతంలోనే శైవ వైష్ణవ వైషమ్యాలను చూపిస్తుంది. వందేళ్ల కిందటే మసీదులు, మందిరాలు, మతాల శాఖల సవాళ్లనూ, సమస్యలనూ గురజాడ ఎంత బాగా పట్టుకున్నాడో చూస్తే ఆశ్చర్యం కలగక మానదు. బౌద్ధం నిష్క్రమించడం భారతదేశానికి ఆత్మహత్యా సదృశ్యమైందని ఆయన డైరీలో రాశాడు.

కవిగా నాటకకర్తగా సంస్కర్తగా వ్యవహారిక భాషా ఉద్యమ నేతగా సుపరిచితుడైన గురజాడ విద్యా రంగంలోనూ, శాసన పరిశోధనల ద్వారా చరిత్ర నిర్మించడంలోనూ చేసిన కృషి చాలా మందికి తెలియదు. గురజాడ జీవితంలో అంతగా గుర్తింపు నోచని మరొక పార్శ్వం పత్రికా రచయితగా ఆయన పాత్ర. అప్పుడప్పుడే విస్తరిస్తున్న పత్రికలను ఆయన చాలా ఆసక్తిగా అనుసరించేవారు. లేఖలు, డైరీలలో అనేక పత్రికల ప్రస్తావన వస్తుంది. తను స్వయంగా ప్రకాశిక అనే పత్రిక నడిపినట్టు ఒకచోట రాశారు. "పాతికేళ్ళ క్రితం విజయనగరంలో నేను ఒక పత్రికను నెలకొల్పాను. దానికి సంపాదకుడను నేనే. పేరు ప్రకాశిక' అని 1911లో రెండున్నర దశాబ్దాల తర్వాత తెలియబర్చారు.

'అడుగుజాడ గురజాడది. అది భావికి బాట/ మనలో వెధవాయిత్వం మరపించే పాట' అన్న శ్రీశ్రీ చరణాలు సుప్రసిద్ధాలు. గురజాడ భావాలకూ, సంస్కరణలకూ ఇప్పుడు గతం కన్నా ప్రాధాన్యత పెరిగింది. అందుకు దేశంలో వచ్చిన రాజకీయ, సామాజిక దుష్పరిణామాలు కూడా ఒక కారణం. ప్రపంచీకరణలో భాగంగా మత, మార్కెట్ తత్వాలు విజృంభించిన నేపథ్యం ఇందుకు ప్రధాన భూమిక. ఎప్పుడో తిరస్కరించిన ఛాందసాలు, మూఢ విశ్వాసాలు కొత్తగా వూపిరి పోసుకుంటున్నాయి. అన్నీ వేదాల్లో వున్నాయిష అనే అగ్నిహోత్రావధాన్లు కంప్యూటర్లలోంచే పుట్టుకొస్తున్నారు. ఇది వట్టి మాటలు కట్టిపెట్టి, దేశి సంపద పెంచే ప్రజల ఉపాధితో పాడిపంటలు పొంగిపొర్లే దారిలో గట్టి మేల్ తలపెట్టవలసిన తరుణం. మతాల వారి మంటలు పెట్టే మాటలు కట్టిపెట్టి, చెట్టపట్టాల్ పట్టుకుని దేశస్తులందరు నడవాల్సిన సమయం. వాస్తు విన్యాసాలు అధికారార్భాటంతో యజ్ఞయాగాలూ, అసహన దహనాలూ విరమించవలసిన సమయం. గురజాడ ఎలాంటి శషభిషలు లేకుండా ఛాందసాన్ని తిరస్కరించాడు. ఇప్పుడు మరోసారి గురజాడను తలచుకోవడం ఇలాంటి వాటిని చక్కదిద్దడానికి, వెనక్కు కొట్టడానికి దోహదపడుతుంది.

(తెలకపల్లి రవి రచన 'యుగస్వరం' నుంచి)

గురజాడ స్మృతి చిహ్నాలను పరిరక్షించాలి!

చరిత్ర సృష్టించిన పెద్దల స్మృతి చిహ్నాలను, భవనాలను రక్షించుకోవడం అనేది ఒక నాగరిక సమాజానికి చాలా ముఖ్యమైన అంశం. సాంస్కృతిక వారసత్వం, గుర్తింపు మాత్రమే కాకుండా గతానికి వారధిని నిర్మిస్తాయి. తెలుగువారిని ఆధునికతవైపు నడిపించిన గురజాడ మనకు నిత్య స్మరణీయుడు. ఎంతో దార్శనికత కలిగిన ఆయన రచనల్లోని ఆధునిక దృక్పథాలను ప్రజల్లో విరివిగా ప్రచారం చేయాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని పలు సాహిత్య సాంస్కృతిక సంఘాలు ఈ కింది డిమాండ్లు చేస్తున్నాయి.. 1. **గురజాడ స్మారక భవనాన్ని అభివృద్ధి చేయాలి. పరిరక్షించాలి. 2. గురజాడ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి. 3. గురజాడ 'దేశభక్తి' గేయాన్ని విద్యాసంస్థల్లో ప్రార్థనా గీతంగా ప్రవేశపెట్టాలి. 4. గురజాడ పేరిట సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని విజయనగరంలో ఏర్పాటు చేయాలి.**



30న విజయనగరంలో సాహిత్యోత్సవం

మహాకవి గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 30వ తేదీ ఆదివారం విజయనగరంలో గురజాడ సాహిత్యోత్సవం జరుగుతుంది. ఉదయం 8 గంటలకు గురజాడ విగ్రహం నుంచి జిల్లా పరిషత్తు హాలు వరకూ గురజాడ గౌరవయాత్ర జరుగుతుంది. 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో 'గురజాడ రచనలు – ప్రాసంగికత'పై నాలుగు సదస్సులు జరగనున్నాయి. అవి : 1. గురజాడ ప్రవచించిన దేశభక్తి, 2. ప్రముఖుల స్మారక భవనాలు, చిహ్నాల పరిరక్షణ – ఆవశ్యకత, 3. గురజాడ స్త్రీ పాత్రల ఔన్నత్యం, 4. కన్యాశుల్కం నాటకం – సామాజిక ప్రయోజనం అనే అంశాలపై సాహిత్య గోష్ఠులు జరుగుతాయి. ఈ సదస్సుల్లో వరుసగా తెలకపల్లి రవి, అట్టాడ అప్పలనాయుడు, గంటేడ గౌరునాయుడు, డా. మక్కెన శ్రీనివాస్, చీకటి దివాకర్, రమణ ప్రభాత్; ఈమని రాణీశర్మ, ప్రొ. కెఎస్ చలం, ఎంవిఎస్ శర్మ, తవ్వా శ్రీనివాస్, జి.మురళీధర్; పిఎ దేవి, కత్తి పద్మ, రెహానా, డా.జి.సన్యాసమ్మ, రమా గీతాదేవి, ఎం.సుశీల, డా. లెక్కల చిన్నారి; ప్రొ. మేడిపల్లి రవికుమార్, కె.లక్ష్మణరావు, వి.లక్ష్మణరెడ్డి, డా.ఎంవిఎస్ వెంకట్రావు, మల్లిపురం జగదీష్, సత్యనారాయుడు, కె.త్రిమూర్తులు పాల్గొంటారు.

గురజాడ గౌరవయాత్రలో పై ప్రముఖులతో పాటు మాజీ ఎంపీ డా. డివిజి శంకరరావు, డా. కె తిరుమల ప్రసాద్, డా. జెసి నాయుడు, డా. యార్లగడ్డ బాబూరావు, డా. ఎం.వెంకటేశ్వరరావు, డా. విఎస్ ప్రసాద్, రొంగలి పోతన్న, పెద్దింటి అప్పారావు, కెఆర్‌డి ప్రసాదరావు, ఎస్–ఎస్ఎస్ రాజు, భీశెట్టి బాబ్జీ తదితరులు పాల్గొంటారు. సాహిత్య అభిమానులు, గురజాడ ప్రేమికులు అందరికీ స్వాగతం. జనవిజ్ఞానవేదిక, సాహితీ స్రవంతితో పాటు 60కి పైగా సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక రంగాలకు చెందిన సంస్థల ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరుగుతుంది.

గురజాడ– కొలకలూరి

"మోయలేనన్ని గ్రంథాలు నీ సోదరులు రాయవచ్చు. కానీ లెక్కలేనన్ని ఆలోచనల్ని నువ్వొక్కడివే కలిగించావు. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగుదేశం ఉన్నంతకాలం నువ్వు చిరంజీవివి. మేం ఇప్పుడు పీలుస్తూ వుంది నువ్వు వదలిన గాలి"

(కొలకలూరి: గురజాడ అడుగుజాడ– కులం – ధనం.1984)

గురజాడ అప్పారావు (1862–1915), కొలకలూరి ఇనాక్ (జ.1939)... ఈ ఇద్దరి మధ్య రెండు తరాల దూరం ఉంది. గురజాడ జీవితమంతా వలస పాలనకాలంలోనే గడిచిపోయింది. గురజాడ మరణించిన రెండున్నర దశాబ్దాలకు కొలకలూరి పుట్టారు. గురజాడ మరణించినాక జీవిస్తున్న కాలంలో కొలకలూరి పుట్టారు. కొలకలూరి వలసపాలన ముగింపు దశలో పుట్టి, వలసానంతర కాలంలో జీవిస్తున్నారు. ఒకరు ఉత్తరాంధ్ర రచయిత కాగా, మరొకరు మధ్యాంధ్ర రచయిత. గురజాడ రచనల ద్వారానే కొలకలూరికి పరిచయం. ఈ ఇద్దరి సాంఘిక నేపథ్యం ఒక్కటి కాదు. గురజాడది ఆధిపత్య కులం కాగా, కొలకలూరిది తొక్కి వేయబడిన కులం. నిచ్చెన మెట్ల వ్యవస్థలో గురజాడ పైమెట్టు మీదా, కొలకలూరి అడుగు మెట్టు మీద నిలబడ్డవారు. గురజాడ కాలం నాటికి ఆధునిక భారతం ఆవిర్భవిస్తున్నది. కొలకలూరి కాలంలో ఆధునిక భారతం విస్తరిస్తున్నది. మాట్లాడలేనివారి పక్షాన, మాట్లాడగలిగినవారు మాట్లాడడం ఒక సామాజిక బాధ్యతగా భావింపబడినకాలం గురజాడది. ఒకనాడు మాట్లాడే అవకాశం లేనివాళ్ళు మాట్లాడే వీలు చిక్కిన కాలం కొలకలూరిది. ఇన్ని తేడాలు ఈ యిద్దరి మధ్య ఉన్నా, వీళ్ళ సాహిత్యంలో మనకు ఆశ్చర్యకరంగా సాదృశ్యాలు కూడా కనిపిస్తాయి. అదెలా సాధ్యమైంది?

గురజాడ నాటికి అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు కొలకలూరి కాలానికి కూడా యథాతథంగా గానీ, రూపం మార్చుకొని గానీ కొనసాగుతూనే ఉన్నాయి. ఆ సమస్యలే ఈ ఇద్దరినీ కలిపాయి. గురజాడ సాహిత్యంలో కుల వివక్ష, జెండర్ వివక్ష, మత సంఘర్షణ, తాత్విక మౌఢ్యం ప్రధాన సమస్యలు. గురజాడ కాలం నాటికి దేశభక్తి అనే భావన కొత్తగా పుట్టింది. వీటన్నింటి మీదా గురజాడ రచనలు చేశారు. ఇవన్నీ కొలకలూరి సాహిత్యంలో కూడా యథాతథంగా గానీ, రూపం మార్చుకుని గానీ వస్తువులయ్యాయి. ఈ యిద్దరికీ వాళ్ళ సమకాలపు సామాజిక వాస్తవికతే సాహిత్య వస్తువు. గురజాడ సాహిత్యానికి కొలకలూరి సాహిత్యం ఒక కొనసాగింపు, ఒక విస్తరణ కావడానికి కారణం మన సమాజం చాలా మారుతున్నా, మారకుండా మిగిలిపోయిన ప్రధాన సమస్యలే. ఇప్పటి మన భాషలో కుల వివక్ష దగ్గర గురజాడ సానుభూతి రచయిత. కొలకలూరి స్వానుభవ రచయిత. అందుకే కులసమస్య గురజాడలో లీలగా కనిపించి, కొలకలూరి సాహిత్యంలో విరాడ్రూపం ధరించింది. జెండర్ వివక్ష దగ్గర ఇద్దరూ సానుభూతి రచయితలే. మత సంఘర్షణ, తాత్వికమౌఢ్యం, దేశభక్తి దగ్గర ఇద్దరిదీ విమర్శనాత్మక నిబద్ధతే.

ప్రాచీనకాలంలోనే పాల్కురికి సోమన, తాళ్ళపాక అన్నమయ్య, వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వాళ్ళు కుల వివక్షను తీవ్రంగా ప్రతిఘటించారు. ఆధునిక కాలంలో 1909లో 'మాలవాండ్రపాట', 'ఎవ్వారు ఎక్కువ ఎట్టాగు మాకంటె' అని ప్రశ్నించింది. 1910లో గురజాడ కులవ్యవస్థ పైన విమర్శ పెట్టారు. 'ముత్యాలసరములు' కవితలో–

"కలిసి మెసలిన యంతమాత్రనె
కలుగబోదీ యైకమత్యము
మాలమాదిగ కన్నెనెవతినో తగులుకొనరాదో!" అని కవి భార్య దెప్పి పొడుస్తుంది. దానికి సమాధానంగా "లవణరాజుకల" కవితలో వర్ణధర్మ పరిరక్షణ చేయవలసిన రాజుకు, ఒక మాల అమ్మాయికి ప్రేమ వివాహం, వర్ణాంతర వివాహం చేశారు గురజాడ. ఈ కవితలో వర్ణధర్మంలోని అమానుష తత్వాన్ని విమర్శించిన రాజు, దానిని చరిత్రలో జరిగిన తప్పుగా భావించి "వర్ణధర్మమధర్మ ధర్మంబె" అని ప్రకటించాడు. ఇందుకోసం ఏడు చరణాలు కేటాయించారు గురజాడ. 1910 నాటికి అదొక విప్లవం. ఆతర్వాత హేలావతి, మాతృమందిరం, నిరుద్ధ భారతం, మాలపల్లి, గబ్బిలం వంటి అనేక రచనలు కుల వివక్షను, అస్పృశ్యతను నిరసించాయి. స్వాతంత్ర్యానంతరం కొలకలూరి ఊరబావి, ఆకలి, పశ్చాద్భూమి వంటి కథల్లో, నవలల్లో, కులం– ధనం వంటి కావ్యాల్లో కులవ్యవస్థలోని అమానుష తత్వాన్ని విస్తృత కాన్వాసు మీద విమర్శకు పెట్టారు.

"హరిజనుడు అధికుడైతే అవమానం
హరిజనుడు అధికుడైతే మరణం" అని కొలకలూరి దళితుల దుస్థితిని చిత్రించారు. గురజాడ వర్ణవ్యవస్థ దుర్మార్గాలకు వర్ణాంతర వివాహాన్ని పరిష్కారంగా చూపిస్తే, కొలకలూరి కులవ్యవస్థ నిర్మూలించే పరిష్కారం చెప్పారు.

"కులం శవం వర్ణవ్యవస్థ కాటిలో కాలాలి
బ్రాహ్మణత్వం కాటికాపరి దీన్ని తగలబెట్టాలి"

కులవ్యవస్థను సృష్టించిన వాళ్ళే దానిని నిర్మూలించాలి అని కొలకలూరి తీర్పునిచ్చారు. గురజాడ, కొలకలూరి ఇద్దరూ సమస్యను సృష్టించిన వాళ్ళే దానిని నిర్మూలించాలని తీర్పునివ్వడం గుర్తించాల్సిన అంశం. గురజాడ వర్ణాంతర వివాహం జరపగా, కొలకలూరి వర్ణాంతర వివాహం పేరు మీద జరుగుతున్న ఆధిపత్యం, మోసాలను దళిత మహిళ తిప్పికొట్టినట్లు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగిన వాస్తవిక సంఘటనను వస్తువుగా చేసుకొని 'విపర్యయం' కథ రాశారు.

గురజాడ మానవ సంబంధాలు ప్రేమ పునాదిగా ఏర్పడాలని, వాటి మధ్య కుల, మత, ధన ప్రమేయం ఉండరాదని అభిప్రాయపడ్డారు. 'కాసులు' కవితలో 'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును' అన్నారు. ఒంగోలు ముని సుబ్రహ్మణ్యంకు రాసిన లేఖలో The real love that deserves to be idolised is love of man అని పేర్కొన్నారు. అప్పటి సంప్రదాయ కుటుంబాల్లో ప్రేమ రాహిత్యాన్ని ఆయన వాస్తవిక దక్పథంతో ఆవిష్కరించారు. ఒక దళితుడు ఎదురైతే ఆలింగనం చేసుకోని వ్యక్తి మనిషెలా అవుతాడు? అన్నది ఆయన ప్రశ్న. కొలకలూరి మానవ సంబంధాల మధ్య కులమతాలు దూరి నాశనం చేస్తున్న తీరును తన సాహిత్య మంతా విమర్శనాత్మకంగా చిత్రించారు. 'అస్పృశ్యగంగ" వంటి కథలు ఇందుకు ప్రతీకలు. కొలకలూరి కూడా మానవ సంబంధాల్లో ప్రేమ రాహిత్యం అల్లుకుపోవడం పట్ల ఆవేదన పడ్డారు. కొన్ని ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. 'ప్రేమ ప్రాతిపదిక మీద బతికే సమాజం, వ్యవస్థ ఏరోజు పుడతాయి?' అన్నది ఆయన ప్రశ్న.

"లోకమంతా ప్రేమై/ హృదయ మంతా దయై ఉంటేతప్ప
ఈ జీవితాలకు మోక్షం లేదు...
ప్రేమిస్తే గుండె పండుతుంది
ద్వేషిస్తే మండుతుంది" అన్నది ఆయన చేసిన సిద్ధాంతం.

గురజాడ 'ముత్యాలసరములు' కవితలో ప్రకృతి పరిణామాలను చూచి భయపడవలసిన అవసరం లేదని ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారు. తోకచుక్క కనబడడం ప్రమాదకరం కాదనీ, అది మనకు దూరపుబంధువని, 78 ఏళ్ళకు ఒకసారి మనల్ని పలకరించి పోవడానికి ఆకాశంలో కనిపిస్తుందని ఆయన మానవీయంగా ప్రకృతిని వ్యాఖ్యానించారు. గతంలో వేమన, వీరబ్రహ్మంల బాటలో విగ్రహారాధనను 'మనిషి' కవితలో విమర్శించారు. 'మీ పేరేమిట", 'పెద్ద మసీదు' కథల్లో మతంలోని డొల్లను బహిర్గతం చేశారు. విగ్రహారాధనతో సంబంధం లేని బౌద్ధాన్ని గురజాడ ఆలింగనం చేసుకున్నారు. కొంతవరకు క్రైస్తవాన్ని ప్రేమ, కరుణ దృష్టులతో ఆమోదించారు. కొలకలూరి, గురజాడ బాటలోనే మానవవాదం వినిపించారు .

"ప్రకృతిని జయించే మనిషి/ పరాభవం పొందరాదు
భవిష్యత్తును శాసించే మనిషి/ ప్రకృతికి ఓడిపోరాదు" అన్నారు కొలకలూరి. మానవవాద ప్రచారమే ఆధునిక రచయితల కర్తవ్యం.

మత నియమాలు ఆచరణ సాధ్యాలు కావని గురజాడ అభిప్రాయం. తాత్విక మౌఢ్యానికి ఆయన వ్యతిరేకి. ఆయన మానవవాది, మానవతావాది. అనేక మతాలున్నప్పుడు అన్ని మతాల వాళ్ళు కలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. మత సామరస్యానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. 'మీపేరేమిటి?', 'పెద్ద మసీదు' కథల లోను, 'కన్యాశుల్కం' నాటకంలోను ఆయన మతం మీద విమర్శ పెట్టారు.

"చెట్టాపట్టాల్ పట్టుకొని దే/ శస్థులంతా నడువవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు/ మతములన్నీ మెలగవలెనోయి
మతము వేరైతేను ఏమోయి?/ మనసులొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగి లోకమున రాణించునోయి." అని

ఆయన ఒక ప్రబోధాత్మక సిద్ధాంతం చేశారు. ప్రజలు అలా ఉంటే దేశమనే దొడ్డ వక్షం ప్రేమలనే పూలెత్తుతాయి అని అభిప్రాయ పడ్డారు. కొలకలూరి కూడా మానవ ప్రేమకు మతం అడ్డంగా ఉందనే అభిప్రాయపడ్డారు.

"ఈమతం భయానికి ఆలయమే గాని
మనిషి విజయానికి దేవాలయం కాదు"
"మతం మలినం నిలవని/ బంగారం కావాలి భారతం" అని గురజాడ పద్ధతిలోనే ఆలోచించారు.

ఇటీవల 150వ వార్షికోత్సవం జరుపుకున్న బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమకాలం నుండి మనదేశానికి ఆరాధ్య గేయంగా ఉంది. గురజాడ అప్పారావు రాసిన "దేశమును ప్రేమించుమన్నా" (తర్వాతి కాలంలో ఇది దేశభక్తి అయింది) అనే కవిత దేశాన్ని ప్రేమించడమంటే కొత్త అర్థం చెప్పింది. దేశాభిమానాన్ని భౌగోళిక విశేషాల నుండి, మతం నుండి మరల్చి, మనిషి వైపు, దేశాభివృద్ధి వైపు తిప్పింది. గురజాడ తెలుగు కవి గనుక ఆయన వాయిస్‌కు జాతీయస్థాయి దక్కలేదు. గురజాడ దేశాభిమానాన్ని సామాన్యుడి దష్టికోణం నుంచి ప్రదర్శించారు.

"తిండిగలిగితె కండగలదోయి/ కండగలవాడేను మనిషోయి
ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయి?"

ఇదీ గురజాడ సామాన్యుల పక్షం వహించి ప్రదర్శించిన దేశాభిమానం. తిండిలేనివారు మన సమాజంలో దళిత బహుజనులే అత్యధికులు కదా! అంటే గురజాడ దేశాభిమానాన్ని వాళ్ళ వైపు నుండి ప్రదర్శించారు. కొలకలూరి తిండి లేని వర్గానికి చెందిన రచయిత. ఆయన మామూలు పద్ధతిలో ఆలోచిస్తే తన దేశాన్ని విమర్శించాలి, ధిక్కరించాలి. కానీ ఆయన అలా చేయలేదు. ఆయన గురజాడ మార్గం పట్టారు.

"భూషించినా దూషించినా
స్వాగతం పలికినా వీడ్కోలు పలికినా
సన్మానించినా ఏడ్పించినా
నా యీ దేశాన్ని ప్రేమిస్తున్నాను" అని ప్రకటించారు.

దేశాభిమానం విషయంలో గురజాడ, కొలకలూరీల మధ్య ఇలాంటి సామ్యాలు చాలా ఉన్నాయి. అనేక ఉద్యమాలు, భావజాలాలు మధ్యన తెలుగు సాహిత్యం చాలా భేదాలను, తేడాలను సమకూర్చుకున్నట్లు కనిపిస్తున్నా, అంతర్గతంగా కొన్ని సాదృశ్యాలు కూడా కనిపిస్తాయి, జాగ్రత్తగా పరిశీలిస్తే. గురజాడ, కొలకలూరిల మధ్య అలాంటి సాదృశ్యాలను అధ్యయనం చేయవచ్చు.

– రాచపాళెం చంద్రశేఖర రెడ్డి
94402 22117

విశ్వశ్రీ ఉగాది కథల పోటీ

తిరుపతికి చెందిన విశ్వశ్రీ సాహితీ సమాఖ్య, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో 2026 ఉగాది తెలుగు కథల పోటీ నిర్వహిస్తోంది. మొదటి బహుమతి రూ. 5116, రెండవ బహుమతి రూ.3116, మూడవ బహుమతి రూ.2116, ఐదు కథలకు కన్సొలేషన్ బహుమతులు రూ.1116 బహుమతులను అందజేస్తారు. బహుమతి కథలతో పాటు మరికొన్ని కథలతో (మొత్తం 25) సంకలనం ముద్రిస్తారు. కథలను ఎ4 సైజులో మూడు పుటలు మించకుండా సాఫ్ట్ కాపీ రూపంలో డిసెంబరు 31, 2025లోగా పంపించాలి. కథతో హామీపత్రం జతచేయాలి. కథలకు వస్తు నిర్దేశం ఏమీ లేదు. అయితే అవి మత, కుల, భాష, ప్రాంత విభేదాలు, ఇతరుల మనోభావాలను ఇబ్బంది పెట్టేవిగా ఉండకూడదు. కథలు పంపాల్సిన ఈ మెయిల్ ఐడి.. viswasrikadha2025@gmail.com

– ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు
విశ్వశ్రీ సాహితీ సమాఖ్య

ధీరజ్ కోట్ల పురస్కారాలు - 2025

ప్రముఖ సాహితీ విశ్లేషకులు ఎన్.రవి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ధీరజ్‌కోట్ల పురస్కారాలు – 2025 ఎంపికలో ఎమ్బీఎస్ ప్రసాద్ రచించిన 'వశీకరణం' కథా సంపుటికి రూ.10 వేల ప్రథమ బహుమతి లభించింది. రూ.1,116 ద్వితీయ బహుమతులకి నల్లరేగడి నేలల్లో (పాలగిరి విశ్వప్రసాద్), పంకజం పదనిసలు (స్వరాజ్య పద్మజ కుందుర్తి), గారడీవాడు (మునిసురేష్ పిళ్లె), ఆలీబాబా అనేక దొంగలు (దేశరాజు), మౌనం ఎరుపు (బి.మురళీధర్), వెల్చేరు చంద్రశేఖర్ కథలు (వెల్చేరు చంద్రశేఖర్), నాతి చరామి (గొర్తి వాణి శ్రీనివాస్) కథా సంపుటాలు ఎంపికయ్యాయి. రూ.3000 విశిష్ట పురస్కారానికి టిఎస్‌ఏ కష్ణమూర్తి; రూ.1,116ల యువ రచయిత పురస్కారానికి దొండపాటి కష్ణ (రాతి గుండెల్లో నీళ్లు), బాల సాహిత్య పురస్కారానికి వాసుకి నూచెర్ల (తింగరి కథలు), ఆత్మీయ పురస్కారానికి కేతు పద్మమ్మ (అమ్మ మనసు) ఎంపికయ్యారు. ఈ పోటీ కోసం తమ కథా సంపుటాలను పంపినవారిని సభాముఖంగా గౌరవించడంతోపాటు, ఆయా పుస్తకాల ధరలను రచయితలకు చెల్లించడం జరుగుతుంది. పోటీకి వచ్చిన అన్ని కథా సంపుటాలపై సమీక్షలతో పుస్తకం వెలువడుతుంది.

– పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి
పుట్టంరాజు బుల్లెయ్య,రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్,

ఉమ్మడిశెట్టి అవార్డు -2025 కోసం విజ్ఞప్తి

38వ ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు – 2025 పరిశీలన కోసం కవులు తమ కవితా సంపుటాలు పంపవల్సిందిగా కోరుతున్నాం. 2025లో ప్రచురితమైనకవితా సంపుటాలను 10–01– 2026లోగా పంపుకోవాలి. ఎంపికైన ఉత్తమ కవితా సంపుటికి రూ.5 వేల నగదు, షీల్డ్‌తో కవికి సన్మానం ఉంటుంది. చిరునామా : డా.రాధేయ ,ఛైర్మన్, ఉమ్మడిశెట్టి లిటరరీ ట్రస్ట్, అనంతపురం – 515001. మొబైల్ నెం. 99851 71411.

– డా.రాధేయ

విజయ్ పర్యటన పునఃప్రారంభం

చెన్నై : సుమారు రెండు నెలల తరువాత టివికె వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ తన పర్యటన పునఃప్రారంభించారు. ఆదివారం చెన్నైలోని సుంగువర్చతిరంలోని ఒక ప్రైవేట్ కళాశాల ఇండోర్ సమావేశంలో కాంచీపురం నుంచి వచ్చిన మద్దతుదారులను ఉద్దేశించి విజయ్ మాట్లాడారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని, వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. తమ పార్టీకి సైద్ధాంతిక నిబద్ధత ఉందని అన్నారు. అధికార డిఎంకె దోపిడీదారుల సిండికేట్ అని వ్యాఖ్యానించారు.

Paper Publication
[Substituted Service]
FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/823/2024 **12.11.2025**

Canara Bank (e-Syndicate Bank), Siddhartha Nagar Branch, Vijayawada, Krishna District
Versus
Sri. Vedala Venkateswara Rao & others

To,
(CD-1) Sri. Vedala Venkateswara Rao, S/o Sri. Narayana, 5th Floor, Kusuma Complex, Madhu Chowk, Moghalrajpuram, Vijayawada, Krishna District..

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/341/2021 an amount of **Rs. 2,78,19,578.34 Ps (Rupees two crore seventy eight lakhs nineteen thousand five hundred seventy eight and thirty four paisa only)** along with pendentellite and future interest @ 13% p.a compounded with half yearly rests from the date of application i.e. 03.02.2021 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 12th November 2025)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

Paper Publication
[Substituted Service]
FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/463/2023 **12.11.2025**

Canara Bank, Iron Centre Branch, Vijayawada, Krishna District
Versus
Smt. Tamma Varalakshmi & another

To,
(CD-1) Smt. Tamma Varalakshmi, W/o Sri. T Sankara Reddy, H No. 3-594, Near Ayyappa Temple, Opp-Suzuki Showroom, Undavalli Centre, Undavalli Rural, Guntur District.
(CD-2) Sri. T Sankara Reddy, H No. 3-594, Near Ayyappa Temple, Opp-Suzuki Showroom, Undavalli Centre, Undavalli Rural, Guntur District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/905/2019 an amount of **Rs. 35,25,238.52 Ps (Rupees thirty five lakhs twenty five thousand two hundred thirty eight and fifty two paisa only)** (i.e Rs. 24,74,716.52 Ps together with interest @ 10.70% p.a and Rs. 10,50,522/- together with interest @ 11.95% p.a) minus Rs. 20,92,000/- (realized by the Bank as per the Sale Certificate dated 25.05.2022) along with pendentellite and future interest compounded with quarterly rests from the date of application i.e. 27.09.2019 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 12th November 2025)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.,
HO : విశాఖపట్నం, మచిలీపట్నం బ్రాంచ్, #7/473, గొడుగుపేట, మచిలీపట్నం-521001, కృష్ణా జిల్లా. ఫోన్: 08672-220154
TRUST - GROWTH

అనుబంధం [IV] **స్వాధీనత ప్రకటన**
(రూల్ 8(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన ODP **లోన్ నెం: 1017024000003** క్రింద **తేదీ.31-08-2025 నాటికి రూ.2,14,19,563/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + తేదీ.01.09.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : 1) లీలా సాయిరాం ఫిల్లింగ్ స్టేషన్ ప్రొప్రయిటర్: శ్రీమతి. జల్దు మాధురి, భర్త: జె. కళ్యాణరామ,** బైపాస్ రోడ్డు, ఆర్.ఎస్. నెం.359, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా మరియు **హామీదారులు: 2) శ్రీ. జల్దు కళ్యాణరామ, తండ్రి: రామారావు,** డి.నెం.15/156, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. **3) శ్రీ రఘురామ కౌశిక్, తండ్రి: జె. కళ్యాణ రామ,** డి.నెం. 15/156, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. **4) ఎ. జల్దు రామ కాశ్యప్, తండ్రి: జె. కళ్యాణరామ,** డి.నెం. 15/156, మాచవరం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. **5) శ్రీ. విన్నకోట శ్రీనివాస రెడ్డి, తండ్రి: సాయి ప్రసాద్,** డి.నెం. 13/193, నిజాంపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా వారిని కోరుతూ **తేదీ.12.09.2025** న **డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు/హామీదారులు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్సు యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేదీ.18.11.2025** న దిగువ వివరించిన ఆస్తిపై స్వాధీనత తీసుకొన్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేదీ.31-08-2025 నాటికి రూ.2,14,19,563/- (అక్షరాల రెండు కోట్ల పద్నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + తేదీ.01.09.2025** నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు (తదుపరి చెల్లింపులు ఏమైనా ఉన్నచో తీసివేయబడి) **ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్., మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 (8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తుల వివరములు

రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం.5260/2010, తేదీ: 18.09.2010 ప్రకారం :
షెడ్యూలు 1): కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, మచిలీపట్నం టౌన్, ఈడేపల్లి, మాచవరం, వార్డు నెం.15, సమీప డి.నెం.15/155, ఆర్.ఎస్. నెం. 359 నందు 1004 చ॥గ॥ లేదా 839.34 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. ఆస్తి యజమాని: శ్రీమతి. జల్దు మాధురి, భర్త: జె. కళ్యాణరామ మరియు ఆస్తికి హద్దులు: **తూర్పు:** దాతకు చెందిన ఆస్తి - 65.0 అ॥, **దక్షిణం:** ఆర్.ఎస్. నెం 359 లోని మెస్సర్స్. శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ భూమి - 139.0 అ॥, **పడమర:** లేఅవుటు రోడ్డు - 65.0 అ॥, **ఉత్తరం:** గ్రహీతకు చెందిన ఆస్తి - 139.0 అ॥.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.9367/2012, తేదీ: 19.12.2012 ప్రకారం :
షెడ్యూలు 2): కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, మచిలీపట్నం టౌన్, జవ్వారుపేట, వార్డు నెం.6 (పాత వార్డు నెం.12), డి.నెం.6/4,6/5 నందు 295 చ॥గ॥ లేదా 246.62 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలం (డాబా ఇంటిని తొలిగించిన తర్వాత). ఆస్తి యజమాని: శ్రీమతి. జల్దు మాధురి, భర్త: జె. కళ్యాణరామ. మరియు ఆస్తికి హద్దులు: **తూర్పు:** మున్సిపల్ రోడ్డువైపుగా షెడ్యూలు ఆస్తి ప్రహరీ గోడ - 104.0 అ॥, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు - 25.6 అ॥, **పడమర:** జల్దు సాయి ప్రసన్న గారి స్థలం - 104.0 అ॥, **ఉత్తరం:** సయ్యద్ బాజీ స్థలం వైపుగా షెడ్యూలు ఆస్తి యొక్క ప్రహరీ గోడ - 25.6 అ॥.

రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6493/2015, తేదీ: 31.07.2015 ప్రకారం :
షెడ్యూలు 3): కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, మచిలీపట్నం టౌన్, ఖాలేఖాన్‌పేట, వార్డు నెం.1, డి.నెం.1/128-1 (పాత డి.నెం. 1/128), ఆర్.ఎస్. నెం. 224 నందు 448 చ॥గ॥ లేదా 374.58 చ॥మీ॥ విస్తీర్ణంలోని జి+1 ఆర్‌సిసి బిల్డింగ్. ఆస్తి యజమాని: శ్రీమతి. జల్దు మాధురి, భర్త: జె. కళ్యాణరామ. మరియు ఆస్తికి హద్దులు: **తూర్పు:** రాజ వీధి - 41.3 అ॥, **దక్షిణం:** ఎన్. దుర్గా ప్రసాద్ స్థలంవైపుగా షెడ్యూలు ఆస్తి యొక్క ప్రహరీ గోడ - 97.9 అ॥, **పడమర:** జి. తాతారావు స్థలంవైపుగా షెడ్యూలు ఆస్తి యొక్క ప్రహరీ గోడ - 41.3 అ॥, **ఉత్తరం:** కె ధర్మారావు స్థలం వైపుగా షెడ్యూలు ఆస్తి యొక్క ప్రహరీ గోడ - 97.9 అ॥.

తేదీ : 18.11.2025
స్థలం : మచిలీపట్నం
సం/- అధీకృత అధికారి
ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా

సముద్రంలో తేలియాడే కృత్రిమ ద్వీపం

- చైనాలో ప్రపంచంలోనే మొట్టమొదటి నిర్మాణం
- అణు పేలుళ్లను తట్టుకునేలా రూపకల్పన
- 2028 నాటికి సిద్ధంచేసేలా కసరత్తు

బీజింగ్ : నూతన ఆవిష్కరణలతో దూసుకుపోతున్న చైనా మరో వినూత్న ప్రయోగానికి నాందిపలికింది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సముద్రంలో తేలియాడే కృత్రిమ ద్వీపం నిర్మాణానికి సిద్ధమైంది. ఈ ద్వీపం అణు పేలుళ్లను తట్టుకునేలా రూపకల్పన చేస్తోంది. సముద్రం మధ్యలో ద్వీపాలు సర్వసాధారణం. కానీ చైనా డిజైన్ చేసిన ఈ ద్వీపం 125 అడుగుల పొడవు, 279 అడుగుల వెడల్పుతో, 78,000 టన్నుల బరువుతో అత్యంత బలమైన పెను తుఫానులను తట్టుకునేవిధంగా నిర్మించనుంది. సముద్రజలాల మట్టానికి 45 మీటర్ల ఎత్తులో ఉండేవిధంగా డిజైన్ చేశారు. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ (ఎస్‌సిఎంపి) నివేదిక ప్రకారం.. అణు విస్ఫోటనాన్ని తట్టుకునేలా ప్రపంచంలోనే మొట్టమొదటి తేలియాడే కృత్రిమ ద్వీపాన్ని చైనా నిర్మిస్తోంది. సెమీ-సబ్‌మెర్సిబుల్ ప్లాట్‌ఫామ్ కలిగి ఉండి, దీర్ఘకాలిక లోతైన సముద్ర పరిశోధనలకు అనువుగా రూపొందించబడింది. ఇది 2028లో వినియోగంలోకి వస్తుందని భావిస్తున్నారు.

ఎన్నో ప్రత్యేకతలు..

ఈ కృత్రిమ ద్వీపంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాధారణ నౌక కంటే 15 నాట్ల వేగంతో ప్రయాణిస్తుంది. దీనిలో 300 మందికిపైగా నాలుగు నెలలపాటు సకల సౌకర్యాలతో ఉండొచ్చు. అణుబాంబులతో వచ్చే షాక్ వేవ్‌లను, తుఫాన్లను తట్టుకునేవిధంగా ప్రత్యేకమైన మెటామెటీరియల్స్‌తో 'శాండ్‌విచ్ బల్క్‌హెడ్' రూపంలో నిర్మించనున్నారు. దీర్ఘకాలం సముద్రంలో సేవలందించే విధంగా తయారుచేయనున్నారు. ఇది సముద్ర లోతుల్లో దాగి ఉన్న ఖనిజాలను గుర్తించగలదు. సముద్రగర్భంలో దాగి ఉన్న రహస్యాలను గుట్టువిప్పనుంది. సైన్యానికి కమాండ్ సెంటర్‌గా, శత్రు కదలికలను గుర్తించే నిఘా కేంద్రంగా కూడా పని చేయనుంది. ఈ ద్వీపం 2028 నాటికి అందుబాటులోకి వస్తే చైనా బ్లూ ఎకానమీ, వాతావరణ మార్పుల అధ్యయనంలో , సముద్ర పరిశోధనలో మరింత ముందుకు వెళ్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

గీత దాటితే తీవ్ర పరిణామాలు

- జపాన్ ప్రధాని.. 'తైవాన్' వ్యాఖ్యలపై చైనా ఆగ్రహం

బీజింగ్ : జపాన్ ప్రధాన మంత్రి సనే తకైచి తైవాన్ గురించి చేసిన వ్యాఖ్యలపై చైనా హెచ్చరించింది.. గత వారం తకైచి జపాన్ పార్లమెంటులో మాట్లాడుతూ 'తైవాన్‌పై చైనా దాడి చేస్తే జపాన్ మనుగడకు ముప్పు కలుగుతుంది. తమ సైన్యం జోక్యం చేసుకుంటుందని' ప్రకటించారు. దీనిపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మాట్లాడుతూ జపాన్ ప్రధాని వ్యాఖ్యలు "దిగ్భ్రాంతికరమైనవి " అని ఖండించారు. తైవాన్ విషయం తమ అంతర్గత వ్యవహారమని పునరుద్ఘాటించారు. దీనిపై జపాన్ తమ పరిధిదాటి వ్యవహరిస్తుందని, రెడ్‌లైన్ దాటారంటూ విమర్శించారు.. ఇది తైవాన్‌పై జపాన్ సాంప్రదాయకంగా ఉండే వైఖరికి భిన్నంగా ఉందని, ద్వైపాక్షిక సంబంధాలకు విఘాతమని పేర్కొన్నారు.. జపాన్ తైవాన్‌పై బహిరంగంగా తప్పుడు సంకేతాన్ని పంపుతోందన్నారు. . జపాన్ ఈ మార్గంలో కొనసాగితే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తకైచి వ్యాఖ్యలు దౌత్యపరమైన ఉద్రిక్తతలను పెంచాయి. జపాన్‌కు వ్యతిరేకంగా వ్యాపార, వాణిజ్య పరిమితులు వంటి చర్యలకు చైనా సిద్ధపడుతుంది.. ఈ వివాదాన్ని చైనా ఐక్యరాజ్యసమితిలో కూడా లేవనెత్తింది. జపాన్ తైవాన్‌లో సైనికంగా జోక్యం చేసుకుంటే " ఘోరమైన ఓటమి " ఎదుర్కోవాల్సి వస్తుందని మరోసారి హెచ్చరించింది. మరోవైపు చైనా ఆరోపణలను ఆమోదయోగ్యం కాదని జపాన్ తోసిపుచ్చింది. కాని ప్రధాని తకైచి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోలేదు. ఈ వ్యాఖ్యల దుమారం చైనా, జపాన్ సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని, ప్రాంతీయ భద్రతా ఆందోళనలను పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

భారత్‌లోకి సింధ్ ! : రాజ్‌నాథ్

న్యూఢిల్లీ : ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న సింధ్ ఏదో ఒక రోజు భారత్‌లో మళ్లీ కలవవచ్చునని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో ఆదివారం సింధీ కమ్యూనిటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'సింధ్ భౌగోళికంగా ప్రసుత్తం భారతదేశంలో భాగం కానప్పటికీ, అది భారతదేశ నాగరిక వారసత్వంలో అంతర్భాగంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. 'భౌగోళిక విషయానికొస్తే, సరిహద్దులు మారవచ్చు. ఎవరికి తెలుసు, రేపు సింధ్ మళ్ళీ భారతదేశానికి తిరిగి రావచ్చు' అని అన్నారు. ఇటీవల కాలంలో ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి నేతలు తరచూ హిందూ మతం, దేశ విభజన తదితర అంశాలపై వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల దృష్టిని సమస్యల నుంచి మళ్లించేందుకే ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.

సీలేరులో షూటింగ్ సందడి

ప్రజాశక్తి- సీలేరు (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి మండలం సీలేరులో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. మజిలీ, నిన్నుకోరి సినిమాలకు దర్శకత్వం వహించిన శివ నిర్మాణ దర్శకత్వంలో మైత్రి మూవీ బ్యానర్‌పై రవితేజ హీరోగా సాయికుమార్ తదితర నటులతో రూపుదిద్దుకుంటున్న కొత్తసినిమా చిత్రీకరణ సోమవారం ప్రారంభం కానుంది. సీలేరు గ్రామదేవత మారెమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో షూటింగ్ కోసం అయ్యప్ప ఆలయం సెట్ వేస్తున్నారు. దీంతో, సీలేరులో షూటింగ్ సందడి నెలకొంది. ఎపి జెన్‌కో ఇండోర్ స్టేడియం వద్ద షూటింగ్ కోసం సినిమా థియేటర్ సెట్ డిజైన్‌కు రూపకల్పన చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం హీరో రవితేజ, సాయికుమార్, హీరోయిన్ ఇతర నటులు చేరుకుంటారని సోమవారం ఉదయం మారమ్మ అమ్మవారి ఆలయం వద్ద ముహూర్తపు షాట్‌ను చిత్రీకరిస్తారని యూనిట్ వర్గాలు తెలిపాయి. దీంతో, సీలేరులో ఎపి జెన్‌కో గెస్ట్ హౌస్‌తో పాటు లాడ్జీలు సినిమా కళాకారులతో నిండిపోయాయి.

హెచ్ -1 బీ వీసా రుసుం పెంపుతో..

విదేశీ శిక్షణ పొందిన వైద్యులకు కష్టకాలం

- దాదాపు నాలుగోవంతు వాళ్లే..

న్యూయార్క్: ట్రంప్ నిర్ణయాలతో గందరగోళపరిస్థితి నెలకోంది. హెచ్ -1 బీ వీసా రుసుం పెంపుతో అమెరికా వైద్య సిబ్బందిలో ఉన్న దాదాపు నాలుగో వంతు మంది ఉన్న శిక్షణ పొందిన విదేశీ వైద్యుల్లో అయోమయ పరిస్థితి కనిపిస్తోంది..గతంలో..అమెరికాలో పనిచేయడానికి వైద్యుల వీసాను స్పాన్సర్ చేయడానికి ఆస్పత్రులు సుమారు రు.ఐదు లక్షలు చెల్లించాల్సి ఉండేది. కానీ ఇప్పుడు ఒక్కో వైద్యుడికి రూ. 90 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దీనిపై హౌ ఇమ్మిగ్రెంట్ ఫిజిషియన్స్ చేంజ్డ్ యూఎస్ హెల్త్‌కేర్ అనే పుస్తక రచయిత , అసోసియేట్ ప్రొఫెసర్ ఎరామ్ ఆలం ప్రకారం.. ఇది ఊహించని భారమేనని చెప్పారు. ముఖ్యంగా యూఎస్‌లోని అనేక ఆస్పత్రులు ఈ అదనపు ఖర్చులను భరించకపోవచ్చని, అందువల్ల తమ వైద్యవృత్తిని వదిలి వెళ్ళవలసి వస్తుందని వివరించారు. లక్షలాది మంది అమెరికన్లకు సంరక్షణ అందించడంలో వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ, అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధిక రుసుముల నుంచి వైద్యులను మినహాయించాలని న్యాయస్థానాల్లో పిటిషన్ దాఖలు చేసింది. అమెరికన్ వైద్యానికి వలస వైద్యులు వెన్నెముకగా మారారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు , వనరులు తక్కువగా ఉన్న పట్టణ సమాజలలో ఉన్నారని ఆలం అన్నారు. ఈ వైద్యులు తరచుగా అమెరికన్ శిక్షణ పొందిన వైద్యులు నివారించే అంతరాలను పూర్తిస్తారు, అవసరమైన చోట సంరక్షణ అందిస్తారు, అని హార్వర్డ్ గెజిట్ నివేదించింది. ఎందుకంటే అమెరికన్ శిక్షణ పొందిన వైద్యులు సాధారణంగా ఎక్కువ లాభదాయకమైన లేదా ప్రతిష్టాత్మకమైన పదవులను ఇష్టపడతారు.

నేడు, యునైటెడ్ స్టేట్స్‌లో 200,000 నుంచి 300,000 మంది విదేశీ వైద్యులు ఉన్నారు, వీరిలో చాలామంది ప్రాథమిక సంరక్షణ లేదా తక్కువ లాభదాయకమైన ప్రత్యేకతలను అభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది భారతదేశం, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, ఇటీవల నైజీరియా నుంచి వలస వైద్యులు వచ్చారు. చాలా మంది గ్రామీణ ఆస్పత్రులలో పనిచేస్తున్నారు.

అక్కడ వైద్య సిబ్బందిలో వలస వైద్యులు 100 శాతం ఉండవచ్చు.తొలి వలస వైద్యులు తరచుగా సామాజికంగా, సాంస్కృతికంగా ఒంటరిగా ఉన్నట్టు భావించారని ఆలం అన్నారు. అయితే దశాబ్దాలుగా, ముఖ్యంగా దక్షిణాసియా వైద్యులు వైద్యం , ప్రజా జీవితంలో ముఖ్యమైన వైద్య సేవకులుగా మారారు, వలస వైద్యులు అమెరికా ఆరోగ్య సంరక్షణకు చాలా అవసరమని, కానీ ఈ వైద్యులు వలస వెళ్ళినప్పుడు వారి స్వదేశాలు వైద్య ప్రతిభను కోల్పోతాయని ఆలం అన్నారు. చాలా మంది స్థానిక పన్ను చెల్లింపుదారుల డబ్బుతో శిక్షణ పొందుతారు, ఇది యుఎస్ వైద్యుల అంతరాన్ని పరిష్కరించడంలో సహాయపడుతున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కొరతను సృష్టిస్తుంది.విదేశాల నుంచి వైద్యులను దిగుమతి చేసుకోవడంపై ఆధారపడకుండా, ప్రపంచవ్యాప్తంగా వైద్య నైపుణ్యాన్ని పంచుకునేలా తగినంత మంది వైద్యులకు శిక్షణ ఇవ్వడం , ఉత్పత్తి చేయడంలో అమెరికా పెట్టుబడి పెట్టాలని ఆలం అన్నారు.

అక్రమంగా తరలిస్తున్న తాబేళ్ల పట్టివేత

ప్రజాశక్తి - మోతుగూడెం (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం లక్కవరం రేంజ్‌లో అటవీశాఖ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 248 తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో 230 తాబేళ్లు బతికి ఉన్నాయి. 18 చనిపోయాయి. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయకుమార్ ఫారెస్ట్ సిబ్బంది, రావులపాలెం నుంచి ఒడిశా వెళ్తున్న ఆటోను తనిఖీ చేసి వీటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.

motilal oswal
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబాయి-400 025.
Email :hfquery@motilaloaswal.com. **CIN Number:- U65923MH2013PLC248741**

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("ది రూల్స్") మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("ది యాక్ట్") యొక్క నిబంధనల క్రింద
దిగువసంతకందారు అయిన మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి సెక్షన్ 13(12) క్రింద సదరు రూల్ యొక్క రూల్ 3తో చదువుతూ అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న రుణ మొత్తంను నోటీసు అందిన 60 రోజుల లోపు తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు) ను పిలువడమైనది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు(ల) సేవలను తప్పించుకుంటున్నారని/అని దిగువసంతకందారు సహేతుకంగా విశ్వసిస్తారు, కాబట్టి నిబంధనల ప్రకారం అఫిక్స్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సర్వీస్ అమలు చేయబడుతోంది. డిమాండ్ నోటీసు(ల) లోని విషయాలు ఇక్కడ క్రింద ఇవ్వబడ్డాయి:

క్ర.సం	రుణ ఒప్పంద నెం./	రుణగ్రహీత(ల) /సహ-రుణగ్రహీత(ల) /హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్థిరాస్తి వివరణ
1.	LXMOVIJAYW1121-220611603 & LXMO-HOF5525-260812901	శ్రీ జయ లక్ష్మి భార్గవి బిత్ర, వెంకట రామణమ్మ యంగల, వెంకట రామణమ్మ యంగల, వినయ్ జానకిరామ్ చలవాడి	11-11-2025 & Rs. 24,00,577/-	ఫ్లాట్‌నం.1, కొలత 21.41 చ.మీ.ల సైట్ మొత్తం విస్తీర్ణత 153.66 చ.గ.లు, ప్లింత్ ఏరియా, 600 చ.అ.లు, సాధారణ ఏరియా మరియు 20 చ.అ.ల ద్విచక్ర వాహన పార్కింగ్, ఎన్.టి.ఎస్ నం 303, పాత మునిసిపల్ వార్డ్ నం.19, ప్రస్తుత మునిసిపల్ వార్డు నం.29/3, రెవెన్యూ వార్డు నం 10, బ్లాక్ నం.8, పాత మూల్యాంకనం నం.27059. కొత్త మూల్యాంకనం నం.236230, సాయి నిలయం, వార్డు నం 23, చౌదర్యపేట, కృష్ణలంక, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. సరిహద్దులు:-తూర్పు:-మునిసిపల్ రోడ్డు, పడమర:-కొసరాజు బసవరాణయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం:-కొసరాజు బసవరాణయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, దక్షిణం:- కొసరాజు బసవరాణయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి,
2.	LXMOVIJAYW5423-240700836	శ్రీనివాసరావు ముదిమి, లక్ష్మి తిరుపతమ్మ ముదిమి	11-11-2025 & Rs. 6,98,191/-	విస్తీర్ణత 98.8 చ.గ.లు లేదా 82.59 చ.మీ.ల రెసిడెన్షియల్ సైట్ ప్లింత్ ఏరియా తో కలిపి 460 చ.మీ.లు అన్ని దీనికి అనుబంధంగా ఉన్న మూల్యాంకనం మరియు ఫిక్చర్‌ల యొక్క అన్ని హక్కులతో డోర్ నం: 14-147 మూల్యాంకనం నం.5755, రూ.నం.80/3, అవనిగడ్డ, గ్రామ పంచాయతీ మరియు మండలం, హనుమాన్ గుడి దగ్గర తిప్పపాలెం ఆంధ్రప్రదేశ్- 521121. తూర్పు:-కొరుకొండ నాగమల్లేశ్వరి సైట్, పడమర:-పంచాయతీ రోడ్డు, ఉత్తరం:-రాజనాల కృష్ణవేణి స్థలం, దక్షిణం:- పంచాయతీ రోడ్డు

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు ఖర్చులతో పాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని సూచించారు. ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన స్థిరాస్తి/ఆస్తి (లు) సురక్షిత ఆస్తికి వ్యతిరేకంగా రుణగ్రహీత(లు) పొందే రుణ సదుపాయం సురక్షిత రుణమని రుణగ్రహీత(లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్దేశిత సమయం లోగా తమ బాధ్యతలను పూర్తిగా చెల్లించడంలో విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ అసెట్స్(ల)ని స్వాధీనం చేసుకోవడానికి ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ అన్నీ హక్కులను వినియోగించుకోవడానికి అర్హత కలిగి ఉంటుంది, విక్రయం ద్వారా లేదా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు చెల్లింపును గ్రహించడం ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాదు. అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తి(ల)ని **అటాచ్ మరియు/లేదా సీల్** చేయడానికి కూడా ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ కి అధికారం ఉంది. సెక్యూర్డ్ అసెట్(ల) విక్రయం తర్వాత, ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ కి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ కి ఉంది. ఈ పరిహారం ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ కి ఏ ఇతర చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.
అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను రీడీమ్ చేయడానికి మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి సంబంధించి, రుణగ్రహీతల దృష్టిని చట్టంలోని సెక్షన్ 13(8)కి ఆహ్వానించారు. దీని ద్వారా రుణగ్రహీత(లు) సురక్షిత ఆస్తి(లు)ని తొలగించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షిత ఆస్తి(ల) ద్వారా బదిలీ చేయకుండా నిరోధించబడతారు/నిషేధించబడ్డారు. ఎమ్‌ఓహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువసంతకందారు వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువసంతకందారు నుండి దానిని సేకరించవచ్చు.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 24.11.2025
సం/- అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

motilal oswal
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమతుల్లా సయాని రోడ్, ఎస్‌టి డిపో ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025.
Email : hfquery@motilaloaswal.com. **CIN Number :- U65923MH2013PLC248741**

ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తు(ల) అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, **మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు తాకట్టుపెట్టిన దిగువ పేర్కొన్న స్థిరాస్తిని దిగువ పేర్కొనబడిన వివరాల ప్రకారం వెబ్‌సైట్: motilaloswalhf.com ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూల్ 8& 9 తో చదవగల SARFAESI చట్టం నియమాలను అనుసరించి దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చుల రికవరీ కొరకు **"ఆన్‌లైన్-వేలం"** ద్వారా **"ఎక్కడ ఎలా మరియు అక్కడ అలాగే" మరియు ఉన్నది ఉన్నట్లు'** ప్రాతిపదికన విక్రయించబడును.

తేదీ: 17-12-2025 ఉ.11:00 నుండి మ.02:00 వరకు (15 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపులతో)

క్ర సం.	రుణగ్రహీతలు/హామీదారులు/ రుణ ఖాతా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తాలు	స్థిరాస్తికి సంబంధించిన వివరణ	రిజర్వు ధర, ఈఎండి & ఈఎండి దాఖలుచేయుటకు చివరి తేదీ
1.	LAN: LXVIJ03419-200074941 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: పెంటేల సురేష్, సహ-రుణగ్రహీత: పెంటేల అనూష	09-07-2024 & రూ:21,11,557/- (రూపాయలు ఇరవై ఒక లక్షలపదకొండు వేల ఐదు వందల యాభై ఏడు మాత్రమే)	డోర్ నెం.8-108, ఆర్ఎస్ నెం.662/2, రైతుపేట, నందిగామ, ఆర్ఎస్ నెం:662/2 0 0, ఓల్డ్ పవర్ ఆఫీస్ దగ్గర 521185, నందిగామ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.2200000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే) ఈఎండి: రూ. 220000/- (రూపాయలు రెండు లక్షల ఇరవై వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ:16-12-2025
2.	LAN: LXGUN04119-200075801 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: పోరుమల్ల శివనాగేశ్వర రావు, సహ-రుణగ్రహీత: పోరుముల్ల నాగ రాధిక	17-03-2025 & రూ:643060/- (రూపాయలు ఆరు లక్షల నలభై మూడు వేల అరవై మాత్రమే)	సర్వే నెం.34/2, అసెస్‌మెంట్ నెం.57-143/4, మింజుమలే ఎస్క్వా 80 ఎస్ ఫ్లేస్, పాత మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.57-143/4, గోరంట్ల, రామాల యం టెంపుల్ దగ్గర, గుంటూరు, అసెస్ మెంట్ నెం.135176, డోర్ నెం.8-144ఆర్‌సిసి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522034	రిజర్వ్ ధర: రూ.704530/- (రూపాయలు ఏడు లక్షల నాలుగు వేల ఐదు వందల ముప్పై మాత్రమే) ఈఎండి: : రూ.70453/- డెబ్బై వేల నాలుగు వందల యాభై మూడు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ:16-12-2025
3	LAN: LXVIJ00317-180054186 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: శివనాగమణి యనమందల, సహ-రుణగ్రహీత: రాజేశ్వరి యలమందల	20-07-2021 & రూ:2463354/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల అరవై మూడు వేల మూడు వందల యాభై నాలుగు మాత్రమే)	ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్ 1 & ఎస్ఎఫ్2, రెండవ అంతస్తు, ఆర్ఎస్ నెం. 121/6, విజయ్ దుర్గా రెసిడెన్సీ, రామవరప్పాడు గ్రామ పంచాయతీ, విజయవాడ, రూరల్ (మం), కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108	రిజర్వ్ ధర: రూ.2700000/- (రూపాయలు ఇరవై ఏడు లక్షలు మాత్రమే) ఈఎండి: రూ. 270000/- (రూపాయలు రెండు లక్షల డెబ్బై వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
4.	LAN: LXGUN00417-180067409 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: ఆదినారాయణ పోటూరి, సహ-రుణగ్రహీత: లక్ష్మి కత్తెర	17-03-2025 & రూ:1053867/- (రూపాయలు పది లక్షల యాభై మూడు వేల ఎనిమిది వందల అరవై ఏడు మాత్రమే)	డోర్ నెం.149 5-34వ మింజుమలే, అసెస్‌మెంట్ నెం.564, గొల్లపాడు గ్రామకంఠం, శ్రీ సీతారామ స్వామి దేవాలయం దగ్గర, గొల్లపాడుగ్రామ పంచాయతీ, ముప్పాళ్ల మండలం, గుంటూరు జిల్లా 0 0 522408, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.1100000/- (రూపాయలు పదకొండు లక్షలు మాత్రమే) ఈఎండి : రూ. 110000/- (రూపాయలు ఒకలక్ష పది వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
5.	LAN: LXVIJ00118-190072298 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: శ్రీ కర్రా శ్రీను, సహ-రుణగ్రహీత: శ్రీమతి కర్రా శైలజ	06-09-2024 & రూ:1036473/- (రూపాయలు పది లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల డెబ్బై మూడు మాత్రమే)	డోర్ నెం.2-63, ఆర్ ఎస్ నెం.613/1, మేడూరు పంచాయతీ పమిడిముక్కల మండలం, 0 0 ఎస్‌బిఐ దగ్గర 521247, కృష్ణా, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.1100000/- (రూపాయలు ఒక లక్ష పది వేలు మాత్రమే) ఈఎండి : రూ.110000/- (రూపాయలు ఒక లక్ష పది వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
6.	LAN: LXVIJ00417-180051177 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: బాపనపల్లి సుబ్బారావు, సహ-రుణగ్రహీత: బాపనపల్లి వాణి	13-11-2024 & రూ:2271137/- (రూపాయలు ఇరవై రెండు లక్షల డెబ్బై ఒక వేల ఒకవంద ముప్పై ఏడు మాత్రమే)	ఆర్ఎస్ నెం.235, వార్డ్ నెం.5, డోర్ నెం.5 378/ బి, మంగళగిరి, గుంటూరు జిల్లా, రామాలయం ఆలయం 0 0 మంగళగిరి- 522503, గుంటూరు, ఆంధ్రప్రదేశ్	రిజర్వ్ ధర: రూ.2058551/- (రూపాయలు ఇరవై లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల యాభై ఒకటి మాత్రమే) ఈఎండి : రూ.205855.1/- (రూపాయి రెండు లక్షల ఐదు వేల ఎనిమిది వందల యాభై ఐదు-పది పైసలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
7.	LAN: LXGUN00417-180068252 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: కుంబా శివ నాగేశ్వరరావు, సహ-రుణగ్రహీత: కుంబా బాజమ్మ	11-01-2024 & రూ: 1075122/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఐదు వేల ఒకవంద ఇరవై రెండు మాత్రమే)	డోర్ నెం.357/ఏ2బి, బ్లాక్ నెం.3, ఎడ్లపాడు గ్రామం, ఎడ్లపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522233	రిజర్వ్ ధర: రూ.1138252/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల యాభై రెండు మాత్రమే) ఈఎండి: రూ.113825/- (రూపాయలు ఒక లక్ష పదమూడు వేల ఎనిమిది వందల ఇరవై ఐదు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
10	LAN: LXMOVIJAYW921-220626750 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: నాగరాజు అంగిరేకుల, సహ-రుణగ్రహీత: పార్వతి అంగిరేకుల	13-11-2024 & రూ: 1886060/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై ఆరు వేల అరవై మాత్రమే)	అసెస్‌మెంట్ నెం.1174, సర్వే నెం.60-4, పెరకలపూడి గ్రామ పంచాయతీ, దుగ్గిరాల మండలం 0 0 జెడ్‌పిహెచ్ హైస్కూల్ దగ్గర 522305 గుంటూరు, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.1696064/- (రూపాయలు పదహారు లక్షల తొంభై ఆరు వేల అరవై నాలుగు మాత్రమే) ఈఎండి : రూ.169606.4/- (రూపాయలు ఒక లక్ష అరవై తొమ్మిది వేల ఆరు వందల ఆరు- నలభై పైసలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
11	LAN: LXMOVIJAYW5222-230644074 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: ప్రసాద్ బేతపూడి, సహ-రుణగ్రహీత: రమా సుందరి బేతపూడి	07-11-2024 & రూ: 1855995/- (రూపాయలు పద్దెనిమిది లక్షల యాభై ఐదు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మాత్రమే)	రెండవ అంతస్తు, ఫ్లాట్ ఎస్ఎఫ్- 2, శ్రీ లక్ష్మి ఎన్‌క్లేవ్, ఎల్‌పి నెం.9/1997, ఫ్లాట్ నెం.23, ఆర్ఎస్ నెం. 95/1, గొల్లపూడిగ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా, 0 0 ల్యాంకో టౌన్‌షిప్ దగ్గర 521225, కృష్ణా, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.1695680/- (రూపాయలు పదహారు లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల ఎనభై మాత్రమే) ఈఎండి: రూ.169568/- (రూపాయలు ఒక లక్ష అరవై తొమ్మిది వేల ఐదు వందల అరవై ఎనిమిది మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
12	LAN: LXMOVIJAYW722-230661330 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: బాల కిషోర్ తాటవర్తి, సహ-రుణగ్రహీత: నాగ సత్యవతి యెండూరి	10-07-2024 & రూ: 2521675/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై ఒక వేల ఆరు వందల డెబ్బై ఐదు మాత్రమే)	డోర్ నెం.8-244, ఫ్లాట్ నెం.టి2, మూడవ అంతస్తు, రామచంద్ర హైట్స్, తాతయ్య గారి బజార్, కాటూరు రోడ్, సర్వే నెం.592, వుయ్యూరు నగర పంచాయతీ, వుయ్యూరు మండలం, 0 0 వుయ్యూరు 521165 కృష్ణా, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.2900000/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు మాత్రమే) ఈఎండి: రూ.290000/- (రూపాయలు రెండు లక్షల తొంభై వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
14	LAN: LXMOVIJAYW5223-240685031 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: మమత బత్తుల, సహ-రుణగ్రహీత: ప్రసాద్ బాబు పదర్తి	13-11-2024 & రూ: 2631148/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై ఒక వేల నలభై ఎనిమిది మాత్రమే)	డోర్ నెం:17-23-75, వంగర సుందర్ రావు వీధి, మున్సిపల్ వార్డ్ నెం.16, ప్రస్తుత వార్డు నెం.48, రెవెన్యూ వార్డ్ నెం.8, బ్లాక్ నెం.14, ఎన్.టి.ఎస్. నెం.441, పాత అసెస్‌మెంట్ నెం.12769, కొత్త అసెస్‌మెంట్ నెం.104671, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.1073043072, పెజ్జోనిపేట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్	రిజర్వ్ ధర: రూ.2600000/- (రూపాయలు ఇరవై ఆరు లక్షలు మాత్రమే) ఈఎండి: రూ.260000/- (రూపాయలు రెండు లక్షల అరవై వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
15	LAN: LXMOVIJAYW5523- బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: తిరుమల రావు కొల్లాటి, సహ-రుణగ్రహీత: మణి కొల్లాటి	18-11-2024 & రూ:3361149/- (రూపాయలు ముప్పై మూడు లక్షల అరవై ఒక వేల ఒకవంద నలభై తొమ్మిది మాత్రమే)	డోర్ దగ్గర. నెం: 43-106/1 - 58 సెకండ్‌ఫ్లోర్ ఫ్లాట్. నెం. 306 N & B టవర్స్ "సర్వే నెం. 13/2 ఇన్ నందమూరి నగర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ 0 0 HP పెట్రోల్ బంక్ దగ్గర, కృష్ణా -520003 ఆంధ్రప్రదేశ్	రిజర్వ్ ధర: రూ.3233385/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల ఎనభై ఐదు మాత్రమే) ఈఎండి: రూ.323339/- (రూపాయలు మూడు లక్షల ఇరవై మూడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
16	LAN: LXMOGUNTUR5523-240691384 బ్రాంచ్: గుంటూరు రుణగ్రహీత: శ్రీను పల్లపు, సహ-రుణగ్రహీత: సీతమ్మ పల్లపు	10-07-2024 & రూ: 562250/- (రూపాయలు ఐదు లక్షల అరవై రెండు వేల రెండు వందల యాభై మాత్రమే)	డోర్ నెం:2-వీ199, అసెస్‌మెంట్ నెం.504, సర్వే నెం. 444, ఎడ్లపాడు గ్రామం, 0 0 ఎస్బిఐ ఎటిఎం దగ్గర 522233, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.600000/- (రూపాయలు ఆరు లక్షలు మాత్రమే) ఈఎండి : రూ.60000/- (రూపాయలు అరవై వేలు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
17	LAN: LXMOVIJAYW5523-240715636 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: పుల్లయ్య మీసాల, సహ-రుణగ్రహీత: ఎబ్సిబా మీసాల	10-03-2025 & రూ: 1072158/- (రూపాయలు పది లక్షల డెబ్బై రెండు వేల ఒకవంద యాభై ఎనిమిది మాత్రమే)	డోర్ నెం.3-89, అసెస్‌మెంట్ నెం.526, ఆర్.ఎస్. నెం.6-1ఎ, కీసరగ్రామ పంచాయతీ, కంచికచెర్ల మండలం, ఎన్టిఆర్ జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ దగ్గర, ఇతవరం 521183, కృష్ణ, ఆంధ్రప్రదేశ్.	రిజర్వ్ ధర: రూ.1130792/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై వేల ఏడు వందల తొంభై రెండు మాత్రమే) ఈఎండి: రూ.113079/- (రూపాయలు ఒక లక్ష పదమూడు వేల డెబ్బై తొమ్మిది మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025
19	LAN: LXMOVIJAYW5524-250727741 బ్రాంచ్: విజయవాడ రుణగ్రహీత: నాగ వీరబాబు గురజాపు, సహ -రుణగ్రహీత: తలుపులమ్మ గురజాపు	08-04-2025 & రూ: 2506428/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఆరు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది మాత్రమే)	డోర్ నెం: 1-149, అసెస్‌మెంట్ నెం.149, సర్వే నెం.92, చిరువోలు లంక రోడ్డు, మెళ్లమర్తిలంక గ్రామ పంచాయతీ, మోపిదేవి మండలం, దేవాలయం కృష్ణా జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్-521121 0 0, పంచాయతీ ఆఫీసు దగ్గర, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521121	రిజర్వ్ ధర: రూ.2575847/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల నలభై ఏడు మాత్రమే) ఈఎండి : రూ.257585/- (రూపాయలు రెండు లక్షల యాభై ఏడు వేల ఐదు వందల ఎనభై ఐదు మాత్రమే) ఈఎండి డిపాజిట్ చివరి తేదీ: 16-12-2025

ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులు:- వేలం అనునది బిడ్ పత్రం యొక్క తదుపరి నియమాలు & నిబంధనల ప్రకారం మరియు దానిలో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డరుదారులు బిడ్డింగ్ సమాచారం & సపోర్టు, ఇ-వేలంలో ఉంచబడిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు మరియు బిడ్‌ఫారం ఏదైతే ఆన్‌లైన్ దాఖలుచేయబడునో దాని మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ **ఆర్కా ఎమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వెబ్‌పోర్టల్: **https://www.auctionbazaar.com/** ను దర్శించండి. ఆసక్తిగల కొనుగోలుదారులు అదే పోర్టల్‌లో వేలం నియమ & నిబంధనలు మరియు ప్రక్రియ ద్వారా అనుసరించవచ్చు మరియు **బొప్పూరి నాగరాజు-7304997399 & పివిఆర్ సుబ్రహ్మణ్యం-9372705039** వారిని సంప్రదించవచ్చు, **పైన పేర్కొన్న వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న వివరాలు మరియు వారి సెంట్రలైజ్డ్ హెల్ప్ డెస్క్:** +91 83709 69696, ఇ-మెయిల్ ఐడి: **contact@auctionbazaar.com.**

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
తేదీ: 24-11-2025
సం/-అధీకృత అధికారి
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా పేరుగలది)

కలగా లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం

రాచేపల్లి వద్ద వృథాగా పరిశ్రమ • నిరుద్యోగుల ఆశలు ఆవిరి

మూతబడిన చెప్పుల పరిశ్రమ భవనం

ప్రజాశక్తి- శింగనమల (అనంతపురం జిల్లా)

అనంతపురం జిల్లా శింగనమల మండలం రాచేపల్లి వద్ద ఉన్న లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం ఓ కలగా మారింది. ప్రతి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ఈ ఫ్యాక్టరీ ప్రారంభం ప్రచార అస్త్రంగా మారుతోంది తప్ప, ఆచరణ రూపం దాల్చడం లేదని మండలవాసులు, నిరుద్యోగులు వాపోతున్నారు. రాచేపల్లి వద్ద సుమారు 45 ఎకరాల్లో 2,000లో అప్పటి ప్రభుత్వం లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. అప్పట్లో చెన్నైలో 15 మందికి, ఆ తర్వాత 2004-2008లో అనంతపురంలోని అంబేద్కర్ భవనంలో మరి కొంతమందికి శిక్షణ ఇచ్చారు.

2006-2008 మధ్యలో రాచేపల్లిలోని లెదర్ ఫ్యాక్టరీ భవనంలోనూ శిక్షణ పొందారు. వారిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ కులాలకు చెందిన సుమారు 1,500 మందికి వరకూ ఉన్నారు. ఇక్కడ లెదర్ చెప్పులు, లెదర్ బ్యాగులు, లెదర్ బెల్టులు తయారు చేసేవారు. ఆ తర్వాత పలు కారణాలతో నెలల వ్యవధిలోనే లెదర్ ఫ్యాక్టరీ మూతబడింది. దీంతో, మండలంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికితోడు ఫ్యాక్టరీ నిర్మాణానికి దాదాపు 45 మంది ఎస్‌సి రైతులు తమ భూములను ఇచ్చారు. ఫ్యాక్టరీ ప్రారంభం కాగానే నిర్వాసిత రైతు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని అప్పట్లో ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లెదర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలని మండల ప్రజలు, నిరుద్యోగులు, భూములు ఇచ్చిన రైతులు కోరుతున్నారు.

హామీ నిలబెట్టుకోని ప్రజాప్రతినిధులు

లెదర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోతున్నారు. సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఫ్యాక్టరీని పునఃప్రారంభించి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.

భాస్కర్, సిపిఎం జిల్లా నాయకులు

ఆశలు... అడియాశలు!

రాచేపల్లి వద్ద ఉన్న లెదర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం ఆశలు అడియాశలుగానే మారిపోతున్నాయి. ఇక్కడ ఉపాధి పొందవచ్చని నేను చెన్నై, అనంతపురంలో శిక్షణ తీసుకున్నా. లెదర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభిస్తే గ్రామంలోనే ఉపాధి కలుగుతుంది.

ఓబిలేసు, తరిమెల గ్రామం

భూములు తీసుకుని అన్యాయం చేశారు

రాచేపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన తోళ్ల పరిశ్రమకు ఎస్‌సిల భూములు తీసుకుని అన్యాయం చేశారు. భూములు ఇచ్చినందున పరిశ్రమలో ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, దాదాపు 45 మంది రైతులం భూములు ఇచ్చాం. ఫ్యాక్టరీ ప్రారంభించిన తర్వాత కొన్ని నెలలకే మూతవేసి తీవ్ర అన్యాయం చేశారు.

రైతు ఓబన్న, రాచేపల్లి గ్రామం

నలుగురు కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి- కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా)

కొమరాడ మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో నిధుల దుర్వినియోగంపై నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెన్షన్ వేటు పడింది. దాదాపు 40 లక్షల వరకు నిధులు దుర్వినియోగమైనట్లు గతంలో అనేక కథనాలు వెలుపడ్డాయి. దీనిపై ఆరు నెలల క్రితం జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపట్టగా, చర్యలు తీసుకోవడంలో జాప్యం చేశారు. ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించారు. గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, వైకుంఠరావు, గణపతితోపాటు ఇప్పుడున్న కార్యదర్శి నాగరాజు.. మొత్తం నలుగురిని శనివారం సాయంత్రం సస్పెండ్ చేశారు. 2021 నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు జరిగిన వివిధ నిధుల వినియోగంపై దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి నాగరాజు రూ.40 వేలు నిధులు దుర్వినియోగం చేసినట్లు అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ఎంపిడిఒ ఎస్.రమేష్ తెలిపారు.

అడవుల నుంచి ఆదివాసీల గెంటివేత

- రైతు కూలీ సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అభివృద్ధి పేరుతో అడవుల నుంచి ఆదివాసీలను, భూముల నుంచి రైతు, కూలీలను ప్రభుత్వం గెంట్టేస్తుందని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఎపి రైతు కూలీ సంఘం పిలుపునిచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ప్రజలపై కొనసాగుతోన్న ప్రభుత్వ నిర్బంధకాండను ఖండించింది. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ.. ఈ నెల 26న దేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని, అనంతరం జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని, అన్ని పంటలకూ మద్దతు ధర చట్టబద్ధత చేయాలని డిమాండ్ చేశారు. లేబర్‌కోడ్స్ రద్దు చేయాలని, ఛత్తీస్‌గడ్ అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసీ ప్రజలపై అక్రమ అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Finance
CIN:L65910MH1984PLC032639
రిజిస్టర్డు ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్క్, కామని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400 070, T+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం 4- స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ సంతకందారు **పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత/హామీదారులను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కంపెనీ యొక్క అధీకృతఅధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీచేయబడినది. రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడ మేమనగా, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్13 మరియు సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్**‌కు బకాయి మొత్తాలను మరియు దానిపై వడ్డీని చెల్లింపులు చేయుటకులోబడి ఉంటుంది.

క్ర సం.	రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ	డిమాండ్ నోటీసు తేది& మొత్తం	స్వాధీనతా తేది
1	యూని కోడ్: 10600001555 బ్రాంచ్ పేరు: గుంటూరు శేషగిరి బండ్రెడ్డి & వెంకటేశ్వర రావు బండ్రెడ్డి, నివాస చిరునామా: ఇంటి నెం.12, ఆర్ నెం.5, శ్రీ పిజి ఎంజిఆర్ స్ట్రీట్, షోలింగనల్లూర్, చెన్నై, కాంచీపురం, తమిళనాడు-600119. ఆఫీసు: చిరునామా: 602/3, షోల్లిగనల్లూర్, ఎల్కాట్ స్పెషల్ ఎకనామిక్ జోన్, మీ దవక్కం హై రోడ్, చెన్నై, కాంచీపురం, తమిళనాడు-600119	ప్లాట్ నెం.41, డోర్ నెం.161, ఎల్‌పి నెం.5/2018/జిఎన్‌టి ఆర్ఆర్ వెంచర్ & డెవలపర్స్ ఫేజ్-2, లింగాపురం దగ్గర, బలుసుపాడు గ్రామం, పెదకూరపాడు మండలం, గుంటూరు జిల్లా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522436. తూర్పు: ప్లాట్ నెం.44, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.42, దక్షిణం: ప్లాట్ నెం.40	24-Feb-25 For Rs. 10,43,301/-	19-Nov-2025
2	యూని కోడ్: 10600001140 బ్రాంచ్ పేరు: గుంటూరు సుధాకర్ గోడ & జీవిత గూడ నివాస చిరునామా: క్వార్టర్ నెం: 6, బ్లాక్ నెం.40, వ్యాస్ నగర్, పుప్పుల్‌గూడ పిఓ, మంచిరేవుల, రాజేంద్ర నగర్, ఏపీ పోలీస్ అకాడమీ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ - 500089	ఫ్లాట్ నెం.103, బ్లాక్ ఇ-శేషాద్రి, డోర్ నెం.578, గ్రౌండ్ ఫ్లోర్, తిరుమల గార్డెన్, పాత గుంటూరు, మానస సరోవరం పార్క్ దగ్గర, నందివెలుగు రోడ్, గుంటూరు, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522003. తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.	24-Mar-25 For Rs. 20,99,725/-	19-Nov-2025

ప్రదేశం: గుంటూరు
తేది: 24-11-2025
సం/- అధీకృత అధికారి, పిరామల్ ఫైనాన్స్ లిమిటెడ్

విద్యుత్ బస్సులను ఆర్‌టిసి నడిపేలా విధాన మార్పు చేయాలి

- నిధులు, సబ్సిడీలు, వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఆర్‌టిసికివ్వాలి
- ఆర్‌టిసిల రక్షణ కోసం ఐక్య పోరాటాలు
- చెన్నైలో జరిగిన ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ సదస్సు పిలుపు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

దేశంలోని మొత్తం 56 ఆర్‌టిసిలను ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికే కాలుష్య నియంత్రణ పేరుతో విద్యుత్ బస్సులను తీసుకొస్తున్నారని, ఈ విధానంలో మార్పులు చేసి ఆ బస్సులను కొనేందుకు, నిర్వహించేందుకు అవకాశమివ్వాలని, ఇందుకోసం ప్రజలను కలుపుకొని పోరాడాలని సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు సౌందర్ రాజన్ పిలుపునిచ్చారు. 'విద్యుత్ బస్‌ల విధానంలో మార్పులు చేయాలి - ఆర్‌టిసిలను రక్షించాలి' అనే అంశంపై చెన్నైలో ఆదివారం జరిగిన సదస్సులో ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జాతీయ అధ్యక్షులు ఆర్.కరుమలయన్ అధ్యక్షోపన్యాసం చేశారు. సదస్సులో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రభుత్వ వైఖరులు - ప్రజా రవాణాపై ప్రభావం గురించి ఆయన వివరించారు. ఎఐ ఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు, ఎస్‌టియు సెక్టార్ కమిటీ కన్వీనర్ అరుముగ్ నాయనార్ సదస్సు ముసాయిదాను ప్రవేశపెట్టారు. నేడు ఆర్‌టిసిలు, ఆర్‌టిసి కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు-పరిష్కారాలను ఆ ముసాయిదాలో వివరించారు. ఎఐఆర్‌టి డబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి, ఎస్‌టియు సెక్టార్ కమిటీ కో-కన్వీనర్ వి.ఎస్.రావు మాట్లాడుతూ విద్యుత్ బస్సుల ప్రభావం, వివిధ రాష్ట్రాల అనుభవాలను, నీతి ఆయోగ్ పత్రం గురించి వివరించారు. టిటిఎస్ఎఫ్ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎస్.నాగరాజన్, తమిళనాడు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెఎం.సెల్వరాజ్ ప్రసంగిస్తూ ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ప్రయత్నాన్ని అభినందిస్తూనే, భవిష్యత్తులో విద్యుత్ బస్సుల విధానంలో మార్పుల కోసం కలిసి పని చేస్తామని తెలిపారు. తొమ్మిది రాష్ట్రాల్లోని 19 ఆర్‌టిసిల నుంచి వంద మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరై చర్చల్లో పాల్గొని వారికి చెందిన ఆర్‌టిసిల్లోని పరిస్థితులను వివరించారు. కన్వీనర్ ప్రవేశపెట్టిన నివేదికను సదస్సు ఆమోదించింది. చర్చలను సమీక్షిస్తూ ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి జీవన్ షా ప్రసంగించారు.

ఈ సదస్సు పలు ఆందోళన కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది.

- విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేయాలని ప్రధానమంత్రికి, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలి.
- ట్రాన్స్‌పోర్ట్ అధికారుల కార్యాలయాల ముందు ధర్నాలు చేయాలి. (తేదీ తర్వాత నిర్ణయం చేసి తెలియచేస్తారు)
- అన్ని రూపాల్లో ప్రచారం విస్తృతం చేయాలి
- వినియోగదారుల నుంచి సంతకాలు సేకరించాలి.
- 2026 జనవరి 19న వ్యవసాయ, రైతు రంగాలతో కలిసి ఆందోళనలో పాల్గొనాలి.
- 2026 ఫిబ్రవరిలో ప్రదర్శనలు చేసి ఆయా రాష్ట్రాల గవర్నర్లకు వినతిపత్రం ఇవ్వాలి.

లక్ష్యసేన్.. గెలిచెన్

- ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ వశం

సిడ్నీ : భారత స్టార్ షట్లర్, వరల్డ్ నం.14 లక్ష్యసేన్ ఎట్టకేలకు ఈ సీజన్‌లో తొలి టైటిల్ సాధించాడు. ఆదివారం జరిగిన టైటిల్ పోరులో జపాన్ షట్లర్ యుషి టనకపై ఏడో సీడ్ లక్ష్యసేన్ 21-15, 21-11తో వరుస గేముల్లో గెలుపొందాడు. 38 నిమిషాల్లోనే ముగిసిన ఫైనల్లో లక్ష్యసేన్ అదరగొట్టాడు. 6-3తో దూకుడుగా ఆడిన లక్ష్యసేన్ విరామానికి ముందు కొన్ని పొరపాట్లు చేసినా.. వేగంగా సరిదిద్దుకున్నాడు. 13-9తో ముందంజ వేసిన లక్ష్యసేన్ అదే జోరులో తొలి గేమ్ నెగ్గాడు. రెండో గేమ్‌లో 10-6తో విరామ సమయానికి ఆరు పాయింట్ల ఆధిక్యంలో నిలిచిన లక్ష్యసేన్ సూపర్ షోతో అలవోకగా రెండో గేమ్‌తో పాటు టైటిల్‌ను దక్కించుకున్నాడు.

డిప్యూటీ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ (NSEL) కార్యాలయం, ముంబయి
2వ అంతస్తు, డి.డి.బిల్డింగ్, MPID-NSEL బ్రాంచ్, ఓల్డ్ కస్టమ్ హౌస్, ముంబయి-400001.
ఆన్‌లైన్ వేలం కోసం ప్రకటన

అమ్మకానికి నోటీసు
గౌరవనీయ సుప్రీం కోర్టు కమిటీ ఉత్వర్తు

గౌరవనీయ **సుప్రీం కోర్టు కమిటీ** (ఇకపై "ఎస్‌సిసి"గాసూచిస్తారు) ఆమోదించిన 14.09.2025 మరియు 03.11.2025 తేదీల నాటి ఉత్తర్వుల ప్రకారం, గౌరవ భారత సుప్రీంకోర్టు ఏర్పాటుచేసిన తేది.04.05.2022 నాటి రిట్‌పిటిషన్ (సివిల్) నెం.995/2019 నాటి ఉత్తర్వుల ద్వారా, దిగువ పేర్కొన్న అటాచ్‌చేసిన ఆస్తిని **"ఎక్కడ ఉందో అలాగే మరియు ఏదైనా ఉంటే"** అనే ప్రాతిపదికన **కాంపిటెంట్ అథారిటీ** (ఇకపై "సిఏ" అని పిలుస్తారు) ద్వారా ఇ-వేలం ద్వారా అమ్మకానికి సహాయం చేయడానికి **నీలామి ఆక్షనీర్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇకపై "ఏజెన్సీ" అని పిలుస్తారు) వారిని ఎస్‌సిసి నియమించింది.

సిఏ ఇందుమూలంగా ఉద్దేశించిన బిడ్డరుదారుల నుండి బిడ్లను ఆహ్వానిస్తుంది, అలాగే ఆస్తి అమ్మకం కోసం NEFT/RTGS ద్వారా చెల్లించాల్సిన ఆస్తి కోసం ధరావత్తుగా దిగువ పట్టికలో పేర్కొన్న విధంగా బిడ్ డిపాజిట్‌ను కూడా ఆహ్వానిస్తుంది:

క్ర. సం.	లొకేషన్	ఆస్తి వివరాలు	ఏరియా	రిజర్వ్ ధర (రూ.)	ధరావత్తు మొత్తం (రూ.)
1	తెలంగాణ హైదరాబాద్,	ఎంప్రెస్ కోర్ట్ ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004గా ప్రసిద్ధి చెందిన ఆస్తి 6-2-30/బి యొక్క ఫ్లాట్ నెం.203 (ఎస్‌ఎఫ్)	1,350 Sq.ft.	1,00,00,000	10,00,000
2	గుంటూరు, ఆంధ్రప్రదేశ్	ఫ్యాక్టరీ ఆర్.ఎస్.నెం.35/1, 35/2, 35/3, 31/4, 31/5, 36/1, 36/2, 36/3, 36/4, 39/1, 39/2, 39/3, 39/4, 39/5, 39/7 మరియు 39/8, మర్రిపాలెం, ఉన్నవ పంచాయతీ, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233, ఈ భూమిలో ఉన్న ఫ్యాక్టరీ మరియు ఇతర భవనాలు, ప్లాంట్ మరియు యంత్రాలతో పాటుగా	24 Acre, 45 cent I.e. 118338 sq.yrd	28,10,00,000	2,81,00,000
3	గుంటూరు, ఆంధ్రప్రదేశ్	ఆఫీస్ నెం.201, సాయి వెంకటేశ్వర టవర్స్, ఇంటి నెం. 26-3-233, 4/3, అశోక్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007	1200 sqft	54,00,000	5,40,000

ఈఎండి సమర్పించడానికి చివరి తేదీ: 17 డిసెంబర్, 2025 సా.5:00 గంటల వరకు
ఇ-వేలం తేదీ: 24 డిసెంబర్, 2025, మ.03:00గం.ల నుండి 04:00 గంటల వరకు

ఆసక్తిగల బిడ్డరుదారులు ఇ-వేలంలో పాల్గొనడానికి ఇందుమూలంగా ఆహ్వానించబడ్డారు. అమ్మకం మరియు వేలం షెడ్యూలుకు సంబంధించిన వివరణాత్మక నిబంధనలు & షరతులు వేలం పోర్టల్ : www.neelami.co.in లో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తిగల బిడ్డరుదారులు నమోదు చేసుకోవడానికి మరియు పాల్గొనడానికి పోర్టల్‌ను సందర్శించవచ్చు. ఏవైనా సహాయం లేదా ప్రశ్నల కోసం, ఉద్దేశించిన బిడ్డరుదారులు నీలామి ఆక్షనీర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను auction@neelami.co.in వద్ద ఈ-మెయిల్ ద్వారా లేదా +917045885490/91 నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చు.

స్థలం: ముంబయి
తేదీ: 24/11/2025
డిప్యూటీ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ (NSEL), ముంబయి

బ్యాటర్లు మెరిస్తేనే!

తీవ్ర ఒత్తిడిలో టీమ్ ఇండియా
దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 489/10
ముత్తుసామి సెంచరీ, రాణించిన యాన్సెన్
భారత్, దక్షిణాఫ్రికా రెండో టెస్టు రెండో రోజు

దక్షిణాఫ్రికా దంచికొట్టింది. ఆల్‌రౌండర్ ముత్తుసామి (109), టెయిలెండర్ మార్కో యాన్సెన్ (93) ఆఖర్లో అద్భుతం చేయటంతో గువహటి టెస్టులో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోరు చేసింది. తొలి రోజు సమవుజ్జీగా నిలిచిన భారత్.. రెండో రోజు ఆటలో తేలిపోయింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 9/0తో ఆడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకో 480 పరుగుల వెనుకంజలో నిలిచింది.

గువహటి : ఆల్‌రౌండర్ సెనురన్ ముత్తుసామి (109, 206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెరీర్ తొలి శతకంతో చెలరేగగా.. టెయిలెండర్ మార్కో యాన్సెన్ (93, 91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లు) కెరీర్ ఉత్తమ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మరో టెయిలెండర్ కైల్ వెరెనె (45, 122 బంతుల్లో 5 ఫోర్లు) సైతం రాణించటంతో చివరి ఐదు వికెట్లకు ఏకంగా 288 పరుగులు జోడించిన దక్షిణాఫ్రికా.. తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోరు చేసింది. రెండు రోజుల పాటు 151.1 ఓవర్లు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. గువహటి టెస్టుపై పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 450 ప్లస్ పరుగులు చేసిన జట్టు భారత్‌లో ఇప్పటివరకు టెస్టు మ్యాచ్‌లో ఓడిన చరిత్ర లేదు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ (4/115), రవీంద్ర జడేజా (2/94), జస్‌ప్రీత్ బుమ్రా (2/75), మహ్మద్ సిరాజ్ (2/106) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ప్రస్తుతం 9/0తో ఆడుతోంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (7 నాటౌట్), కెఎల్ రాహుల్ (2 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. 6 ఓవర్లలో మార్కో యాన్సెన్ మూడు మెయిడిన్ ఓవర్లతో ఓపెనర్లపై ఒత్తిడి పెంచాడు.

తోక ప్రతాపం : ఓవర్‌నైట్ స్కోరు 247/6తో రెండో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా.. 489 పరుగులు చేస్తుందని ఎవరూ ఊహించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై రిషబ్ పంత్ బౌలింగ్ ప్రణాళికలు మార్చుకుని ఎత్తులు వేసినా ఫలితం దక్కలేదు. తొలి ఐదు వికెట్లను 201 పరుగులకే కోల్పోయిన దక్షిణాఫ్రికా..చివరి ఐదు వికెట్లకు 288 పరుగులు చేసింది. టాప్-5 బ్యాటర్లు 67.2 ఓవర్లు ఆడగా.. ఆఖరు-5 బ్యాటర్లు 88 ఓవర్ల పాటు క్రీజులో నిలిచారు. ఓవర్‌నైట్ బ్యాటర్లు ముత్తుసామి (109), వెరెనె (45) ఏడో వికెట్‌కు 88 పరుగులు చేశారు. ముత్తుసామి, వెరెనె బౌలర్ల సహనాన్ని పరీక్షించినా.. వేగంగా పరుగులు సాధించలేదు. కానీ ముత్తుసామికి యాన్సెన్ జత కలవటంతో సఫారీ స్కోరు బోర్డు పరుగులు తీసింది. ఏడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో విశ్వరూపం చూపించిన యాన్సెన్ 91 బంతుల్లోనే 93 పరుగులు పిండుకున్నాడు. 121 బంతుల్లో ఐదు ఫోర్లలో ముత్తుసామి అర్థ సెంచరీ చేయగా.. యాన్సెన్ మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 53 బంతుల్లోనే ఫిఫ్టీ అందుకున్నాడు. ముత్తుసామి, యాన్సెన్ జోడీ ఎనిమిదో వికెట్‌కు 107 బంతుల్లోనే 97 పరుగులు జోడించింది. దీంతో దక్షిణాఫ్రికా భారీ స్కోరు చేసింది. 9 ఫోర్లు, 2 సిక్సర్లతో ముత్తుసామి కెరీర్ తొలి సెంచరీ నమోదు చేయగా.. యాన్సెన్ శతకానికి ఏడు పరుగుల దూరంలో వికెట్ కోల్పోయాడు. భారత బౌలర్లలో ఎవరూ రెండో రోజు ఆశించిన ప్రభావం చూపించలేదు. టాప్-5 బ్యాటర్లు నిష్క్రమించినా.. తోక బ్యాటర్లు భారత్‌ను ముప్పుతిప్పలు పెట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 151.1 ఓవర్లలో 489 పరుగులు చేసింది.

మనోళ్లు ఏం చేస్తారో? : సొంతగడ్డపై 12 ఏండ్లలో సిరీస్ ఓటమి చూడని టీమ్ ఇండియా.. గత 12 నెలల్లోనే రెండు సిరీస్ పరాజయాలు చవిచూసే ప్రమాదంలో పడింది. గువహటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా.. పట్టు బిగించింది. ఓటమి భయం వీడిన దక్షిణాఫ్రికా.. భారత్ గట్టిగా పోరాడినా డ్రా చేసుకునే స్థితిలో నిలిచింది. మూడో రోజు నుంచి పిచ్ స్పిన్‌కు అనుకూలించనుంది. ఈ సమయంలో భారత్ బ్యాటింగ్‌కు వచ్చి తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులకు దీటుగా బదులివ్వాల్సి ఉంది. యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. సాయి సుదర్శన్ స్పిన్‌పై బాగా ఆడగలడు. ఆల్‌రౌండర్లు వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి ఇటువంటి పరిస్థితుల్లో రాణించగలరు. దీంతో భారత్ తొలుత తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేయాల్సి ఉంది. లేదంటే, గువహటి టెస్టులోనూ ఓటమి నుంచి తప్పించుకోవటం గగనమే అవుతుంది. తుది జట్టులో స్పెషలిస్ట్ బ్యాటర్లు తక్కువగా ఉండటం మరోసారి ఆతిథ్య జట్టుకు ప్రతికూలంగా మారే ప్రమాదం లేకపోలేదు.

స్కోరు వివరాలు :

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : ఎడెన్ మార్క్రామ్ (బి) బుమ్రా 38, రికెల్టన్ (సి) పంత్ (బి) కుల్‌దీప్ 35, ట్రిస్టన్ స్టబ్స్ (సి) రాహుల్ (బి) కుల్‌దీప్ 49, తెంబ బవుమా (సి) జైస్వాల్ (బి) జడేజా 41, టోనీ (సి) పంత్ (బి) సిరాజ్ 28, ముల్డర్ (సి) జైస్వాల్ (బి) కుల్‌దీప్ 13, ముత్తుసామి (సి) జైస్వాల్ (బి) సిరాజ్ 109, యాన్సెన్ (బి) కుల్‌దీప్ 93, సైమన్ హార్మర్ (బి) బుమ్రా 5, కేశవ్ మహరాజ్ నాటౌట్ 12, ఎక్స్‌ట్రాలు : 21, మొత్తం : (151.1 ఓవర్లలో ఆలౌట్) 489.

వికెట్ల పతనం : 1-82, 2-82, 3-166, 4-187, 5-201, 6-246, 7-334, 8-431, 9-462, 10-489.

బౌలింగ్ : జస్‌ప్రీత్ బుమ్రా 32-10-75-2, మహ్మద్ సిరాజ్ 30-5-106-2, నితీశ్ కుమార్ రెడ్డి 6-0-25-0, వాషింగ్టన్ సుందర్ 26-5-58-0, కుల్‌దీప్ యాదవ్ 29.1-4-115-4, రవీంద్ర జడేజా 28-2-94-2.

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ నాటౌట్ 7, కెఎల్ రాహుల్ నాటౌట్ 2, మొత్తం : (6.1 ఓవర్లలో) 9.

బౌలింగ్ : మార్కో యాన్సెన్ 3.1-1-9-0, వియాన్ ముల్డర్ 3-3-0-0.

వన్డే జట్టులో తిలక్, నితీశ్

- సఫారీ సిరీస్‌కు భారత జట్టు ఎంపిక

ముంబయి : భారత క్రికెట్‌లో తెలుగు వెలుగు. జాతీయ జట్టులో తెలుగోళ్ల ప్రాతినిథ్యం క్రమంగా మెరుగవుతోంది. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు క్రికెటర్లు ఎంపికయ్యారు. హైదరాబాదీ తిలక్ వర్మ, ఆంధ్రావాలా నితీశ్ కుమార్ రెడ్డి భారత వన్డే జట్టులో చోటు సాధించారు. భారత్, దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ నవంబర్ 30న రాంచి మ్యాచ్‌తో ఆరంభం కానుంది. డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో రెండో వన్డే, 6న విశాఖపట్నంలో ఆఖరు వన్డే జరుగనుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం నుంచి కోలుకోలేదు. దీంతో కెఎల్ రాహుల్‌కు కెప్టెన్సీ పగ్గాలు దక్కాయి. శ్రేయస్ అయ్యర్ ప్లీహం గాయం నుంచి కోలుకుంటున్నాడు. అతడిని సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోలేదు. పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రాకు సెలక్షన్ కమిటీ విశ్రాంతి అందించింది. సీనియర్ పేసర్లు మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్‌లకు మరోసారి నిరాశ తప్పలేదు.

రాహుల్‌కు కెప్టెన్సీ : ఈడెన్‌గార్డెన్స్ టెస్టులో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ కోలుకోలేదు. వన్డే సిరీస్‌కు గిల్ దూరమయ్యాడు. గత వన్డే సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రేయస్ అయ్యర్ ఆసీస్ పర్యటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్లీహం శస్త్రచికిత్స అనంతరం అయ్యర్ కోలుకుంటున్నాడు. దీంతో 50 ఓవర్ల ఫార్మాట్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వికెట్ కీపర్, బ్యాటర్ కెఎల్ రాహుల్ ఎంపికయ్యాడు. రెండో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ వన్డే జట్టులో తిరిగి చోటు సాధించాడు. మరో వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్.. స్పెషలిస్ట్ బ్యాటర్‌గా జట్టులో నిలిచాడు. శుభ్‌మన్ గిల్ స్థానంలో ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ జట్టులోకి రాగా.. రోహిత్ శర్మతో కలిసి యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. విరాట్ కోహ్లితో కలిసి తెలుగు తేజం తిలక్ వర్మ మిడిల ఆర్డర్‌లో బ్యాటింగ్ బాధ్యతలు పంచుకోనున్నాడు. స్పిన్నర్లుగా రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లు.. పేసర్లుగా అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, ప్రసిద్ కృష్ణలు జట్టులో నిలిచారు. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ కుమార్ రెడ్డి జట్టులో స్థానం నిలుపుకున్నాడు. భారత్-ఏ తరఫున ఇటీవల ఆకట్టుకున్న రుతురాజ్ గైక్వాడ్ టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా జట్టులో చోటు సాధించాడు.

భారత వన్డే జట్టు : రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కెఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్‌కీపర్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రానా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.

ముగిసిన సిఆర్‌వై క్రికెట్ లీగ్

హైదరాబాద్ : సిర్‌వైఏ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ విజేతగా డిజైన్‌వాల్స్ నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో క్రెస్ట్ వారియర్స్ జెఎంజెపై డిజైన్‌వాల్స్ జట్టు 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. టైటిల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన డిజైన్‌వాల్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 195 పరుగులు చేసింది. క్రితార్థ్ తుమ్మ (84), కిరణ్ కుమార్ రెడ్డి తుమ్మ (51) అర్ధ సెంచరీలతో రాణించారు. ఛేదనలో దీరజ్ రెడ్డి (52), అజయ్ రెడ్డి (44) మెరిసినా క్రెస్ట్‌వారియర్స్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 185 పరుగులే చేసింది. క్రితార్థ్ తుమ్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. గోపు బాలరెడ్డి, సింగరెడ్డి షోరెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం : చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

అనుబంధం IV
(రూల్ 8(1) చూడండి) స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు పేర్కొన్న నోటీసులో వివరించబడిన మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీత (పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి) లను పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెసర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు లోన్ అకౌంట్ నంబరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	Loan Account Nos. X0HLVJI00002584462 శ్రీ/శ్రీమతి.కె.నాని, శ్రీ/శ్రీమతి.కౌతరపు రోజా, శ్రీ/శ్రీమతి.కౌతరపు వెంకటేశ్వరరావు, అందరి నివాసం : పాత ఎమ్ఐజి.50/1, హెచ్ బి కాలనీ, భవానీపురం, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520012. ఇక్కడ కూడా : డో.నం.4-158/1, టిఎఫ్-3, మూడవ అంతస్తు మురళీ కృష్ణ రెసిడెన్సీ, గొల్లపుడి పోస్ట్ కార్యాలయం రోడ్డు, కృష్ణ-521225.	08-09-2025	20.08.2025 నాటికి రూ. 30,36,802/- (ముప్పై లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల రెండు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, విజయవాడ రూరల్ మండలం, గొల్లపుడి గ్రామ పంచాయతీ ఏరియా, గొల్లపుడి గ్రామం వద్ద ఉన్న డో.నం.4-158/1, పంచాయతీ మూల్యాంకనం నం.9340 మరియు ఎల్.పి.నం.14/1981, ఆర్ఎస్ నం.568/1, ప్లాట్ నం.34 మురళీకృష్ణ రెసిడెన్సీ యొక్క మూడవ అంతస్తు లో ఫ్లాట్ టిఎఫ్-3 పై ఆస్తి తో బిల్ట్ అప్ ఏరియా 800.0 చ.అ.లు. తో కలిపి అవిభక్త ఉమ్మడి పరిధి 25.0 చ.గ.లు. లేదా 20.90 చ.మీ.లు. బయట మొత్తం పరిధి 288.88 చ.గ.లు. లేదా 241.54 చ.మీ.లు. హద్దులు : స్థలం సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం.33- 65 అ.లు., దక్షిణం : పంచాయతీ బజారు 40 అ.లు., పడమర : ప్లాట్ నం.35-65 అ.లు., ఉత్తరం : ప్లాట్ నం.2140 అ.లు. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నం.టిఎఫ్-2, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం: కామన్ కారిడార్ మరియు లిఫ్ట్.	స్వాధీనతా తేదీ : 20.11.2025

తేది : 20.11.2025
ప్రదేశం : ఎన్‌టిఆర్ జిల్లా
అధీకృత అధికారి
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

నిరసన తెలపడం నేరమా..!

మెడ, రెండు చేతులు విరిగేలా ఖాకీ జులుం : ఢిల్లీ పోలీసుల వీరంగం

నిరసనకారుడిని కిందపడేసి మెడ మీద చేయివేసి బలంగా నొక్కుతూ, రెక్కలు విరిగేలా జులుం ప్రదర్శిస్తున్న పోలీసులు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో వాయు నాణ్యత దిగజారుతున్నందుకు నిరసనగా ఆదివారం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ సమీపంలో నిరసన తెలుపుతున్న ఆందోళనకారులపై ఖాకీలు పైశాచికంగా విరుచుకుపడ్డారు. ఆమ్ ఆద్మీ సర్కార్ ఓడిపోయి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్కడ వాయు నాణ్యత మరింతగా దిగజారుతోంది. ఆదివారం మొత్తం వాయు నాణ్యత సూచిక (ఎక్యూఐ) 381 వద్ద నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సిపిసిబి) తెలిపింది. గాలి నాణ్యత దిగజారుతున్న తీరుపై ఇండియాగేట్ వద్ద గత కొన్ని రోజులుగా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఢిల్లీలోని డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఈ పరిణామాలు మింగుడుపడటంలేదు. మాకు వ్యతిరేకంగా నిరసనగళం విప్పుతారా..? అంటూ ఢిల్లీలోని బిజెపి సర్కార్ ఆదేశాలతో పోలీసులు విరుచుకుపడ్డారు. ఓ నిరసన కారుణ్ని కిందపడేసి మెడ మీద చేయివేసి బలంగా నొక్కుతూనే.. మరో ఇద్దరు పోలీసులు ఆయన చేతులు విరిగేలా జులుం ప్రదర్శించారు. బలప్రయోగం చేసినా... వాయు కాలుష్యంపై తమ పోరాటం ఆగదని నిరసనకారులు స్పష్టం చేశారు.

అసమానతలు, వాతావరణ మార్పులపై పోరాటం : రామఫోసా పిలుపు

- ముగిసిన జి20 సదస్సు

ఐబిఎస్ఎ సమావేశంలో ప్రధాని మోడీ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ అధ్యక్షులు సిరిల్ రామఫోసా, లూలా డసిల్వా

జోహన్నెస్‌బర్గ్ : ప్రపంచం ఎదుర్కొంటున్న అసమానతలు, వాతావరణ మార్పులపై జి20 దేశాలు నిబద్ధతతో పోరాడుతున్నాయని దక్షిణాఫ్రికా అధ్యక్షులు సిరిల్ రామఫోసా అన్నారు. దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో రెండు రోజుల పాటు జరిగిన జి 20 దేశాల శిఖరాగ్ర సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆతిథ్య దేశాధ్యక్షుడైన రామఫోసా ముగింపు సందేశం ఇచ్చారు. అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి ప్రధాన వేదికగా ఉన్న జి20 ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించాలన్న నిబద్ధతతో ఉందని అన్నారు. అనేక సవాళ్ల మధ్య మెరుగైన ప్రపంచాన్ని నెలకొల్పాలన్న సంకల్పానికి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఘర్షణలు, యుద్ధాలను ముగించాలని.. సమగ్రమైన, న్యాయమైన, శాశ్వత శాంతికి జి20 పిలుపునిస్తుందని చెప్పారు. రుణభారాలను ఎదుర్కొంటున్న తక్కువ, మధ్య ఆదాయ దేశాలకు మద్దతు ఇవ్వాలని ప్రతిజ్ఞ తీసుకుందని తెలిపారు. వాతావరణ ప్రేరిత ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు పాలైన దేశాల పునర్నిర్మాణానికి సహాయాన్ని వేగవంతం చేయాలని అంతర్జాతీయ సమాజాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030ను అందుకోవడానికి చర్యలను వేగవంతం చేయాలని కోరారు. ప్రపంచంలో ఎవరూ వెనుకబడిపోకుండా చూసుకోవాలని రామఫోసా కోరారు. జి20 సదస్సు ముగింపు సందర్భంగా డిక్లరేషన్‌ను చదవి వినిపించారు. ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్ వంటివి నిర్ణయాలు తీసుకోవడంలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం, వాణి పెరగాలని డిక్లరేషన్‌లో నాయకులు కోరారు.

ఎఐ దుర్వినియోగం కాకూడదు : నరేంద్రమోడీ

నేరాలు, ఉగ్రవాద చర్యల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ఇందు కోసం ఒప్పందానికి ముందుకు రావాలని ప్రపంచ దేశాలను కోరారు. ఇలాంటి కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. ఆదివారం జి20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్‌లో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్ల అంతర్జాతీయంగా ఉండాలని సూచించారు. 'డీప్‌ఫేక్స్, నేరాలు, ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో ఎఐ వాడకంపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి' అని మోడీ అన్నారు.

భద్రతా మండలిలో సంస్కరణలు అవసరం: మోడీ

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని నరేంద్ర మోడీ తెలిపారు. భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా (ఐబిఎస్ఎ) నాయకులతో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని ఐబిఎస్ఎ అందించగలదని చెప్పారు. భారత్ - బ్రెజిల్ - దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి ఎన్ఎస్ఎ స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని ఆయన ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. మూడు దేశాల మధ్య యుపిఐ, కొవిన్ వంటి సాంకేతిక అంశాలను పంచుకోవడానికి వీలుగా ఐబిఎస్ఎ డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు. అంతకుముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత విదేశాంగశాఖ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతిక, ప్రజల మధ్య సంబంధాలను పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. స్పోర్ట్స్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు. రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. జపాన్ ప్రధానమంత్రి సనే తకైచితోనూ మోడీ ఆదివారం చర్చలు జరిపారు.

అమ్మాయిలపై హింస

- భారత్‌లో 30 శాతం మంది బాధితులు
- జీవితకాలంలో సన్నిహిత భాగస్వామి అరాచకం : డబ్ల్యూహెచ్ఓ
- 25న "మహిళలు, బాలికలపై అంతర్జాతీయ హింస నిర్మూలన దినోత్సవం"

జెనీవా: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తాజా ప్రపంచ నివేదిక ప్రకారం.. భారతదేశంలో 15-49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో ఐదో వంతు మంది 2023లో సన్నిహిత భాగస్వామిచే హింసకు గురయ్యారు. దాదాపు 30 శాతం మంది వారి జీవితకాలంలో ప్రభావితమయ్యారని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముగ్గురిలో ఒకరు, లేదా 84 కోట్ల మంది, వారి జీవితకాలంలో భాగస్వామి లేదా ఇతరుల నుంచి లైంగిక హింసను ఎదుర్కొన్నారు. 2000 నుంచి ఈ సంఖ్య చాలా ఎక్కువైందని తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా.. 15-49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో 8.4 శాతం మంది భాగస్వామి కాని వ్యక్తి నుంచి లైంగిక హింసకు గురయ్యారని కూడా అంచనాలు సూచిస్తున్నాయి. భారతదేశంలో.. 15 ఏళ్ళ, అంతకంటే ఎక్కువ వయస్సున్న మహిళల్లో నాలుగు శాతం మంది భాగస్వామి కాని వ్యక్తి నుంచి లైంగిక హింసను ఎదుర్కొన్నట్లు అంచనా. "మహిళలపై హింస అనేది మానవాళి పురాతనమైన, అత్యంత విస్తృతమైన అన్యాయాలలో ఒకటి, అయినప్పటికీ ఇప్పటికీ అతి తక్కువ చర్య తీసుకోబడిన వాటిలో ఒకటి" అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ అన్నారు. "జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్నప్పుడు ఏ సమాజం కూడా తనను తాను న్యాయంగా, సురక్షితంగా లేదా ఆరోగ్యంగా చెప్పుకోలేదు. ఈ హింసను అంతం చేయడం విధానానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు ఇది గౌరవం, సమానత్వం, మానవ హక్కులకు సంబంధించిన విషయం. ప్రతి గణాంకాల వెనుక ఒక స్త్రీ లేదా అమ్మాయి జీవితం శాశ్వతంగా మారిపోయింది" అని అధనామ్ ఘెబ్రేయేసస్ అన్నారు. మహిళలు , బాలికలకు సాధికారత కల్పించడం అనేది ఐచ్ఛికం కాదని, శాంతి, అభివృద్ధి, ఆరోగ్యానికి ఇది ఒక అవసరం అని కూడా ఆయన పేర్కొన్నారు. మహిళలకు సురక్షితమైన ప్రపంచం అందరికీ మెరుగైన ప్రపంచం అని అన్నారు. "ఈ నివేదికలో సమర్పించబడిన అంచనాలు ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస విస్తృతంగా వ్యాపించి ఉందని, అన్ని దేశాలు, ప్రాంతాలలో మహిళలను ప్రభావితం చేస్తుందని నిస్సందేహంగా చూపిస్తున్నాయి" అని నవంబర్ 25న జరుపుకునే "మహిళలు, బాలికలపై అంతర్జాతీయ హింస నిర్మూలన దినోత్సవం"కు ముందు ప్రచురించబడిన నివేదికలో రచయితలు తెలిపారు.

పురోగతి చాలా నెమ్మదిగా ఉంది. 2030 నాటికి మహిళలు, బాలికలపై అన్ని రకాల హింసను తొలగించే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడం "అస్పష్టంగానే ఉంది" అని వారు అన్నారు.

168 దేశాలను పరిశీలిస్తే, ఈ నివేదిక "2000 నుంచి 2023 మధ్య నిర్వహించిన సర్వేల నుండి డేటాను సమీకరించారు. ఇది 2021లో విడుదలైన 2018 అంచనాలను నవీకరిస్తుంది.

మానవతా సంక్షోభాలు, తీవ్రమైన వాతావరణ సంఘటనలు వంటి పర్యావరణ విపత్తులు మహిళలపై హింస ప్రమాదాలను పెంచుతున్న సమయంలో మహిళలపై హింసను నిరోధించడానికి ఉద్దేశించిన చొరవలకు కేటాయించిన నిధులలో తగ్గుదలను కూడా ఈ నివేదిక గుర్తించింది.

ఉదాహరణకు 2022లో.. ప్రపంచ అభివృద్ధి సహాయంలో కేవలం 0.2 శాతం మాత్రమే మహిళలపై హింస నివారణపై దృష్టి సారించిన కార్యక్రమాలకు కేటాయించబడింది. 2025లో నిధులు మరింత తగ్గాయని అది పేర్కొంది.

నిర్ణయాత్మక ప్రభుత్వ చర్య, నిధుల ద్వారా పురోగతిని వేగవంతం చేయాలని, అలాగే సమాజంలో అర్థవంతమైన మార్పును అందించాలని రచయితలు ప్రపంచాన్ని కోరారు. ఆధారాల ఆధారిత నివారణ కార్యక్రమాలను పెంచాలని, ప్రాణాలతో బయటపడిన వారిపై కేంద్రీకృతమైన ఆరోగ్యం, చట్టపరమైన, సామాజిక సేవలను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పురోగతిని ట్రాక్ చేయడానికి, అత్యంత ప్రమాదకర సమూహాలను చేరుకోవడానికి, మహిళలు, బాలికలకు సాధికారత కల్పించే చట్టాలు, విధానాలను అమలు చేయడానికి డేటా వ్యవస్థలలో పెట్టుబడి పెట్టాలని కూడా బృందం సూచించింది.

కాల్పుల విరమణ ఉల్లంఘనలపై చర్చలు

- కైరో చేరుకున్న హమాస్ ప్రతినిధి బృందం
- ఇజ్రాయిల్ తాజా దాడుల్లో 20 మంది మృతి

కైరో : కాల్పుల విరమణ ఉల్లంఘనలపై చర్చలు జరిపేందుకు హమాస్ నాయకుడు ఖలీల్ అల్ హయ్యా నేతృత్వంలోని బృందం ఈజిప్టు రాజధాని కైరో చేరుకుంది. గాజాలో శాంతికి, ఐక్యతకు, భవిష్యత్తుకు చర్చలు దోహదపడతాయనే ఆశాభావాన్ని ఖలీల్ వ్యక్తం చేశారు.

అయితే ఇజ్రాయిల్, హమాస్‌లు కాల్పుల విరమణను ఉల్లంఘించాయని ఒకరినొకరు ఆరోపించుకుంటున్నాయి. అమెరికా, ఈజిప్ట్, ఖతార్‌ల మధ్యవర్తిత్వంతో గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. అయితే బంధీలను అప్పగించడంలో జాప్యం చేస్తుందనే పేరుతో ఇజ్రాయిల్ మరలా దాడులకు తెగబడింది. దాని ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో దాడులతో విరుచుకుపడుతుంది. తాజాగా తమ సైన్యం శనివారం ఐదుగురు సీనియర్ హమాస్ సభ్యులను చంపిందని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. మరోవైపు ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో 20 మంది పాలస్తీనయన్లు మృతి చెందారని గాజాలోని ఆరోగ్య అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక హమాస్ కమాండర్ కూడా ఉన్నారని వారు తెలిపారు. శాంతి చర్చల కోసం మధ్యవర్తులను కలవడానికి హమాస్ ప్రతినిధి బృందం ఆదివారం కైరోకు వచ్చిందని ఈజిప్టు భద్రతా వర్గాలు ధ్రువీకరించాయి.

ట్రంప్ ప్రణాళికపై జెనీవాలో చర్చలు

- 27లోగా ఒప్పందం జరగాలంటున్న అమెరికా
- నాటోలో చేరికపై స్పష్టత ఇవ్వని ఉక్రెయిన్

జెనీవాలో శాంతి ఒప్పందంపై చర్చలు జరుపుతున్న అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధులు

జెనీవా : రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన ముసాయిదా ప్రణాళికపై స్విట్జర్లాండ్‌లోని జెనీవా నగరంలో ఆదివారం చర్చలు మొదలయ్యాయి. అమెరికా, ఉక్రెయిన్ దేశాల సీనియర్ అధికారులు, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి. మరోవైపు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా జెనీవా చేరుకున్నారు.అయితే రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తే ఆంక్షలు తప్పవని అమెరికా హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే రష్యా తమ దేశ భద్రత అంత్యంత ముఖ్యమని అందుకు ఉక్రెయిన్ నాటోలో చేరకూడదని, ఇప్పటి వరకూ అమ ఆధీనంలో ఉన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటామని షరతు పెట్టింది. దీనికి ఉక్రెయిన్ ఆంగీకరించకుండా కొర్రీలు పెడుతుంది. మరోవెపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ చర్చలను స్వాగతిస్తూనే తమ దేశ సరిహద్దులు మార్చబోమని, యుద్ధం మరలా రాకూడదు, చర్చల ఫలితాల కోసం ఎదురుచూస్తున్నాను అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ బరితెగింపు

- 44 రోజులు.. 500 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘన
- 342 మంది పాలస్తీనియన్ల మృతి

గాజా : కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని ట్రంప్ ప్రకటన చేశాక.. గాజాలో ఇజ్రాయిల్ బరితెగిస్తూనే ఉన్నది. అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇజ్రాయిల్ 44 రోజుల్లో కనీసం 497 సార్లు ఉల్లంఘించింది. అమెరికా మధ్యవర్తిత్వం వహించిన గాజా కాల్పుల విరమణను ఉల్లంఘించిందని, వందలాది మంది పాలస్తీనియన్లను చంపిందని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం తెలిపింది. ఈ దాడుల్లో దాదాపు 342 మంది పౌరులు మరణించారు, బాధితుల్లో ఎక్కువ మంది పిల్లలు , మహిళలు, వృద్ధులు ఉన్నారు. ఇజ్రాయిల్ తన ఉల్లంఘనల వల్ల కలిగే మానవతా, భద్రతా పరిణామాలకు పూర్తిగా బాధ్యత వహించాలని ఆ కార్యాలయం పేర్కొంది. ఇజ్రాయిల్ 330 మృతదేహాలను తిరిగి ఇచ్చిందని, 90 మృతదేహాలను మాత్రమే గుర్తించగలిగామని ప్రతినిధి తెలిపారు.

ఉత్తరాఖండ్‌లో జెలెటెన్ స్టిక్స్ స్వాధీనం

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ ఆల్మోర్ జిల్లాలోని ఒక పాఠశాల సమీపంలో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను గుర్తించినట్లు అల్మోరా పోలీసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హర్యానాలో సుమారు మూడు వేల కేజీల పేలుడు పదార్థాలు దొరికిన కొన్ని రోజుల తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది.

దాబ్రా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలోని పొదల్లో అనుమానాస్పద ప్యాకెట్లను శుక్రవారం గుర్తించిన ప్రిన్సిపల్ సుభాష్ సింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అక్కడికి చేరుకుని గాలింపు చేపట్టాయి. పొదల నుండి 160 జెలెటిన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకున్నారని సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్ఎస్‌పి) దేవేంద్ర పించా తెలిపారు. రోడ్డు నిర్మాణ సమయంలో పేలుడు పదార్థాలను కాంట్రాక్టర్ వదిలి వెళ్లినట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని చెప్పారు. పేలుడు పదార్థాల చట్టం 1908లోని సెక్షన్ 4(ఎ) మరియు బిఎన్ఎస్ సెక్షన్ 288 కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని చెప్పారు.

'గూగుల్' కోసం బెదిరింపులు!

(మొదటిపేజీ తరువాయి)

మంజూరయ్యాయని లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులు తెలిపారు. 49 మందిలో 32 మంది సంతకాలు పెట్టలేదు గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడ గ్రామ దళితుల సాగులో ఉన్న వంద ఎకరాలే కీలకం కానున్నాయి. సుమారు 49 మందికి (ఒక్కొక్కరికీ రెండు ఎకరాలు చొప్పున) ఇక్కడ పట్టాలుండగా 15 మందితో ఇప్పటికే ప్రభుత్వ ఉన్నతాధికారులు కలుగజేసుకుని సంతకాలు పెట్టించారు. 32 మంది తాము సంతకాలు పెట్టబోమని తెగేసి చెప్పారు. అయినప్పటికీ డ్రోన్లతో మొత్తంగా 308 ఎకరాల్లో సర్వే పూర్తి చేశారు. గడిచిన వారం రోజుల నుంచీ ఈ భూముల వద్దకు తర్లువాడ దళితులను రానివ్వకుండా ఆనందపురం పోలీసులు పహారా కాస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం ఇలాంటి భూ సమస్యలు తలెత్తుతాయనే స్థానిక ఎమ్మెల్యే గంటా, ఆయన అనుచరులు కలిసి 80 మంది బిసి కులాలకు చెందిన వారి ఆక్రమణలో ఏళ్ల తరబడి కొన్ని భూములు (దళితులవి కాకుండా) ఉన్నట్లు రికార్డుల్లోకి పేర్లు ఎక్కించి ఆ భూముల్లో సాయిల్ టెస్టింగ్‌ను తాజాగా చేపట్టారు.

తర్లువాడ ప్రజలు ఏం కోరుకుంటున్నారు...

తర్లువాడ మాజీ సర్పంచ్ పైల కొండమ్మ 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సహా ఆర్‌డిఒ తదితర రెవెన్యూ అధికారులంతా 49 మంది పట్టాదారులను పిలిపించుకుని భూములు ఇవ్వకపోయినా ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పడంతో కొంతమంది ఇచ్చేశారని తెలిపారు. మిగిలిన 32 మంది సంతకాలు పెట్టబోమన్నారు. గూగుల్ కోసం స్థలాలు ఇవ్వాల్సి వస్తే తమకు దక్కిన రెండెకరాల్లో ఎకరాను ఇస్తామని, మిగతా ఎకరా భూమికి రెగ్యులరైజేషన్ ఇవ్వాలని సాగుదారులు కోరుతున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ.40 లక్షలు ఇవ్వజూపినా తమకు అవసరం లేదని, భూమే కావాలని కోరుతున్నామని స్థానిక దళిత మహిళలు పారుపిల్లి అపయమ్మ, పైల సింహాచలం, కంచుబారిక అప్పల రాము, సూర అబద్ధం తదితరులు చెప్పారు. భూముల వ్యవహారమంతా ఇక్కడి బిసి నాయకులే చేస్తున్నారని, వారంతా గూగుల్ డేటా సెంటర్ ప్రదేశానికి దూరంగా ఉన్నారని తెలిపారు. తమకు ఈ భూములే జీవనాధారమని, సెంటు భూమి కూడా ఇవ్వబోమని పారుపిల్లి అప్పయమ్మ చెప్పారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/Q3/2025-26

NOTICE FOR PRIVATE SALE OF GOLD

21/11/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2025 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh - 531 001, Ph. No. 08924-222910 :- 13536400034300,13536400060370,13536400035240,13536400060404,13536400036453,13536400060529,13536400031173,13536400060628,13536400024160,13536400060644,13536400060321,13536100393311,13536400060339,13536900005909,13536400060933,13536400052781,13536900007228,13536900006576,13536900007269.

Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari-Disrict, Andhra Pradesh- 534 202, Ph: 08816 231000 :- 22796400049919,22796400065022,22796400063423,22796400057672,22796400066707,22796400050917,22796400063415,22796400040983,22796400057714,22796400034812,22796400057680,22796900000750,22796400064884,22796100000683,22796900000768.

Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, AP- 522 017 :- 22486400060971,22486100004717,22486400061474,22486400042078,22486400066622,22486100004568,22486400067398,22486400067406,22486900000337,22486400062225.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam,- 530 026, Ph. No. 0891-2709828 :- 16876400050709,16876800021086,16876400069501,16876100109078,16876400072307,16876400072315,16876400063397,16876900000584,16876400059650,16876400068057,16876900000907.

Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari, Andhra Pradesh- 533 001, Ph. No. 0884-2363611 :- 16266400105911,16266100116325,16266400106588,16266900000646,16266400106133.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph. No. 0866-2436163 :- 11526100574681,11526100574871,11526400101888,11526400118346,11526400118536,11526400119323,11526400119336,11526800032543,11526900002123,11526900002131,11526900002271.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph. No. 0866-24775442 :- 14606900004712,14606500035405,14606900004696,14606500034861,14606900003292,14606500035470,14606800020198,14606500035504,14606400215776,14606500035694,14606500035041,14606500035793,14606500035108,14606500033962.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam, Andhra Pradesh- 530 002, Ph. No. 0891-2744377 :- 12356800043699,12356900007826,12356400041812,14696100038628,12356400040103,12356900007842,12356400041853,12356100495029,12356900006224,12356900008063,12356400041481,12356100495847,12356900007271,12356400038172,14696100037877,12356900011323,12356900007610,12356900009939,14696100038289,12356900011620,12356100495904.

Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur, Andhra Pradesh- 522 503 :- 22506900000548,22506900000589,22506900001207.

Br. Chittoor: 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor, Andhra Pradesh- 517 001, Ph. No. 08572-229177 :- 16736400127461,16736900004590,16736400130523.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur, Andhra Pradesh - 522 002, Ph. no. 0863-2332277 :- 16716400093335,16716400095694,16716400094101,16716900001457,16716400097807,16716400093343,16716400095702,16716400096635,16716900004956,16716900003289,16716400096775,16716400096023,16716400097864,16716900004949,16716900003248,16716400096858,16716400094267,16716400096957,16716400095694,16716400096866,16716400096510,16716100054553,16716400095702,16716400096908,16716400098722,16716100054280,16716400096023,16716400091750,16716400074632,16716400094390,16716100053720,16716400094390,16716400091073,16716400091750,16716900003743.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, AP- 516 001:- 23246400010239,23246400020501,23246900001209,23245600000180,23246900001407,23245100000045,23246100000399,23245600000156,23246900001332,23246900001696,23246400021160,23246400022374,23246900002520.

Br. Kurnool: Plot No.14, Sy. No.714/A Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajeswari Nagar, Kurnool, Andhra Pradesh- 518 002, Ph. no. 0851-274331:- 22986900000252,22986400018242,22986900000260,22986900001201,22986400017871,22986400018283,22986900001805,22986400018317,22986400018184,22986400018218,22986400018291,22986100000797,22986100000888.

Br. Tirupati : D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskon Road, Tirupati, Andhra Pradesh- 517 507 Ph: 91-877-2231361 :- 16836900001990,16836900002592,16836900005850,16836900002030,16836900003145,16836900006148,16836900006254,16836400089511,16836400087127,16836400077573,16836900002444,16836400087473,16836400085949,16836400077581,16836900005207,16836400088349,16836100077626,16836400087093,16836400088612,16836400088596,16836100077220,16836900005645,16836100077584,16836400089180,16836900006106,16836400081070,16836900002022,16836900003871,16836900007161,16836400088331,16836900005330,16836900004671,16836900007807,16836400082524,16836900005348,16836400086921,16836400082722,16836900002378,16836400088208,16836400088604,16836900002337,16836400088216,16836900002501,16836400088414.

Br. Gosala : D.No 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District, Andhra Pradesh, 521 151 Ph. No. 0866 2822080 :- 22636100006746,22636400075227,22636100003545,22636100003651.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101 Andhra Pradesh, Ph: 91-883-2461457 :- 13416400058213,13416300069732,13416300110676,13416300114009,13416400058221,13416300070193,13416300112037,13416300114017,13416400060334,13416300070292,13416300112045,13416300114025,13416900001523,13416300106708,13416300112227,13416300114579,13416300067363,13416300106716,13416300112250,13416300114587,13416300067439,13416300106724,13416300112268,13416300114595,13416300067538,13416300106757,13416300112276,13416300114728,13416300068072,13416300106765,13416300112680,13416300114801,13416300069500,13416300106773,13416300112698,13416300114819,13416300069542,13416300109462,13416300112912,13416300114827,13416300069559,13416300109470,13416300112920,13416300115204,13416300069609,13416300109488,13416300113027,13416300115212,13416300069641,13416300110106,13416300113035,13416400057678,13416300069674,13416300110221,13416300113126,13416300069682,13416300110668,13416300113993.

Br. Krishnayapalem : Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, Andhra Pradesh- 522503 Ph: 08645 259113:- 22866400039002,22866400039952,22866900000157,22866900000140.

Br. Vizianagaram : Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh-535 002 :- 23446400030670,23446400027189,23446400034540,23446400025613,23446400028518,23446400035877,23446400030498,23446400029953,23446900002815,23446100000759,23446100000775,23446100000551,23446100000551,23446100000759,23446400014005,23446100001724,23446400019277,23446900002435,23446400029300,23446900002989,23446100000775,23446400034136.

Br. Srikakulam: D. No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh- 532001 Ph. No. 7012045140 :- 23436400042338,23436400042379,23436400041249,23436400043104,23436400031745,23436400043187,23436400033907,23436400042791,23436400036058,23436400043229,23436400041199.

Br. Nidumukkala: 6-212, Beside Anjaneya Swamy Temple, Main Road, Nidumukkala, Tadikonda Mandal, Guntur, Andhra Pradesh- 522 016 Ph. 9966295666 :- 22876400026719,22876400025521,22876100011151,22876400025331.

Br. Ongole : Sukhadhamam, D. NO. 5-35/1, Opp. Power Office, Kurnool Road, Ongole, Prakasam, Andhra Pradesh- 523 002 :- 13516100098987,13516400050225.

Br. Koppuravuru: 6-90, Opp to Ananjaneya Temple, Pedekakani Mandal, Koppururavuru, Guntur, Andhra Pradesh- 522 508:- 22856400063219,22856900001024,22856100004471,22856900000588,22856100008621.

Br. Visakhapatnam / Madhurawad: HIG -1262,PM Palem, Madhurwada, Visakhapatnam, Andhra Pradesh- 530 041:- 23526400012537,23526400012669,23526400012644,23526400012651.

Br. Prodattur: No.22/296, Gandhi Road, Revenue Ward No.22, Prodattur, Cuddapah, Andhra Pradesh- 516 360 :- 23716900000708.

Br. Nandyal: Sujoy Paradise, HNO: 26/613E, Near Y Junction, Nandyal, AP- 518 502:- 23686900000075,23686900000083, 23686400011200.

Br. Palamaner: Ground Floor, D. No. 6-1/2, Madanapalli Road, Sai Nagar, Gangavaram, Palamaner, Chittoor, Andhra Pradesh- 517408 :- 25026100000039,25026400005357,25026900000122.

Br. Visakhapatnam / Sujatha Nagar: Door No.: 7 -190/1/15, Chankya Nagar, BRTS Road, Sujatha Nagar, Pendurthi Mandal, Visakhapatnam, Andhra Pradesh- 530 051 :- 25496400005790,25496400008240,25496400011335,25496900000333,25496900000408,25496400006608,25496400010626,25496400009958,25496900000489.

Bangalore 21-11-2025

Vice President & Zonal Head

జీవన సౌరభం

మేధావులు మౌనంగా ఉన్నంత కాలం మూర్ఖులు రాజ్యాలు ఏలతారు.

మీకోసం

పచ్చి మిరపకాయలు కోసిన తరువాత చేతులు మంట పుడుతుంటే.. పంచదార కలిపిన నీటితో చేతులు కడుక్కోవాలి.

రైస్ పుల్లింగా..?

మాస్టారు క్లాసు రూంలోకి అడుగుపెట్టేసరికి పిల్లలందరూ దేనిగురించో మాట్లాడుకుంటున్నారు. 'రామూ.. ఏమిటీ, ఏదో వాదన పెట్టుకుంటున్నావు?' అని అక్కడే ఉన్న రాముని, మాస్టారు అడిగారు. 'ఏమీ లేదు సార్. సతీష్ ఉదయం నుంచి ఏదో యంత్రానికి మాయలు ఉన్నాయని చెబుతున్నాడు. నేనేమో అలాంటివి ఉంటే చూపించమ'ని అడుగుతున్నాను' అని రాము సమాధానం చెప్పాడు.

'ఏం సతీష్..! ఏ యంత్రం గురించి నీవు మాట్లాడుతున్నావు?' అని అడిగారు మాస్టారు.

'మరే సార్. నిన్న ఉదయం మా పెదనాన్న ఎవరితోనో ఫోన్లో రైస్ పుల్లింగ్ యంత్రం గురించి మాట్లాడుతుంటే విన్నాను. దానికి మహిమలు ఉంటాయని, దాన్ని కొనాలంటే చాలా ఖర్చు అవుతుందని పెదనాన్న నాతో చెప్పారు. అదే విషయాన్ని నేను రాముతో చెబుతున్నా' అన్నాడు సతీష్ భయం భయంగా. విద్యార్థుల్లో తలెత్తిన ఈ మూఢనమ్మకాన్ని మాస్టారు ఎలాగైనా పోగొట్టాలనుకున్నారు.

'పిల్లలూ.., ఒక్కసారి నేను చెప్పేది వినండి. వాస్తవానికి రైస్ పుల్లింగ్ యంత్రం అంటూ ఏదీ లేదు. కొంతమంది మోసగాళ్లు బియ్యాన్ని ఆకర్షించడానికి చిన్న, చిన్న అయస్కాంత రేణువులను యంత్రం తయారీలో ఉపయోగిస్తారు. బియ్యంలో కొన్ని సూక్ష్మ ఇనుప పొడి కలిపి, యంత్రానికి ఉన్న అయస్కాంతం సహాయంతో వాటిని ఆకర్షితమయ్యేలా చేస్తారు. కొన్ని సందర్భాల్లో, యంత్రానికి లేదా బియ్యానికి జిగురు వంటి వాటిని పూసి, బియ్యం అతుక్కునేలా చేస్తారు. ఇంకొన్నిసార్లు వస్తువును ఒక ప్రత్యేకమైన గుడ్డతో రుద్దడం ద్వారా లేదా ఇతర పద్ధతులతో స్థిర విద్యుత్‌ను సృష్టించి, బియ్యం ఆకర్షించేలా నమ్మిస్తారు. మరికొందరు రాగి చెంబు లేదా ఇరిడియంను ఇటువంటి మోసాలకు ఉపయోగిస్తుంటారు.' అని వివరంగా చెప్పారు. ఒక కొత్త విషయాన్ని తెలుసుకున్నామన్న ఆనందంతో విద్యార్థులు మాస్టారికి ధన్యవాదాలు చెప్పారు.

– యం.రాం ప్రదీప్,
జెవివి సభ్యులు, తిరువూరు,
94927 12836.



అవి ఏవీ?

పిల్లలూ, పై వరుసలో ఉన్న ఉడతల్లో ఒకటి, కింది వరుసలో ఉన్న ఉడతల్లో మరొకటి ఒకే విధంగా ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్టండి.

జవాబు : 2-8

నేను గీసిన బొమ్మ

ఎస్.కె.ఖదిజ,
2వ తరగతి,
ఇండియన్ పబ్లిక్ స్కూలు,
తణుకు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'మీరు మారుతున్నట్లు' గ్రహించాలి!

మహిళల్లో వయసుతో పాటు వచ్చే ఎన్నో మార్పుల్లో మెనోపాజ్ ఒకటి. ఈ మెనోపాజ్‌కి ముందు మహిళలు శారీరకంగా, మానసికంగా ఎంతో కుంగిపోతుంటారు. తల నుండి పాదం వరకు రకరకాల అనారోగ్య సమస్యలు వారిని చుట్టుముడతాయి. మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఒకటి, రెండు కాదు.. కొన్నేళ్లపాటు ఈ సమస్యలు పట్టిపీడిస్తాయి. అయితే వీటిని బహిరంగంగా చర్చించేందుకు చాలామంది ఇష్టపడరు. హార్మోనుల అసమతుల్యత వల్ల జరిగే ఈ మార్పుల గురించి మహిళలకి అవగాహన కల్పించే ప్రముఖ చర్మవ్యాధి నిపుణురాలు, డాక్టర్ జయశ్రీ శరద్ తాజాగా వీటిపై మాట్లాడారు. ఢిల్లీకి చెందిన జయశ్రీ రెండు దశాబ్దాలుగా వైద్యవృత్తిలో ఉన్నారు. తన స్వీయ అనుభవాలని ఆమె ఇలా వివరించారు.

మెనోపాజ్ సమయానికి ముందు వచ్చే ఈ సమస్యలని పెరిమెనోపాజ్ అంటారు. సాధారణంగా 40 ఏళ్లు దాటిన మహిళలు క్రమంగా ఈ స్థితికి గురవుతుంటారు. నా దగ్గరికి వచ్చే చాలామంది మహిళలు చర్మ సంబంధిత వ్యాధులతో, జుట్టు ఊడిపోవడం, పొడిబారడం వంటి సమస్యలపై ఆందోళనతో ఉండేవారు. ముఖం, శరీరంపై కొత్త లేదా నల్లగా మారే హైపర్ పిగ్మెంటేషన్, తామర, దురద, వృద్ధాప్య ఛాయలు వంటి సమస్యలతో బాధపడుతుండేవారు.

మార్పు వస్తోందని గ్రహించాలి

'రాత్రికి రాత్రే నేనెందుకు పెద్ద వయసుదానిలా కనబడుతున్నాను' అని ఎవరికైనా అనిపిస్తే ఆ మహిళలు కచ్చితంగా పెరిమెనోపాజ్ గురించి అవగాహనకి రావాలి. అంటే దీనర్థం ఈ స్థితి వారి చర్మానికి లోపల, బాహ్యంగా ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి దోహదపడుతుంది. ఇంకాస్త వివరంగా చెప్పాలంటే.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, ఆండ్రోజెన్‌లని ప్రభావితం చేసే హార్మోన్లలో మార్పు వస్తోందని గ్రహించాలి. ఈ హార్మోన్లు పునరుత్పత్తిని మాత్రమే కాకుండా కొల్లాజెన్, సెబమ్ ఉత్పత్తి, చర్మంపై తేమ సమతుల్యతని నియంత్రిస్తాయి. అలాంటి ఈ హార్మోన్లు హెచ్చుతగ్గులకి గురైనప్పుడు తల నుండి పాదాల వరకు ప్రతి ఒక్కటి, భావోద్వేగాల పరంగా కూడా ప్రతిదీ అస్థిరంగా అనిపిస్తుంది.

ప్రతి ఒక్కటీ విరుద్ధంగా జరిగింది

నాకు పెరిమెనోపాజ్ మొదలైనప్పుడు, ఒక డాక్టరుగా నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నాను అనుకున్నాను. చాలామంది మహిళలకి ఈ సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చాను కాబట్టి, దీన్ని అధిగమించడం చాలా తేలిక అని కూడా భావించాను. కానీ అందుకు విరుద్ధంగా ప్రతి ఒక్కటీ జరిగింది. నా పీరియడ్స్ ఆగలేదు. అంటే నేను ఇంకా మెనోపాజ్‌కి రాలేదు. కానీ లక్షణాలు దాదాపు నాలుగేళ్లు బాధించాయి. రాత్రిపూట తీవ్రంగా చెమటలు పట్టేవి. ఎసి టెంపరేచర్ 18 డిగ్రీ సెల్సియస్‌కి తగ్గించినా మార్పు ఉండేది కాదు. చలితో వణికిపోతున్నా చెమటలు తగ్గేవి కావు. తరచూ వెర్టిగోతో కూడిన మైగ్రేన్లు వచ్చేవి. ఎక్కువగా అలిసిపోయేదాన్ని. చర్మం పొడిబారేది. దురద పుట్టేది. రాత్రుళ్లు నిద్రపట్టేది కాదు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. క్షణాల వ్యవధిలోనే నాలో భావోద్వేగ లక్షణాలు మారిపోతూ ఉండేవి. నిమిషాల్లోనే కోపం వచ్చేది. ఒక్కోసారి కోపం కన్నీళ్లకి దారితీసేది. రోజంతా ప్రశాంతంగా కూర్చొని రోగులకి చికిత్స అందించాల్సిన నేను ఈవిధంగా నాపై నాకు నియంత్రణ కోల్పోవడం చాలా ఇబ్బందిగా అనిపించేది. భరించలేని బాధగా ఉండేది.

ఇలా ఎందుకు జరుగుతుంది అంటే..

ఈస్ట్రోజెన్ హార్మోన్ సెరోటోనిన్, డోపమైన్ మార్గాలతో సంఘర్షణ చెందుతుంది. ఆ పరిస్థితిలో పెరిమెనోపాజ్ ఉండే మహిళల మానసిక స్థితిలో మార్పులు, ఆందోళనలు, నిరాశ సాధారణంగా కనిపిస్తాయి. 60 నుండి 70 శాతం మహిళలు ఈ పరిస్థితి కారణంగా

నిద్రలేని రాత్రులు అనుభవిస్తున్నారని పలు నివేదికలు చెబుతున్నాయి.

అందరికీ ఒకేలా ఉండవు

పెరిమెనోపాజ్‌లో వచ్చే సమస్యలని అధిగమించేందుకు నేను మెనోపేస్, మెనో–ఈజ్, ఐసోఫ్లేవోన్స్, మల్టీ విటమిన్ల ద్వారా ఈ సమస్యలని దూరం చేసుకోవాలనుకున్నాను. అయితే ఇవేమీ నాకు ఉపశమనం ఇవ్వలేదు. చివరికి నా గైనకాలజిస్ట్‌ని కలిశాను. ఈస్ట్రోజెన్ జెల్‌ని వాడమని తను చెప్పారు. అది వాడినప్పుడు మొదట మైగ్రేన్లు తీవ్రంగా వచ్చేవి. కాని క్రమంగా ఆగిపోయాయి. అలాగే పెరిమెనోపాజ్ లక్షణాలు కూడా తగ్గుముఖం పట్టాయి. అయితే అందరికి ఇలా ఉండకపోవచ్చు. వారు పాటించే ఆహారనియమాలు, వైద్యచరిత్రని బట్టి కూడా ఈ చికిత్స ఫలితాలు ఉంటాయి.

వైద్యుల సలహా తప్పనిసరి

పెరిమెనోపాజ్ లక్షణాల నుండి ఉపశమన పొందేందుకు కొంతమంది హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హెచ్‌ఆర్‌టి)ని తీసుకుంటారు. ఈ చికిత్స ఉత్తమమైనది. మంచి నిద్ర, మానసిక స్థితి స్థిరత్వం, చర్మ ఆరోగ్యం మెరుగుపడడం వంటివి ఉంటాయి. అయితే ఈ చికిత్స అందరికీ సరిపోయేది కాదు. హెచ్‌ఆర్‌టికి వెళ్లే ముందు తప్పనిసరిగా 'లిపిడ్ ప్రొఫైల్', 'కాలేయ పనితీరు', 'రొమ్ము, గర్భాశయ స్క్రీనింగ్'తో సహా నిపుణులైన వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

నార్త్ అమెరికన్ మెనోపాజ్ సొసైటీ (ఎన్ఎఎంఎస్ 2023) ప్రకారం, 60 ఏళ్ల లోపు లేదా మెనోపాజ్ తర్వాత 10 సంవత్సరాల లోపు ఆరోగ్యవంతమైన మహిళలకి హెచ్‌ఆర్‌టి ప్రయోజనాలు ముఖ్యంగా వాసోమోటార్, యురోజెనిటల్ లక్షణాల ప్రమాదాలని అధిగమిస్తాయి. అయితే హెచ్‌ఆర్‌టి ఎప్పుడూ 'అర్హత కలిగిన, నిపుణులైన గైనాకాలజిస్ట్ పర్యవేక్షణలోనే తీసుకోవాలి.

జుట్టు ఆరోగ్యం కోసం : బయోటిన్, మైక్రో న్యూట్రియన్లని తీసుకోవాలి. విటమిన్ ఎ, బి–కాంప్లెక్స్, విటమిన్ సి, డి, ఇ, మెగ్నీషియం గ్లైసినేట్, సెలీనియం, క్రోమియం, ఒమేగా–3, కొవ్వు ఆమ్లాలు జత చేయాలి. ప్రొటీన్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవాలి. కిలో శరీర బరువుకు 1.2 గ్రాముల ప్రొటీన్ రోజువారీ ఆహారంలో ఉండేలా చూసుకోవాలి.

చర్మ ఆరోగ్యం కోసం : తేలికైన క్లెన్సర్‌ని ఉదయం, రాత్రిపూట వాడాలి. చర్మంపై తేమని కాపాడేందుకు హైలురోనిక్ ఆమ్లం, సెరామైడ్ ఆధారిత మాయిశ్చరైజర్‌ని ఉపయోగించాలి. రాత్రి సమయంలో ఒక్కోసారి విటమిన్ సి సీరం, రెటినోల్ సీరం, షియా వెన్నని వినియోగించాలి. వీటితోపాటు సమతుల్య ఆహారాన్ని క్రమపద్ధతిలో తీసుకోవాలి.

పెరి మెనోపాజ్ జీవసంబంధమైన మార్పుగా అందరూ భావించాలి. థైరాయిడ్, విటమిన్ డి, ఐరన్, గ్లూకోజ్ లోపాలతో బాధపడేవారిలో ఈ లక్షణాలు మరింత తీవ్రంగా ఉంటాయి. కాబట్టి ఈ పరిస్థితిని అనుభవిస్తున్న వారు 'మీరు విచ్ఛిన్నం అవ్వడం లేదు. మార్పుకు గురవుతున్నారు' అని గ్రహించాలి.

వినోద భారాలు - వివిధ కోణాలు

మన తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు వినోద మాధ్యమం సినిమానే. అయితే అది ఖరీదైపోవటంతో సగటు ప్రేక్షకుడు జేబులు గుల్ల చేసుకుని థియేటర్లకు వెళ్లటానికి ఇష్టపడటం లేదు. ఒక కుటుంబంలో నలుగురు సినిమాకు వెళ్తే రూ.1500 నుంచి రూ.2000 వరకూ ఖర్చవుతోంది. పెద్ద హీరోల సినిమాలైతే ఒక్కో టిక్కెట్టు ధర రూ.800 నుంచి రూ.1200 వరకూ పెంచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు సినిమా థియేటర్లకు వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తోంది. కలెక్షన్లు ఉండకపోతే నష్టపోతామనే భయాన్ని చిన్న హీరోల సినిమాలను చేసే నిర్మాతలు థియేటర్లలో సినిమా పరిశ్రమ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకోవటం లేదు. కథానాయకులు తమ రేటు ఇంతే అంటూ మంకుపట్టుపడుతున్నారు. పారితోషికాలు తడిచి మోపెడు అవుతుండటంతో తమకు నిర్మాణ వ్యయం వందల కోట్లలో పెరిగిపోతోందని నిర్మాతలు అంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ పెద్దలను కలిసి టిక్కెట్ల రేట్లు అమాంతంగా పెంచేసుకుంటున్నారు. గతంలో నెలలో వచ్చే ఆదాయం వారంరోజుల్లోనే లాగేయాలనే తపన నిర్మాతల్లో కనిపిస్తోంది. దానికోసమే ప్రీమియర్లు, బెనిఫిట్‌షోలు, స్పెషల్ షోలు ఇలా రకరకాల పేరుతో సినిమాలను ప్రదర్శిస్తూ అధికరేట్లు వసూలు చేస్తూ ప్రేక్షకుల జేబులు ఖాళీ చేయిస్తున్నారు. మామూలు రోజుల్లో ఉండే టిక్కెట్టు



విడుదలకు ముందుకు రాలేని పరిస్థితులు సైతం ఉన్నాయి. కొందరు ఓటీటీ, ఇంకొందరు యూట్యూబ్‌లలో కూడా సినిమాలను విడుదల చేసేస్తున్నారు. ఏదో ఏడాదికి ఒకటో రెండో వచ్చే తమ అభిమాన కథానాయకుడి సినిమాను కూడా మొదటి 20 రోజులు కాకుండా ఆ తర్వాత ధరలు ఓ మోస్తరుగా తగ్గాక చూస్తున్నారు. ఈలోగా పైరసీ హెచ్‌డీ కాపీలొస్తే వీక్షిస్తున్నారు. ఇదే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ థియేటర్లు మాయమై మాల్స్‌గా మారిపోయి మల్టీప్లెక్స్‌లుగా తయారయ్యాయి. అక్కడి ధరలు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారాయి. ఇదే క్రమంలో కరోనా తర్వాత పరిస్థితుల్లో ఓటీటీల్లో సినిమాలు అందుబాటులో ఉండటంతో సగటు ప్రేక్షకుడికి వినోదం అందుతోంది. కొత్త సినిమాలు కూడా వస్తుండటంతో థియేటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కూడా పోతోంది. విడుదల రోజే పైరసీ హెచ్‌డి కాపీలు వస్తుండటంతో ఇళ్లల్లో టీవీలు, ల్యాప్‌టాపుల్లో ఎంచక్కా చిన్నపాటి పనులు చేసుకుంటూనే చూసేస్తున్నారు.

పారితోషికాలు అంత అవసరమా?

ప్రస్తుతం టాలీవుడ్‌లో పెద్ద హీరోలకు రూ.50 కోట్లు నుంచి రూ.100 కోట్లు వరకూ పారితోషికాలు ఉంటున్నాయి. కథానాయికలు, ఆర్టిస్టులు, దర్శకులు ఇలా అందరూ గతంతో పోలిస్తే పెంచేశారు.

ధరలు విడుదలైన రోజు నుంచి వారం నుంచి 14 రోజుల వరకూ ఇలా ఎక్కువ ధరలకు అమ్ముకోవటానికి అవకాశం ఇస్తుండటంతో ప్రేక్షకులు సినిమాలకు వెళ్లటాన్ని తగ్గించేశారు.

ప్రేక్షకులకు పెనుభారం

గతంలో ప్రజలకు వినోద మాధ్యమంగా ఒక్క సినిమానే ఉండేది. సినిమా బాగుంటే కొందరు ఒకటికి 2, 3 సార్లు చూసేవారు. అప్పట్లో ధరలు రూ.100లోపు ఉండేవి. ఆధునిక టెక్నాలజీ పుణ్యమా అని సినిమా ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. ఇప్పుడు ఓటీటీ పుణ్యమా అంటూ రిలీజైన కొద్ది రోజుల్లోనే, కొన్నయితే అదేరోజున ఇదే ప్లాట్‌ఫాంలోకి వచ్చేస్తుండటంతో ప్రేక్షకులు థియేటర్లకు వెళ్లాల్సిన అవసరం కూడా ఉండటం లేదు. అదే సినిమా ఓటీటీ ప్లాట్‌ఫాంలోనే చూసేస్తున్నారు. కుటుంబ మంతా సినిమాకు వెళ్తే రూ.1000 నుంచి రూ.2000 అవుతున్న క్రమంలో ఓటీటీలో అందరూ చూసేస్తున్నారు. గతంలో వినోదం నుంచి అన్ని తరగతుల కుటుంబాల్లో కొంత బడ్జెట్ కేటాయించేవారు. ఇప్పుడా బడ్జెట్ టిక్కెట్ల అధిక ధరలతో చాలక ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నారు. సినిమా నిర్మాణ వ్యయాన్ని రాబట్టుకోవాలంటే ధరలు పెంచాల్సిందేనని నిర్మాతలు చెబుతుండగా, అంత ధరలు ఉంటే ప్రేక్షకులు థియేటర్లకు ఎలా వస్తారంటూ ఎగ్జిబిటర్లు

ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా బుల్లితెరలో కొత్త, పాత సినిమాలు వెల్లువలా వస్తున్నాయి. కావాల్సినంత ఎంటర్‌టైన్మెంట్ టీవీల్లోనూ ఉంటోంది. ఫలితంగా థియేటర్లకు ప్రేక్షకులు నానాటికీ తగ్గిపోతున్నారు.

అల్పాహారాలూ అధికమే...

థియేటర్ల ఆవరణలో గతంలో తినుబండారాల ధరలు సాధారణంగా ఉండేవి. మల్టీప్లెక్స్‌లు వచ్చిన తర్వాత ఏది తిందామన్నా రూ.100 పైబడే ఉంటున్నాయి. డ్రింకుల ధరలు రూ.120 నుంచి రూ.150 వరకు ఉంటున్నాయి. ఏదైనా బయట నుంచి తీసుకెళ్లటానికి లేదు. లోపల విక్రయించింది ఎలా ఉన్నా తినటం తప్ప మరో మార్గం లేదు. పిల్లలు మారాం చేస్తే కొనక తప్పదు. కానీ కొంటే జేబుకు చిల్లు పడటం ఖాయం. వాహనాల పార్కింగ్ ధరలు కూడా గతంలో రూ.10 ఉండేది. ఇప్పుడు రూ. 20 పైబడి వసూలు చేస్తున్నారు. ఇవన్నీ సామాన్యులను థియేటర్‌కు దూరం చేస్తున్నాయి.

పైరసీ కూడా కారణమే?

గతంలో పైరసి జాడ్యం లేదు. ఇటీవల బాగా పెరిగింది. సినిమా విడుదలైన గంటకే సామాజిక మాధ్యమాల్లో బాగా ట్రెండింగ్ అవుతున్నాయి. ఇప్పుడు ఏ సినిమా అయినా మూడు, నాలుగు భాషల్లో విడుదల చేస్తుండటంతో ఎక్కడో ఒకచోట థియేటర్లలో పైరసీని ఎక్కిస్తున్నారు. ఇది ట్రెండింగ్ అవుతుండటంతో ప్రేక్షకులు కూడా వాటిని చూడటానికి అలవాటు పడుతున్నారు. పైరసీ చూసేవాళ్లు కూడా నేరస్తులే అన్నట్లుగా సినీ పెద్దలు మాట్లాడుతున్నా– చాలామంది అలా భావించటం లేదని ఐ బొమ్మ రవి అరెస్టు తరువాత సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ తేల్చి చెబుతోంది.

పైరసీ ఆగేనా?

తెలుగు సినీ పరిశ్రమను గత ఆరేళ్లుగా ముప్పతిప్పలు పెడుతున్న ఐ–బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని గతవారం హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఐ–బొమ్మకి సంబంధించిన బొమ్మ, బప్పమ్ అనే రెండు డొమైన్లను రవి ప్రధానంగా నిర్వహిస్తున్నాడు. వీటితో 65 మిర్రర్ వెబ్ సైట్లను సృష్టించి ఇవన్నీ ఐ బొమ్మ, బప్పం టీవీ కింద నడిపిస్తున్నాడు. పైరసీ చేసిన సినిమాలను ఈ వెబ్‌సైట్లలో పెడుతూ వాటి మధ్యలో వన్‌విన్, వన్‌ఎక్స్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జించాడు. అతడు పోలీసుల అదుపులో ఉన్నా పైరసీ కొత్త రూపాల్లో వస్తూనే ఉంది. రవి అరెస్టును సినీ నిర్మాతలు గొప్ప విజయంగా పేర్కొంటుండగా– చిత్రంగా సోషల్ మీడియాలో మాత్రం ప్రేక్షకుల నుంచి అంతంత డబ్బు లాక్కుంటున్నది మీరు కదా? అని నిర్మాతల మీద వ్యాఖ్యలు వస్తున్నాయి. సినీ నిర్మాణ వ్యయాన్ని తగ్గించి, వినోదాన్ని సామాన్యులకు అందుబాటులో ఉంచటం కూడా ఇప్పుడు చాలా అవసరమని పలువురు పేర్కొంటున్నారు.

ఐసిసి అంధ మహిళల టి20 తొలి విజేతగా చరిత్ర సృష్టించిన అనంతరం కొలంబోలోని సరా ఓవల్ మైదానంలో మువ్వన్నెల పతాకంతో భారత జట్టు సంబరాలు

అమ్మాయిల జైత్రయాత్ర

అంధ మహిళల క్రికెట్‌లో విశ్వ విజేతగా టీం ఇండియా

ఐసిసి తొలి టి20 కప్ కైవసం

భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖ అమ్మాయి పాంగి కరుణకుమారి

కొలంబో : అంతర్జాతీయ క్రికెట్‌లో భారత మహిళా క్రికెటర్లు తిరుగులేని విజయాలు సొంతం చేసుకుంటూ అద్వితీయ యాత్ర కొనసాగిస్తున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన వన్డే ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడి నెల దాటక ముందే దీపికా టిసి నేతృత్వంలోని అంధ మహిళల జట్టు సైతం చరిత్రాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. ఐసిసి టి20 వరల్డ్ కప్ తొలి సీజన్‌లోనే ఛాంపియన్‌గా అవతరించింది. కొలంబోలోని సరా ఓవల్ మైదానంలో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో నేపాల్ జట్టును చిత్తు చేసింది. ప్రత్యర్థిని 114 పరుగుల వద్దే కట్టడి చేసి..13 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి భారత్ విశ్వ విజేతగా నిలిచింది. ఓపెనర్ ఫులా సరేన్.. 44 పరుగులు సాధించి జట్టును గెలుపుబాట పట్టించారు. టోర్నీ ఆసాంతం అద్వితీయంగా ఆడిన భారత జట్టు సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను చిత్తు చేసి..ఇప్పుడు ఫైనల్లోనూ అదే జోరు సాగించింది. తొలుత టాస్ గెలిచిన కెప్టెన్ దీపికా..నేపాల్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. భారత బౌలర్ల విజృంభణతో నేపాల్ 114 పరుగులకే పరిమితం చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు అలవోకగా జట్టును విజయతీరాలకు చేర్చారు. ఓపెనర్ ఫులా సరేన్ (44) మెరుపులతో 10 ఓవర్లకే స్కోర్ వంద దాటింది. మరో మూడు ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకున్న భారత్.. 7 వికెట్ల భారీ తేడాతో జయభేరి మోగించింది. ఆరంభం నుంచి తొలి సీజన్ ఛాంపియన్‌గా రికార్డు నెలకొల్పింది. ధనాధన్ ఆటతో జట్టు విజయంలో కీలకమైన ఫులా సరేన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నారు.

ప్రశంసల వర్షం..

అంధ మహిళల తొలి ఐసిసి టి20 విజేతగా చరిత్ర సృష్టించిన దీపికా నేతృత్వంలోని భారత జట్టుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, డోలా బాల వీరాంజనేయస్వామి ప్రభృతులు ప్రశంసల వర్షం కురిపించారు. విశాఖపట్నంలోని అంధ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి పాంగి కరుణ కుమారి (15)కి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారత జట్టు జైత్రయాత్రలో కరుణ కుమారి అద్వితీయ పాత్ర పోషించి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తో ఆమె మరిన్ని విజయాలు సాధించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆమె కలలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు.

క్రీడల ద్వారా ఆరోగ్యం

- రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి–శింగరాయకొండ (ప్రకాశం జిల్లా)

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా చాలా అవసరమని, క్రీడల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ప్రకాశం జిల్లా శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అండర్ 19 రాష్ట్రస్థాయి బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభోత్సవంలో ముందుగా జాతీయ జెండాను మంత్రి స్వామి, స్కూల్ గేమ్స్ జెండాను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, క్రీడా జెండాను రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువు కోసం ఎంత పోటీ పడుతున్నారో అదే రీతిలో ఆటల మీద కూడా పోటీ పెరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో డిఐఇఒ కె.ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపల్ ఎం సౌజన్య, సెక్రటరీ చింపా రెడ్డి, కళాశాల పిడి కె శంకర్రావు పాల్గొన్నారు.



పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ స్వామి, ఎమ్మెల్యే డాక్టర్ దామచర్ల సత్య

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68